ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



నిజామాబాద్

20

గురువారం 4 జనవరి 2018

బుధవారం గరిష్ఠ ఉష్ణోగ్రత 31.9 । కనిష్ఠం 14.9

7

పంచాయతీకి సన్నద్ధం!



» జిల్లా పంచాయతీ ఎన్నికలకు అధికారులు సిద్ధం
» ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఏర్పాట్లలో నిమగ్నం
» బ్యాలెట్ పెట్టెలను సిద్ధం చేసిన అధికారులు
» ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సమర్థవంతంగా నిర్వహించేలా సన్నద్ధం
» 11న హైదరాబాద్‌లో సమావేశం

జిల్లాలో పంచాయతీ ఎన్నికలకు అధికారులు సిద్ధం అవుతున్నారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు పోలింగ్ పెట్టెలతో పాటు సామగ్రిని సిద్ధం చేస్తున్నారు. ఓటరు లిస్టు, ఇతర అంశాలపైనా దృష్టిసారించారు. గ్రామస్థాయిలో పూర్తి వివరాలను సేకరిస్తున్నారు. ఓటరు లిస్టుల ఆధారంగా ఎన్ని బ్యాలెట్ పెట్టెలు అవసరమో లెక్కలు వేస్తున్నారు. ఆయా గ్రామాలకు ఎన్నికల కోసం ఎంతమంది సిబ్బంది అవసరమో ముందుగానే అంచనా వేస్తున్నారు. ఎన్నికల నిబంధనల ప్రకారం నిర్వహించేందుకు ఇప్పటి నుంచే ప్రయత్నాలు చేస్తున్నారు. జిల్లాలో స్థానిక సంస్థలైన గ్రామ పంచాయతీ ఎన్నికలు అత్యంత కీలకమైనవి. ఇప్పటి వరకు వార్డు సభ్యులు, సర్పంచ్‌లకు ప్రత్యక్ష ఎన్నికల ద్వారానే ఎన్నుకుంటున్నారు. ప్రభుత్వం మాత్రం ఈ దఫా వార్డు సభ్యులను ప్రత్యక్ష ఎన్నికల ద్వారా సర్పంచ్‌లను పరోక్ష ఎన్నిక ద్వారా ఎన్నుకోవాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. కాగా ఎన్నికలు ఎప్పుడు వచ్చినా నిర్వహించేందుకు సన్నద్ధమవుతున్నారు.

గడువు ముగిసినా.. అంతేనా?



» 26 నెలల క్రితమే ముగిసిన ఆర్మూర్ మున్సిపల్ కాంప్లెక్స్ అద్దె గడువు
» ఇప్పటికీ అద్దె పెంచని వైనం
» అధికారుల అలసత్వంతో మున్సిపాలిటీకి నెలకు రూ.లక్ష నష్టం

వివరాలు 9లో..

పైసా వసూల్



9లో

» భూ ప్రక్షాళనలో పైసా వసూళ్ల పర్వం
» వివాదాల్లో ఉన్న భూములను, రికార్డులను సరి చేస్తామంటూ..
» చేతివాటం ప్రదర్శిస్తున్న రెవెన్యూ అధికారులు, సిబ్బంది
» కామారెడ్డి జిల్లాలో కాసులు కురిపిస్తున్న భూ రికార్డుల ప్రక్షాళన

మైదాన్



టీయూ పరిపాలన భవనం

- టీయూలో క్రీడలకు కరువైన ప్రోత్సాహం
- ఇబ్బందుల్లో క్రీడాకారులు
- ఆల్ ఇండియా సౌత్‌జోన్ క్రీడల్లో ఇప్పటి వరకు పాల్గొన్నది 20మంది క్రీడాకారులే

ప్రతిభను చాటేదెలా?

డిచ్‌పల్లి, జనవరి3: నిజామాబాద్ జిల్లాలోని డిచ్‌పల్లిల్లో ఉన్న టీయూలో క్రీడాకారులకు ఆశించినస్థాయిలో ప్రోత్సాహకంలేక అందుకు అవసరమయ్యే బడ్జెట్ కూడా క్రీడాకారుల పరిస్థితి అగమ్యగోచనంగా మారింది. 2006లో టియూ ఏర్పాటు జరిగిన ఇప్పటి వరకు ప్రత్యేక క్రీడా విభాగంలేక క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో తమ ప్రతిభను చూపలేకపోతున్నారు. విశ్వవిద్యాలయంలో నామమాత్రంగా ఏర్పాటు చేసిన మైదానం క్రీడాకారులకు ఎలాంటి అనువుగా లేదు. అంతేకాకుండా క్రీడాకారులకు కావాల్సిన ఆట వస్తువులు లేక క్రీడాకారులు తమ ప్రతిభను జాతీయ స్థాయిలో చూప లేక పోతున్నారు. అంతేకాకుండా క్రీడాకారులకు కావాల్సిన వసతులను మెరుగుపర్చడంలో యూనివర్సిటీ అధికారులు తగిన ప్రోత్సాహం కల్పించలేకపోతున్నారని సర్వత్ర విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. గత సంవత్సరంలో దాదాపు 200లమంది క్రీడాకారులు క్యాంపస్, వివిధ కళాశాలలో చదువుతున్న విద్యార్థులు జాతీయస్థాయిలో టీయూకి రిప్రజెంట్ చేయడం జరిగింది. ఆల్ ఇండియా, సౌత్‌జోన్ ఇంటర్ కబడ్డీ టోర్నమెంట్‌లో ఈ క్రీడాకారులు పాల్గొన్నారు. కామారెడ్డి, నిజామాబాద్ జిల్లా ఇంటర్ యూనివర్సిటీలో టోర్నమెంట్‌లో ఇటీవల పాల్గొని తమ ప్రతిభను వెలికి తీశారు. ఈ విద్యా సంవత్సరంలో ఇప్పటి వరకు దాదాపు 10 క్రీడాశాంల్లో ఈ విద్యార్థులు ప్రాతినిధ్యం వహించారు. బాస్కెట్‌బాల్, కబడ్డీ, అథ్లెటిక్స్, వాలీబాల్, బాల్ బ్యాడ్మింటన్, హాకీ మొదలగు క్రీడల్లో యూనివర్సిటీ టీంలు ఇప్పటి వరకు పాల్గొన్నాయి. వర్సిటీ క్యాంపస్‌లో విశాలమైన క్రీడా మైదానం ఉన్నా విద్యార్థులకు శిక్షణ కరువైం దనే విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ప్రతీ సంవత్సరం ఇంటర్ కాలేజ్ ఛాంపియ న్‌షిప్ నిర్వహించడం జరిగింది. 3 సంవత్సరాలుగా వరుసగా యూనివర్సిటీ క్యాంపస్ కళాశాలనే ఛాంపియన్‌షిప్ హ్యాట్రిక్ సాధించడం గమనించదగ్గ విషయం. అథ్లెటిక్స్, వాలీబాల్, కబడ్డీ, బాల్ బ్యాడ్మింటన్, ఫుట్‌బాల్, హాకీ, క్రికెట్, హ్యాండ్ బాల్ వంటి క్రీడా పోటీలకు శిక్షణ కార్యక్రమాలు కొనసాగుతున్నాయని పీడీ రాజయ్యనేత 'ఆంధ్రజ్యోతి'తో తెలిపారు. 2017-18 సంవత్సరంలో యూనివర్సిటీ కబడ్డీ బాలికల జట్టు మంగళూరు యూనివర్సిటీలో జరిగిన సౌత్‌జోన్ ఇంటర్ యూనివర్సిటీ టోర్నీలో పాల్గొన్నారు. రెండోది పరిసర ప్రాంతాల్లో రెగ్యూలర్‌గా ప్రాక్టీస్ చేసే క్రీడలను ఎంపిక చేసి వివిధ కళాశాలల మధ్య టోర్నమెంట్స్, సెలక్షన్స్ నిర్వహించి నైపుణ్యంగల క్రీడాకారులను ఆల్ ఇండియా, సౌత్ జోన్ టీయూ కబడ్డీ బాలుర జట్టు సత్యభామ యూ నివర్సిటీ చెన్నైలో జరిగిన సౌత్‌జోన్ యూనివర్సిటీలో పాల్గొన్నారు. అథ్లెటిక్స్‌లో బాలబాలికలు ఆచార్య నాగార్జున యూనివర్సీటిలో జరిగిన ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ పోటీల్లో పాల్గొన్నారు. వాలీబాల్ విభాగంలో ఎస్‌ఆర్‌ఎం యూనివర్సిటీ చెన్నైలో వర్సిటీ విద్యార్థులు పాల్గొన్నారు. బాల్‌బ్యాడ్మింటన్‌లో యోగి వేమన యూనివర్సిటీలో, ఆర్చరీలో బాలబాలికల జట్లు, భువనేశ్వర్‌లో జరిగిన ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ పోటీల్లో పాల్గొన్నారు. యూనివర్సిటీ క్రీడాకారులు ఈ సంవత్సరం జాతీయస్థాయిలో ఆరు విశ్వవిద్యాలయాల్లో తమ ప్రతిభను కనబర్చేందుకు పోటీల్లో పాల్గొన్నా ఎలాంటి పథకాలు రాలేదు. క్రీడాకారులకు తగిన విధంగా శిక్షణలేక ప్రోత్సాహం అందక ఈ క్రీడాకారులు ఆల్ ఇండియా యూనివర్సిటీ స్థాయిలో తమ ప్రతిభను చూపలేకపోయారు. ఇప్పటికైనా టీయూలో ప్రత్యేక క్రీడా విభాగాన్ని ఏర్పాటు చేసి మంచి శిక్షణ క్రీడాకారులకు ఇచ్చినట్లైతే జాతీయ స్థాయిలో వర్సీటికి బంగారు, వెండి పథకాలు వచ్చే అవకాశం తప్పక ఉంటుందని క్రీడాకారులు 'ఆంధ్రజ్యోతి'తో తెలిపారు. ఆ దిశగా యూనివర్సిటీ అధికారులు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైన ఉంది.



క్రీడాకారులను అభినందిస్తున్న వీసీ సాంబయ్య(ఫైల్)



ఇంటర్ కాలేజ్ కబడ్డీ టోర్నీకి బయలుదేరిన క్రీడాకారులు

జాతీయ స్థాయి త్రోబాల్ పోటీలకు విద్యార్థుల ఎంపిక

సదాశివనగర్ రూరల్, జనవరి 3: జాతీయ స్థాయి త్రోబాల్ పోటీలకు కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలంలోని గీతాంజలి పాఠశాలకు చెందిన కపుర్ సింగ్, శ్రీకర్‌లు ఎంపికయ్యారు. ఇటీవల ఖమ్మం జిల్లాలో జరిగిన అండర్-14 త్రోబాల్ పోటీల్లో 8వ తరగతి చదువుతున్న కపుర్‌సింగ్ ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయికి ఎంపిక కాగా, 10వ తరగతి చదువున్న శ్రీకర్ హైదరాబాద్‌లో నిర్వహించిన అండర్ -17 త్రోబాల్ పోటీల్లో ప్రతిభ కనబర్చడంతో ఇద్దరు ఇద్దరు జాతీయ స్థాయికి ఎంపికయ్యారు. జనవరి నెలలో కర్నాటకలో జరిగే అండర్-14, ఛత్తీస్‌గడ్‌లో జరిగే -17 జాతీయ స్థాయి త్రోబాల్ పోటీల్లో పాల్గొంటారని పాఠశాల ఉపాధ్యాయులు తెలిపారు.

విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు..

నిజామాబాద్ అర్బన్, జనవరి3: నిజామాబాద్ జిల్లాలోని అన్ని పాఠశాలల యాజమాన్యాలు ఈ నెల 4వ తేదీ నుంచి 10వ తేదీలోగా పాఠశాల చిత్రలేఖన పోటీలు నిర్వహించాలని జిల్లా విద్యాశాఖ అధికారి నాంపల్లి రాజేష్ ఒక ప్రకటనలో తెలిపారు. నీటిని అత్యంత జాగ్రత్తగా వాడండి-మన భావితరాలను రక్షించండి అనే అంశంపై పాఠశాల స్థాయిలో 6,7,8 తరగతుల విద్యార్థులకు మాత్రమే పోటీ నిర్వహించాలని, పోటీలో పాల్గొనే విద్యార్థులకు ఆధార్‌కార్డు తప్పనిసరిగా ఉండాలన్నారు. ఏ3,ఏ4 పేపర్‌సైజ్‌లలో రంగు పెన్సిళ్లు, వాటర్ కలర్స్ ఉపయోగించి పేపర్ వెనక భాగంలో విద్యార్థి పేరు, రూల్ నంబర్, పాఠశాల పేరు, జిల్లా పేరు, తల్లిదండ్రుల పేర్లు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడి పేరు, ఫోన్‌నంబర్ రాయాలన్నారు. ప్రతీ పాఠ శాల నుంచి మొదటి 3 ఉత్తమ చిత్రలేఖనాలను సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎంపిక చేయాలన్నారు. ఎంపిక చేసిన చిత్రలేఖనాలు, పోటీలో పాల్గొన్న విద్యార్థుల అందరి పేర్లు, సహాయ ప్రాంతీయ సంచాలకులు, కేంద్రియ భూగర్భ జలబోర్డు, జలవనరుల మంత్రిత్వశాఖ, దక్షిణ క్షేత్రము, బండ్లగూడు, హైదరాబాద్ 500068 చిరునామాకు ఈ నెల 11లోగా పంపాలని ఆయన కోరారు.

వివేకానంద యువ విభాగ్ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి పోటీలు..

నిజామాబాద్‌కల్చరల్, జనవరి3: స్వామి వివేకానంద 155వ జయంతిని పురస్కరించుకుని విద్యార్థులకు జిల్లాస్థాయిలో పలు పోటీలను నిర్వహించనున్నట్లు వివేకానంద యువ విభాగ్ సమన్వకర్త వసంత్‌కుమార్ పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. రామకృష్ణ సేవాసమితిలోని వివేకానంద యువ విభాగ్ ఆధ్వర్యంలో ఈ నెల 8న జిల్లాస్థాయి పోటీలు జరుగుతాయని అన్నారు. పోటీలు రెండు రౌండ్‌లలో జరుగుతాయని తెలిపారు. మొదటి రౌండ్‌లో నిజమైన విద్య, నిజమైన యువత ఎవరు, బ్రహ్మచర్యం వల్ల కలిగే శక్తి మరియు బ్రహ్మచర్యసాధన, ఆత్మ విశ్వాసం విజయానికి మూలము, ఆత్మహత్యలకు పురిగొలిపే ఆలోచనలను ఎదుర్కొనడం ఎలా, వేదాంతం అంటే ఏమిటీ, వేదాంత సారం, తత్వము మరియు ఆచరణలో వేదాంతంపై వ్యాస రచన పోటీలు ఉంటాయని అన్నారు. రెండో రౌండ్‌లో యువత మేల్కోండి, మా శక్తిని తెలుకొండి పుస్తకం నుంచి తెలుగు, ఆంగ్లంలో ఉపన్యాస పోటీ ఉంటుందన్నారు. డిగ్రీ, పీజీ, ఇంజనీరింగ్ విద్యార్థులు పోటీలకు అర్హులని అన్నారు. పోటీల్లో పాల్గొనే వారు తమ పేర్లను రేపటి లోపు జిల్లాకేంద్రంలోని వివేకానంద యువ విభాగ్‌లో నమోదు చేసుకోవాలన్నారు. ఇతర వివరాలకు 8688561175 నంబర్‌లో సంప్రదించాలని కోరారు.

ఆధ్యాత్మికం

పరమపదప్రాప్తి అంటే ఏమిటీ?

నిజామాబాద్‌కల్చరల్, జనవరి3: పరమాత్ముడిని ముక్తాత్మ చేరడమే పరమపద ప్రాప్తి అని పిలుస్తారు. భగవంతున్ని భక్తులు భూలోకంలో విశేషంగా పూజలు జరపడంతో పాటు స్వామిని స్మరి స్తూ సేవలో తరించాలి. భూలోకంలో భక్తులు చేసిన పూజా కార్యక్రమాలకు తోడుగా ఇతరులకు చేసి న మంచి పనులు, కర్మ, జ్ఞానోపార్జన అన్నింటిని లెక్కలోకి తీసుకుని ముక్తాత్మ భగవంతుడి చెంతకు చేరుతుంది. భగవంతుడు ఉన్న ఆత్మ శరీరంలో ఉన్నపుడు చేసిన కర్మలను చూసి పరమద ప్రాప్తిని అందిస్తాడు.

లీడర్ వాయిస్

మార్కెటింగ్ శాఖ ఉద్యోగులకు హెల్త్‌కార్డులు జారీ చేయాలి

ఖిల్లా జనవరి3: తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో పాల్గొని మేము సైతం అన్న మార్కెటింగ్ శాఖలో పని చేస్తున్న ఉద్యోగులకు, సిబ్బందికి రాష్ట్ర ఉద్యోగులతో సమానంగా ప్రభుత్వం సదుపాయాలు కల్పించడం లేదు. ప్రభుత్వ ఉద్యోగులకు కల్పించిన హెల్త్‌కార్డుల విషయంలో మీనమేశాలు వేస్తుంది. మార్కెటింగ్ శాఖలో పని చేసే ఉద్యోగులకు హెల్త్‌కార్డులు జారీ చేయాలి. ఇళ్లు లేని వారికి ప్రభుత్వం ఇండ్లను, ప్లాట్లను మంజూరు చేయాలని డిమాండ్ చేస్తున్నాం. ప్రభుత్వానికి మార్కెట్ శాఖ ద్వారా ఆదాయాన్ని సమకూర్చుతున్న ఉద్యోగులకు ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా మార్కెటింగ్ శాఖ సిబ్బందికి కూడా అన్ని సదుపాయాలు కల్పించాలి.

- ఎంబీ నరేందర్, టీఎన్జీవోస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మార్కెటింగ్‌శాఖ

పరిశోధనతో పాటు బోధనలోనూ ముందుండాలి

- అధ్యాపకులు అంకిత భావంతో పని చేయాలి
- టీయూ వీసీ సాంబయ్య



విశ్వవిద్యాలయంలో మాట్లాడుతున్న వీసీ



సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేస్తున్న వీసీ

డిచ్‌పల్లి, జనవరి 3: కొత్త సంవత్సరంలో టీయూలో పనిచేస్తున్న అధ్యాపకులు పరిశోధనలో ముందుండాలని తెలంగాణ విశ్వవిద్యాలయం వీసీ సాంబయ్య అన్నారు. బుధవారం టూటా ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వీసీ, రిజిస్ట్రార్ శివశంకర్‌లు కేక్ కట్ చేశారు. అనంతరం వీసీ మాట్లాడుతూ అధ్యాపకులందరూ వృత్తి ధర్మాన్ని విస్మరించకుండా అంకిత భావంతో పనిచేయాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలోనే యూనివర్సిటీని ముందుంచాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టూటా అధ్యక్షులు రాజారాం, ప్రధాన కార్యదర్శి పున్నయ్య, ఉపాధ్యక్షులు సంపత్, ఖురేషీ, నందిని, సుల్తానా, యాదగిరి, అత్తర్ సుల్తానా, నాగరాజు, శాంతాబాయి, ప్రిన్సిపాల్ శిరీష, బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

సావిత్రీబాయి పూలే స్ఫూర్తిని కొనసాగించాలి

బడుగు బలహీన వర్గాలతో పాటు దేశంలోని అన్ని వర్గాల మహిళలకు చదువుకునే హక్కుకోసం కృషి చేసిన సావిత్రీబాయి పూలే స్ఫూర్తిని కొనసాగించాలని టీయూ వీసీ సాంబయ్య అన్నారు. దేశంలోని మహిళలందరికీ చదువు అందినపుడే ఆమె స్ఫూర్తికి నిజమైన వారసులుగా నిలుస్తామని ఆయన పేర్కొన్నారు. బుధవారం సావిత్రీబాయి పూలే జయంతి సందర్భంగా బీసీ సెల్ డైరెక్టర్ ఎల్లోసా ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ దేశంలోని మహిళలందరికీ చదువు అందేలా కృషి చేయాలన్నారు. రిజిస్ట్రార్ శివశంకర్ మాట్లాడుతూ మహిళా సాధికారతలో మహిళలకు చదువు కీలకపాత్ర పోషిస్తుందన్నారు. కార్యక్రమంలో టీయూ అధ్యాపక సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ప్రయివేటు పాఠశాలల ఫీజుల పెంపు సబబే

- ట్రస్మా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శేఖర్‌రావ్



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న శేఖర్‌రావ్

నిజామాబాద్ అర్బన్, జనవరి 3: ప్రయివేటు పాఠశాలల ఫీజులు పెంచుకునే వెసులుబాటు కల్పిస్తూ తిరుపతిరావు కమిషన్ ఇచ్చిన నివేదిక ప్రకారం ఫీజులు పెంచుకోవడం సబబేనని ట్రస్మా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యాదగిరి శేఖర్‌రావ్ అన్నారు. బుధవారం జిల్లాకేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 10శాతం ఫీజులు పెంచుకునే వెసులుబాటు కల్పిస్తూ తిరుపతిరావు కమిషన్ ప్రభుత్వానికి నివేదిక ఇచ్చిందని, దానిపై కొందరు రాద్ధాంతం చేయడం సబబు కాదన్నారు. ప్రయివేటు పాఠశాలలు ఎన్నో ఇబ్బందులు పడి నాణ్యమైన విద్యను అందిస్తుంటే అనవసరంగా ఫీజుల బాదుడు అంటూ దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. కమిషన్‌కు, ప్రభుత్వానికి 20శాతం మేర ఫీజులు పెంచుకునే అవకాశం కల్పించాలని ప్రయివేటు పాఠశాలలు కోరినప్పటికీ 10శాతం పెంచుకునే వెసులుబాటు మాత్రమే కల్పించారన్నారు. హైదరాబాద్ పరిసర ప్రాంతాల కార్పొరేట్ పాఠశాలలు 10శాతం ఫీజుల పెంపు వల్ల లాభం పొందే అవకాశం ఉన్నా గ్రామీణ ప్రాంతాల ప్రయివేటు పాఠశాలలకు 10శాతం ఫీజుల పెంపు వల్ల కలిగే లాభం నామమాత్రమే అన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా ఆలోచించి ప్రయివేటు పాఠశాలల సమస్యలను పరిష్కరించాలన్నారు. గ్రామీణ ప్రాంతాల ప్రయివేటు పాఠశాలలు రూ. 5 వేల నుంచి రూ.25 వేల వరకు ఫీజులు ఉన్నాయని, 10 శాతం ఫీజు పెంపు వల్ల కలిగే ప్రయోజనం కొంతే అన్నారు. ప్రయివేటు పాఠశాలల ఖర్చులు విపరీతంగా పెరిగాయి. ఫీజుల పెంపునకు కమిటీ నిర్ణయించడం శుభ పరిణామమేనని, కమిటీ సిఫార్సులను అమలు చేయాలన్నారు. కొన్ని రాష్ట్రాల్లో 12శాతం ఫీజులు పెంచుకునే అవకాశం ఉందన్నారు. సొసైటీలకు లాభాపేక్ష లేకుండా నడపాలని, కమిటీ నిర్ణయం వల్ల కొంతనష్టమేనన్నారు. తల్లిదండ్రుల్లో అనవసరంగా అపోహలు సృష్టిస్తున్నారని, ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకున్నా దాన్ని సానుకూలంగా తీసుకుంటామన్నారు. ప్రయివేటు పాఠశాలల ఆదాయాన్ని బట్టే జీతాలు ఇస్తున్నామన్నారు. ఇప్పటికీ రాష్ట్రంలో ఆంధ్ర కార్పొరేట్ పాఠశాలలను మన రాష్ట్రం నుంచి తొలగించాలని, మన ప్రాంతంలో ఉన్న ప్రయివేటు పాఠశాలలను ఆదుకోవాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా ట్రస్మా అధ్యక్షుడు జయసింహా గౌడ్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మోహన్, నరసింహా రావు, క్రాంతి, తదితరులు పాల్గొన్నారు.

మునిపల్లి లిఫ్ట్‌కు ఓకే

- సానుకూలంగా స్పందించిన మంత్రి హరీష్‌రావు

నిజామాబాద్, జనవరి 3 : జక్రాన్‌పల్లి మండలం మునిపల్లి వద్ద నిర్మించే గుత్పలిఫ్ట్‌కు మంత్రి హరీష్‌రావు ఒప్పుకొన్నారు. పనులు చేపట్టేందుకు ఆదేశాలు ఇస్తామని తెలిపారు. హైదరాబాద్‌లో ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ ఆధ్వర్యంలో లిఫ్ట్ పరిధిలోని రైతులు బుధవారం మంత్రి హరీష్‌రావును కలిశారు. లిఫ్ట్‌పనులు చేపట్టాలని కోరారు. మంచిప్ప ప్యాకేజీ పరిధిలో ఈ లిఫ్ట్ వస్తుండడంతో కొన్ని రోజులుగా అనధికారికంగా పనులు నిలిపివేశారు. మంచిప్ప రిజర్వాయర్ నుంచి నీళ్ల అందించే అవకాశం ఉండడంతో ఈ లిఫ్ట్‌ను కూడా 21 ప్యాకేజీ పరిధిలో కలిపేందుకు అధికారులు నిర్వహించారు. ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా సాగునీటిశాఖ అధికారులు రీ డిజైన్ చేసేందుకు సిద్ధం అయ్యారు. రైతులు ఆందోళన మొదలు పెట్టడంతో ఎంపీ కవిత, ఎమ్మెల్యేలు బాజిరెడ్డి గోవర్ధన్, జీవన్‌రెడ్డిలు రైతులతో చర్చించారు. మంత్రి హరీష్‌రావు దృష్టికి తీసుకువెళ్లారు. మంత్రితో బుధవారం జరిగిన సమావేశంలో మళ్లీ భూ సేకరణ లేకుండా పనులు చేయడం సాధ్యం కాదని చెప్పడంతో రైతులు స్వచ్ఛందంగా భూములు ఇస్తామని మంత్రికి వివరించడంతో పనులు చేస్తామని ఆయన హామీ ఇచ్చారని ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ తెలిపారు.

ఆసుపత్రి రికార్డుల నిర్వహణపై డీఎంహెచ్‌వో ఆగ్రహం

ఎడపలి, జనవరి 3: ప్రభుత్వ పని అంటే అంత అలుసెందుకని, మీ విధి నిర్వహణ ఎందుకు సక్రమంగా చేయడంలేదని ఎడపల్లి పీహెచ్‌సీ, జానకంపేట ఉపవైద్య కేంద్ర వైద్యసిబ్బందిపై జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి వెంకట్ ఆగ్రహం వ్యక్తంచేశారు. బుధవారం మండలంలోని జానకంపేట ఉపవైద్య కేంద్రాన్ని, మండల కేంద్రంలోని పీహెచ్‌సీని తనిఖీచేసిన ఆయన మదర్ రికార్డు నిర్వహణ తీరుపై హెచ్‌ఈవో రాములు, జానకంపేట ఏఎన్‌ఎంలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం రోగులతో మాట్లాడారు.

కాయకల్పపై చర్చ

పీహెచ్‌సీలో రూ. లక్షా 80 వేలతో చేపట్టిన కాయకల్ప అభివృద్ధి పనులపై బుధవారం ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు ఎంపీపీ రజితయాదవ్ అధ్యక్షతన సమావేశం నిర్వహించి అభివృద్ధి పనులపై చర్చించారు.



బంగారం ధరలు

బిస్కెట్ బంగారం	10 గ్రాములకు	రూ. 30,750
ఆర్నమెంట్ బంగారం	10 గ్రాములకు	రూ. 30,250
వెండి	10 గ్రాములకు	రూ. 420

సినిమా గైడ్ నిజామాబాద్



లలితమహల్: జవాన్ - 11.15, 2.15, 6.15, 9.15
అశోక్ : టూ కంట్రీస్ - 11.15, 2.15, 6.15, 9.15
నటరాజ్ : హలో - 11.15, 2.15, 6.15, 9.15
విజయ్ : ఎంసీఏ - 11.15, 2.15, 6.15, 9.15
శ్రీదేవి : టైగర్ జిందా హై (హిందీ) - 11.15, 2.15, 6.15, 9.15
దేవి : ఒక్కక్షణం - 11.15, 2.15, 6.15, 9.15

ఉషాప్రసాద్ మల్టీప్లెక్స్
స్క్రీన్ 1 - ఒక్కక్షణం - 10.40
ఎంసీఏ - 1.30, 4.20, 7.15, 10.10
స్క్రీన్ 2 - టైగర్ జిందా హై (హిందీ) - 10.30, 1.30, 7.30
ఒక్కక్షణం - 4.30, 10.30
స్క్రీన్3 - ఇన్‌సిడస్ (ఇంగ్లీష్) 11.00,10.20
టూ కంట్రీస్- 4.30
హలో - 1.50, 7.40,

- నిజామాబాద్ అర్బన్

వ్యభిచారం కేసులో ఇద్దరి అరెస్ట్

ఖిల్లా: జనవరి 3: నగరంలోని నాలుగోటౌన్ పరిధిలోని వినాయక్‌నగర్‌లో అసాంఘిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఇద్దరిని అదుపులోకి తీసుకుని కేసునమోదు చేసినట్లు ఏఎస్సై జాన్సన్ తెలిపారు. అందిన సమాచారం మేరకు బుధవారం ఓ ఇంటిపై సోదాలు నిర్వహించగా ఇద్దరు విటులు సురేష్, వెంకటరమణతో పాటు ఇద్దరు మహిళలు ఉన్నట్లు గుర్తించామన్నారు. వారిపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై తెలిపారు.

'భూప్రక్షాళనను 12లోపు పూర్తి చేయాలి'

నందిపేట, జనవరి 3: ఈ నెల 12వ తేదీలోపు భూముల రికార్డుల సర్వే పూర్తి చేయాలని మండల తహసిల్దార్ ఉమాకాంత్ రావు ఆదేశించారు. మంగళవారం నందిపేట మండల తహసిల్దార్ కార్యాలయంలో వీఆర్వో, వీఆర్ఏ, రెవెన్యూ సిబ్బందితో సమావేశమైనారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతీ గ్రామంలోని భూముల రికార్డులు ఆన్‌లైన్‌లో పొందుపర్చాలని సూచించారు. సర్వే జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమం ఈ నెల 12వ తేదీ వరకు జరుగుతుందని పేర్కోన్నారు. ఈ భూపక్షాళన సర్వేను వేగవంతం చేయాలని సిబ్బందిని అదేశించారు. ఈ కార్యక్రమంలో మండల నాయబ్ తహసిల్దార్ శ్రీకాంత్,తధితరులు ఉన్నారు.

చివరి ఆయకట్టుకు చేరని గుత్ప నీరు

▸▸ రాళ్లతో నిండిన పైపులు ▸▸ ఆనవాళ్లు కోల్పోయిన కాలువలు ▸▸ ఆందోళనలో అన్నదాతలు ▸▸ పట్టించుకోని సంబంధిత అధికారులు



జర దేఖో!!

గుత్ప లింకు కెనాల్‌లో ఉన్న పెద్ద, పెద్ద బండరాళ్లు



షట్టర్లు లేని నిజాంసాగర్ డి.74 తూము

నందిపేట, జనవరి 3: మండల పరిధిలోని నిజాంసాగర్ ప్రాజెక్టు డిస్ట్రిబ్యూటరీ-74కెనాల్‌కు ఉన్న తూ ములు పూర్తిగా ఆనవాళ్లు కోల్పోయాయి. అర్గుల్ రాజారాం గుత్ప ఎత్తిపోతల పథకం గ్రావిటీ కెనాల్‌కు ఏర్పాటు చేసిన లింకు కెనాల్ పూర్తిగా ధ్వంసం అయ్యింది. వర్షాభావ పరిస్థి తుల కారణంగా నీటి విడుదల లేకపోవడంతో పెద్ద పెద్ద బండరాళ్లను పైపు లైన్లో నింపారు. పైపు లైన్ నుంచి ఉన్న ఓపెన్ కెనాల్‌లో చెత్తా, చెదారం పారేశారు. అంతే కాకుండా పిచ్చి మొక్కలతో నిండి ఆనవాళ్లు కోల్పోయాయి. నందిపేట మండలంలోని ఆంధ్రనగర్ నుంచి చివరి ఆయకట్టు దత్తాపూర్ వరకు నిజాంసాగర్ ప్రాజెక్టు డి.74 కెనాల్‌కు పదుల సంఖ్యలో ఉన్న తూములు శిథిలావస్థకు చేరుకున్నాయి. కొన్ని కూలిపోగా మరికొన్నింటిని గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. మరికొన్నింటిని దొంగలు, ఆకతాయిలు ఎత్తుకెళ్లారు. గ్రామంలో ఉన్న ఇనుప దుకాణాల్లో అమ్మి సొమ్ము చేసుకున్నారు. మిగిలిన వాటిలో పెద్ద, పెద్ద రాళ్లు నింపారు. అయితే ప్రాజెక్టు, గుత్ప ఎత్తిపోతల పథకం ద్వారా నీటి విడుదల జరిగి పక్షం రోజులు గడుస్తున్నా పంటలకు నీరందని పరిస్థితి ఏర్పడింది. చెత్తాచెదారం వేయకుండా అధికారుల పర్యవేక్షణ కమిటీను ఏర్పాటు చేసి,వాటికి మరమ్మతులు చేపట్టాలని రైతులు కోరుతున్నారు.

సిమెంట్ లైనింగ్ చేయాలి..



నిజాసాగర్ ప్రాజెక్టు డిస్ట్రిబ్యూటరీ కెనాల్స్, పిల్ల కాల్వలు, అర్గుల్ రాజారాం ఎత్తిపోతల పథకం గ్రావిటీ కెనాల్‌కు సిమెంట్ లైనింగ్ చేయాలి. కాలువలలో ఉన్న పిచ్చి మొక్కలను తొలగించాలి. అంతే కాకుండా జంగిల్ కట్టింగ్ చేయాలి. ఇరువైపుల ఉన్న కట్టలను వెడల్పు చేసి మట్టి, కంకర పోయాలి.

- తాడ్వాయి లక్ష్మీనారాయణగౌడ్, టీడీపీ పట్టణ అధ్యక్షుడు, నందిపేట

తూముకు షట్టర్లు బిగించాలి..



ప్రతీ తూముకు షట్టర్లు బిగించాలి. అంతే కాకుండా శిథిలావస్థలో ఉన్న తూముల స్థానంలో కొత్త వాటిని నిర్మించాలి. కెనాల్‌లో పేరుకు పోయిన పూడికను తొలగించాలి. ఎగువకు నీరు చేరడానికి తూముల వద్ద సిమెంట్‌తో బెడ్డులు నిర్మిస్తే బాగుంటుంది. లేదంటే నీళ్ల అందని రైతులు కట్టలో అడ్డంగా కట్టలు వేస్తారు.

- కె.గంగాధర్, ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షుడు, నందిపేట

ఇంటర్వ్యూ

రేబిస్ వ్యాధి ప్రమాదకరమైంది



డాక్టర్ వెంకట్,
వైద్యాధికారి, డొంకేశ్వర్

ఆంధ్రజ్యోతి: రేబీస్ వ్యాధి అంటే ఏమిటి?

డాక్టర్: సూక్ష్మాతి సూక్ష్మజీవి (వైరస్) వలన కలిగే సంక్రమిత వ్యాధుల్లో అతి భయంకరమైనది.

ఆంధ్రజ్యోతి: మనుషులు, పశువులకు ఈ వ్యాధి ఎలా సోకుతుంది?

డాక్టర్: రేబీస్ వ్యాధీ సోకిన కుక్కలు కాటు వేయడం వలన ఈ వ్యాధి వ్యాప్తి చెందుతుంది.

ఆంధ్రజ్యోతి: మనుష్యుల్లో రోగ లక్షణాలు ఎలా ఉంటాయి?

డాక్టర్: నీళ్లను చూసి భయపడటం, విపరీతమై కండరాల నొప్పి, ప్రవర్తనలో మార్పు వస్తుంది.

ఆంధ్రజ్యోతి: కుక్కలలో లక్షణాలు ఏలా ఉంటాయి?

డాక్టర్: చొంగ కారడం, నాలుక భయట పెట్టడం, మతిలేకుండా తిరగడం, అరుపులు ఏక్కువ చేయడం జరుగుతుంది.

ఆంధ్రజ్యోతి: చికిత్స ఏలా ఉంటుంది?

డాక్టర్: కుక్క కాటు వేసిన రోజు నుంచి 0, 3, 7, 14, 21, 28 రోజులలో టీకాలు వేసుకోవాలి.

- నందిపేట

లెన్స్ స్టోరీ

మరమ్మతులకు నోచుకోని చేతిపంపు



నందిపేట మండలం డొంకేశ్వర్ గ్రామంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఏదుట ఉన్న చేతి పంపు మతరమ్మతులకు నోచుకోవడం లేదు. కొన్ని నెలలుగా వృథాగా పడి ఉంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి మరమ్మతులు చేసి వినియోగంలోకి తీసుకురావాలని గ్రామస్తులు కోరుతున్నారు.

- నందిపేట

నందిపేటలో మూడు గ్రామాల్లో సభలు

నందిపేట, జనవరి 3: మండలంలోని ఖుద్వాన్‌పూర్, నికాల్‌పూర్, డొంకేశ్వర్ గ్రామాల్లో బుధవారం గ్రామ సభలు జరిగాయి. ఈ సందర్భంగా ఆయా గ్రామాల జమా, ఖర్చులు, ఆదాయ, వ్యయాలు వినిపించారు. గ్రామాల్లో జరిగిన అభివృద్ధి పనుల వివరాలు తెలిపారు. భవిష్యతులో జరుగబోయే పనుల వివరాలను తెలుసుకున్నారు. సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి నాగవర్ధన్, ఈవోపీఆర్డీ రవీశ్వర్ గౌడ్, సర్పంచ్‌లు మంగ్లారపు ధర్మన్న, దూడ శేఖర్, గుడ్డేటి హరిదాస్, ఎంపీటీసీ సభ్యులు గొల్లపల్లి సురేష్ గౌడ్, పంచాయతీ రాజ్ ఏఈ వినయ్ భాస్కర్, వార్డు సభ్యులు తదితరులు ఉన్నారు.

చౌట్‌పల్లి గ్రామానికి రూ.కోటి 29లక్షలతో విద్యుత్ సబ్‌స్టేషన్ మంజూరు

కమ్మర్‌పల్లి, జనవరి 3 : మండలంలోని చౌట్‌పల్లి గ్రామ విద్యుత్ సమస్యను పరిష్కరించే నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం 33/11 కేవి విద్యుత్ సబ్‌స్టేసన్ మంజూరు చేస్తూ బుధవారం సాయంత్రం జీవో జారీ చేసింది. మండలంలోని బషీరాబాద్ గ్రామ విద్యుత్ సబ్‌స్టేషన్ నుంచి ప్రస్తుతం చౌట్‌పల్లి గ్రామానికి విద్యుత్ సరఫరాకొనసాగుతుంది. బషీరాబాద్ విద్యుత్ సబ్‌స్టేన్ నుంచి బషీరాబాద్ గ్రామంలోని 900 గృహవినియోగ కనెక్షన్‌లో 480 వ్యవసాయవిద్యుత్ కనెక్షన్‌లు ఉండగా చౌట్‌పల్లి గ్రామంలో 841 గృహవిద్యుత్ కనెక్షన్‌లు 1290 వ్యవసాయవిద్యుత్ కనెక్షన్‌లు ఉన్నాయి. దీంతో తమకు విద్యుత్ సరఫరా సరిగరావడంలేదని తరుచు ఇబ్బందులు ఎదుర్కుంటున్నామని గత కొంత కాలంగా గ్రామ రైతులు, గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సబ్‌స్టేషన్ ఏర్పాటుకు గ్రామ స్థులు రంగారావుపేట్ రోడ్డువైపుగల కోటిలింగేశ్వరస్వామి ఆలయ సమీపంలో బర్లమందవద్ద ఎకరం స్థాలాన్ని ఇచ్చేందుకు ముందుకు రావడంతో ప్రక్రి య వేగవంతమయింది. ఈ మెరకు ప్రభుత్వం జీవో నెం 461 ద్వార చౌట్‌పల్లి గ్రామాంలో విద్యుత్ సబ్‌స్టేషన్ మంజూరుకి కోటి29 లక్షలు మంజూరు చేస్తూ బుధవారం ఉత్తర్వ్యాలు జారీచేసింది. రైతుల ఇబ్బందులపై ప్రత్యేక దృష్టిసారించి తమ గ్రామానికి విద్యుత్ సబ్‌స్టేషన్ మంజూరు కావడంతో తమ కరెంటు కష్టాలు తీరిపోనున్నాయని గ్రామస్థులు రైతులు సంతోషంవ్యక్తం చేస్తున్నారు. చౌట్‌పల్లి గ్రా మానికి విద్యుత్‌సబ్‌స్టేషన్ మంజూరు పట్ల టీఆర్ ఎస్ జీసీసెల్ కార్యదర్శి భాస్కర్‌యాదవ్, మండల టీఆర్‌ఎస్ నాయకులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

'అర్హులకే యంత్రలక్ష్మీని వర్తింపజేయాలి'

నందిపేట, జనవరి 3: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన యంత్ర లక్ష్మి పథకం అర్హులకే వర్తింప జేయాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బండి నర్సాగౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పెంట ఇంద్రుడు డిమాండ్ చేశారు. బుధవారం నందిపేట మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. ఆర్మూర్ నియోజక వర్గంలో ఇప్పటి వరకు యంత్ర లక్ష్మి పథకం కింత లబ్ధిపొందిన లబ్ధిదారుల జాబితాను ప్రకటించాలని కోరారు. అనర్హులను తొలగించి, అర్హులకు ఇవ్వాలని కోరారు. అంతే కాకుండా ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీ రైతులకు రిజర్వేషన్ల ప్రకారం ఇవ్వాలని సూచించారు. అధికార పార్టీ నాయకులు, కార్యకర్తలు యంత్ర లక్ష్మిని దుర్వినియోగం చేశారని పేర్కొన్నారు. లేని పక్షంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తన్న ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ విలేఖరుల సమావేశంలో డీసీసీబీ మాజీ డైరెక్టర్ లోక హన్మాండ్లు తధితరులు ఉన్నారు.

టీఆర్ఎస్‌లో పలువురి చేరిక

నందిపేట, జనవరి 3: మండలంలోని అన్నారం, గంగాసముంధర్, సిర్పూర్ గ్రామాలకు చెందిన పలువురు తెలుగు దేశం పార్టీ నాయకులు టీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా బుధవారం హైదరాబాద్‌లోని ఆర్మూర్ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డి నివాసంలో పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి స్వయంగా కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు అలాగే జిల్లా అభివృద్ధికి ఎంపీ కల్వకుంట్ల కవిత, నియోజక అభివృద్ధికి ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డి చేస్తున్న కృషికి ఆకర్షితులై టీఆర్ఎస్ పార్టీలో చేరినట్లు ప్రకటించారు. టీఆర్ఎస్ పార్టీలో చేరిన వారిలో అన్నారం మాజీ సర్పంచ్ చంద్రభూషణ్ రెడ్డి, జిల్లా నాయకులు సుదపల్లి సుదర్శన్, మహిపాల్ తధితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు ఆశన్నగారి రాజేశ్వర్‌రెడ్డి, అంకంపల్లి యమున, మూడ మహిందర్ తదితరులు ఉన్నారు.

స్వచ్ఛ్ సర్వేక్షణ్ పై అవగాహన

ఆర్మూర్ అర్బన్, జనవరి 3:ఆర్మూర్ పట్టణంలోని 16వ వార్డు పరిధిలో బుధవారం మున్సిపల్ ఆధ్వర్యంలో స్వచ్ఛ్ సర్వేక్షణ్ పై అవగాహన సదస్సును నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ స్వాతి సింగ్ బబ్లూపాల్గొని కాలనీ ప్రజలకు స్వచ్ఛ సర్వేక్షణ్ పై కలుగు లాభాలను వివరించారు. పరిసరాలను ప్రతి ఒక్కరూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ప్రతి ఇంటిలో తడి, పొడి చెత్తలను అందుబాటులో ఉంచుకొని వాటిలోనే చెత్తను వేయాలన్నారు.మున్సిపల్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోని సమాచారం అందించిన రెండు రోజుల్లో పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ లింగాగౌడ్, కౌన్సిలర్ విద్యార్థులు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా..

భక్తి శ్రద్ధలతో అయ్యప్ప స్వామి పడిపూజ



మెట్లపూజ నిర్వహిస్తున్న గురుస్వామి నగేష్‌శర్మ

ఆర్మూర్ అర్బన్, జనవరి 3: ఆర్మూర్ పట్టణంలోని హుస్నాబాద్ కాలనీలో జంబి హనుమాన్ ఆలయ కమిటీ చైర్మన్ సుంకరి రంగన్న నివాసంలో బుధవారం అయ్యప్ప స్వామి పడిపూజ భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. గురుస్వామి నగేష్‌శర్మ శాస్త్రోక్తంగా అయ్యప్పస్వామి పడిపూజను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. అయ్యప్పస్వామి ఆరటిబోదెలతో ప్రత్యేకంగా అలంకరించారు. అయ్యప్ప స్వామి పదునెట్టంబడి పూజ నిర్వహించారు. అయ్యప్ప స్వాములు భక్తి గేయాలతో కాలనీ మార్మోగింది. అయ్యప్ప పడిపూజ అనంతరం స్వాములు బిక్ష గావించారు.

ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపిన దళిత నాయకులు



ఎమ్మెల్యే జీవన్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న దళిత నాయకులు

ఆర్మూర్ అర్బన్, జనవరి 3: ఆర్మూర్ ఎమెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డిని మంగళవారం ఆర్మూర్ నియోజక వర్గ దళిత నాయకులు, టీఆర్ఎస్ నాయకులు పుష్పగుచ్ఛం అందజేసీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా దళిత నియోజక వర్గంలోని మండలంలో కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని వారు కోరారు. నియోజకవర్గ దళితులకు అంబేద్కర్ భవన నిర్మాణానికి 25 లక్షలు మంజూరు చేస్తానని హామి ఇచ్చారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో జడ్పీటీసీ సొందన్న, నాయకులు శెట్‌పల్లి నారాయణ, నందిపేట ఎంపీపీ యమున రవి, సంతోష్; రాజగంగారాం పాల్గొన్నారు.

ప్రజా నిలయంలో సీడీ ఆవిష్కరణ

మోర్తాడ్, జనవరి 3: మండలంలోని ప్రజా నిలయంలో బుధవారం దోన్కల్ గ్రామానికి చెందిన కవి గాయకుడు రాజేశేఖర్ రూపొందించిన పాటల సీడీని ఆవిష్కరిం చారు. తెరాస నాయకులు ముత్యాల సునీల్ కుమార్ జన్మదినాన్ని పురష్కరించుకుని పాటల సీడిని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో దొన్కల్‌కు చెందిన యువకులు కమ్మర్‌పల్లి నర్సయ్య, యువకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సావిత్రీబాయి పూలేకు ఘన నివాళి

ఆర్మూర్ అర్బన్, జనవరి 3: ఆర్మూర్ పట్టణంలోని సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల, స్వేరోస్ ఇంటర్నేషనల్ , నివేదిత ఎడ్యుకేషన్ సొసైటీ లిలిపుట్ పాఠశాలలో వేరువేరుగా సావిత్రి పూలే జయంతిని బుధవారం నిర్వహించారు. ఆమె చిత్ర పటానికి పూలమాలలు వేసి గన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత దేశ మొట్టమొదటి ఉపాధ్యాయురాలు సావిత్రి బాయిపూలే అని కొనియాడారు. దేశ అభివృద్ధి మహిళా ప్రాతినిధ్యంతో సాధ్యమవుతోందని 187వ సంవత్సరం క్రితమే మహత్మ జ్యోతిరావ్ పూలే ఆలోచించి తన భార్య సావిత్రి బాయి పూలేకు పాఠాలు నేర్పించారు. ఆమెను ఉపాధ్యాయురాలుగా తీర్చి దిద్దారన్నారు. విద్య అభ్యసిస్తున్న సమయంలో అప్పటి సమాజం సావిత్రి బాయిపూలే పై బౌతిక దాడులు దిగినప్పటికి పట్టించుకోలేదన్నారు. 1848 సంవత్సరంలో పాఠశాను ఏర్పాటు చేసిన మొట్టమొదటి మహిళా సావిత్రి బాయి పూలే అన్నారు. మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతున్నరంటే సావిత్రిబాయి పూలే కృషి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ పి. శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపాల్ మోహన్‌రెడ్డి, స్వేరోస్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ అశోక్, కార్యదర్శి సౌడ రవి, పాల్గొన్నారు.

బాల్కొండలో..

బాల్కొండ, జనవరి 3: క్రాంతి జ్యోతి, సంఘ సంస్కర్త సావిత్రీ బాయి పూలే 187వ జయంతి వేడుకలు బాల్కొండ, ముప్కాల్ మండలాల్లో బుధవారం ఘనంగా నిర్వహించారు. బాల్కొండ మండల కేంద్రంలోని బీసీ బాలికల హాస్టల్‌లో బీజేపీ మోర్చా ఆధ్వర్యంలో సావిత్రీ బాయి చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. బీజేపీ బీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు బుస్సాపూర్ శంకర్ జయంతి వేడుకల్లో పాల్గొని విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. సావిత్రీ బాయి పూలే, మహత్మా జ్యోతిబా పూలే బీసీల అభివృద్ధి కోసం ఎంతో కృషి చేశారని గుర్తు చేశారు. మన దేశ మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రీ బాయి పూలే అని, అగ్ర కులాల ఆధిపత్యం నడుస్తున్న కాలంలో నిమ్న, వెనుకబడిన కులాలకు చదువు చెప్పి అభివృద్ధికి కృషి చేశారని శంకర్ అన్నాను. ఆమెను ఆదర్శంగా తీసు కుని ప్రతి విద్యార్థిని అభివృద్ది సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి తేలు నరేష్, అరు ణ్, సాయితేజమోహన్, కార్యకర్తలు, విద్యార్థినులు పాల్గొన్నారు.



సావిత్రీబాయి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళి అర్పిస్తున్న నివేదిత ఎడ్యుకేషన్ సొసైటీ సభ్యులు

ఆదర్శ పాఠశాలలో...

బాల్కొండ మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల, కళాశాలలో బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో సావిత్రీ బాయి పూలే జయంతి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. సావిత్రీ బాయి చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. భారత దేశంలో మొట్ట మొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలితరం మహిళా ఉద్యమకారిణి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ శంకర్, పీడీ కిషన్, బీసీ విద్యార్థి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ద్యాగ శేఖర్, మండల అధ్యక్షుడు లక్ష్మణ్, దీపక్, నవీన్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

జనతా యూత్ ఆధ్వర్యంలో పూలే జయంతి

నందిపేట, జనవరి 3: మాక్లూర్ మండలంలోని మాదాపూర్ గ్రామంలో గాంధీ చౌక్‌లో బుధవారం జనతా యూత్ ఆధ్వర్యంలో భారత దేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను నిర్వహించారు. ముందుగా ఆమె చిత్రపటానికి పూలమాల వేశారు. ఈ సందర్భంగా యూత్ సభ్యులు మాట్లాడుతూ మహారాష్ట్రలో 1831లో జన్మించిన ఆమె 9వ ఏటానే మహత్మ జ్యోతిబాపూలేని వివాహం చేసుకున్నారని తెలిపారు. పేద ప్రజల కోసం సత్యశోధక్ సంస్థను ఏర్పాటు చేసి ఆనాధలకు, వితంతువులకు, శరణార్థుల కోసం 52 పాఠశాలలను నిర్మించారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, విద్యార్థులు ఉన్నారు.

కాంగ్రెస్ సమావేశ స్థల పరిశీలన

ఆర్మూర్, జనవరి 3: మండలంలోని ఆలూరు గ్రామంలో కాంగ్రెస్ సమావేశ స్థలాన్ని మాజీ స్పీకర్ కేఆర్ సురేష్‌రెడ్డి బుధవారం పరిశీలించారు. గ్రామానికి సమీపంలోని మైదాన ప్రాంతాన్ని ఎంపిక చేశారు. గిట్టుబాటు ధరల విషయంలో విధానం రూపొందించడానికి రైతుల అభిప్రాయం తెలుసుకోవడానికి ఈనెల 6వ తేదీన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి పీసీసీ అధ్యక్షుడు ఎన్. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి హాజరవుతారు. మద్దతు ధరలు లేని పసుపు, ఎర్రజొన్నలు తదితర పంటలకు గిట్టుబాటు ధర ఎంత కల్పించాలనే విషయమ్మై చర్చించి అక్కడే తమ విధానం ప్రకటించే అవకాశముందని మాజీ స్పీకర్ కేఆర్ సురేష్‌రెడ్డి తెలిపారు. మద్దతు ధర లేని పంటలకు గిట్టుబాటు ధరలు అందక నష్టపోతున్నారన్నారు. సురేష్‌రెడ్డి వెంట రాజారాంయాదవ్, మార చంద్ర మోహన్, కంచెట్టి గంగాధర్, పీసీ భోజన్న, జితేందర్, చక్రు, నర్మెనవీన్, విజయ్, తదితరులున్నారు.

పింఛన్ కోసం తప్పని తిప్పలు

బాల్కొండ, జనవరి 3: పింఛన్ కోసం వృద్దాప్య, బీడీ కార్మికులు బుధవారం పోస్టాఫీస్ ఎదుట ఎదురు చూడక తప్ప లేదు. బాల్కొండ మండల కేంద్రంలోని పోస్టాఫీస్ వద్ద వృద్ధులు పింఛన్ కోసం పడిగాపులు కాస్తున్నారు. పింఛన్ అందక వృద్దులు, బీడీ కార్మికులు మంగళవారం జాతీయ రహదారిపై రాస్తారోకో చేసిన విషయం తెలిసిందే. పింఛన్ పంపిణీలో ఎలాంటి ఇబ్బందులు ఉండకుండా చూస్తామని హామీ ఇచ్చిన అధికారులు తమను పట్టించుకోవడం లేదని వాపోయారు. గంటల తరబడి ఉన్నా డబ్బులు ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు పింఛన్ పంపిణీలో ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

'గ్రామాల అభివృద్ధితోనే దేశాభివృద్ధి'



గ్రామ సభలో మాట్లాడుతున్న సర్పంచ్

బాల్కొండ, జనవరి 3: గ్రామాలు అభివృద్ధి సాధిస్తేనే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని సర్పంచ్ తౌటు గంగాధర్ అన్నారు. బుధవారం బాల్కొండ గ్రామపంచాయతీ కార్యలయంలో గ్రామసభ నిర్వహించారు. బాల్కొండ, ముప్కాల్ మండలాల్లో ఆయా గ్రామాల సర్పంచుల అధ్యక్షతన నిర్వహించిన గ్రామ సభల్లో పలు అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణపై తీర్మాణాలు చేశారు. బాల్కొండ మండలం బోదెపల్లి, బస్సాపూర్, బాల్కొండ, ముప్కాల్ మండలం నాగంపేట్ గ్రామంలో గ్రామ సభ నిర్వహించారు. చేపట్టిన అభివృద్ధి పనులు, చేపట్టే పనుల వివరాలను వివరించారు. మురికి కాలువల పూడికతీత, ఇంకుడు గుంతల నిర్మాణం, సీసీరోడ్డు ఏర్పాటు చేయాలని తీర్మానం చేశారు. కార్యక్రమంలో సర్పంచులు గుర్రం నారాయణ, లింగస్వామి, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడీ, ఆశావర్కర్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి సునీల్ రెడ్డి ఆర్థిక సాయం

బాల్కొండ, జనవరి 3: బాల్కొండ మండలంలోని వన్నెల్(బి) గ్రామంలో బాధిత కుటుంబాన్ని టీఆర్ఎస్ నేత, ఆరెంజ్ టూర్స్ అండ్ ట్రావెల్స్ అధినేత ముత్యాల సునీల్‌రెడ్డి బుధవారం పరామర్శించి, ఆర్థిక సాయం చేశారు. గ్రామానికి చెందిన వేముల నర్సయ్య ఇటీవల గుండె పోటుతో మరణించాడు. దీంతో సునీల్‌రెడ్డి ఆయన కుటుంబాన్ని పరామర్శించి, ఓదార్చారు. మృతుని భార్య వసంతకు రూ. 10 వేల ఆర్థిక సాయం అందించారు. ఆయన వెంటశేఖర్, రాయదాస్, రాజేంధర్, యూనుస్, విక్కి, జానీ, తదితరులు పాల్గొన్నారు.



బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న సునీల్‌రెడ్డి

బోర్గాం పాఠశాలలో ప్రేరణ పథకాన్ని పరిశీలించిన ఇన్‌చార్జి కలెక్టర్

మోపాల్, జనవరి3: మండలంలోని బోర్గాం(పి) పాఠశాలను బుధవారం రాత్రి ఇన్‌చార్జి కలెక్టర్ రవీందర్‌రెడ్డి, డీఈవో నాంపల్లి రాజేష్‌తో కలిసి ప్రేరణ పథకంను పరిశీలించారు. 10వ తరగతి విద్యార్థులకు రాత్రి సమయాల్లో అందించే అల్పాహారాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలని విద్యార్థులకు సూచించారు.

రంగులు వేయండి



నోరు తిరుగుతోందా?

How can a clam cram in a clean cream can?



సామెత

శతకోటి దరిద్రాలకు అనంతకోటి ఉపాయాలు

ఒకటికి మూడు

చిత్రంలో కనిపిస్తున్న దాన్ని తెలుగు, ఇంగ్లీష్, హిందీ భాషల్లో ఏమంటారంటే..!

1.కొంగ

2.CRANE

3. बगुला



పండగ సమయాల్లో వీధులు, పార్కులను కళ్లు మిరుమిట్లుగొలిపే లైట్లతో అలంకరించుకోవడం మనకు తెలుసు. కానీ ఫ్రెంచ్ రివెరాలో మాత్రం నిమ్మకాయలతో, నారింజ పండ్లతో పార్కులన్నీ అలంకరించి పండుగ చేసుకుంటారు. ఏటా అక్కడ జరిగే లెమన్ ఫెస్టివల్ కోసం ఇలా చేస్తుంటారు. ఈ ఫెస్టివల్‌ను చూడటానికి కొన్ని లక్షల మంది పర్యాటకులు అక్కడికి వెళ్తుంటారు.

కనువిందు చేసే లెమన్ ఫెస్టివల్





ఫ్రాన్స్‌లో జరిగే ముఖ్యమైన పండుగల్లో ఈ లెమన్ ఫెస్టివల్ ఒకటి. ఫార్ములా గ్రాండ్ 1 తరువాత ఫ్రెంచ్ రివెరాలో జరిగే రెండో అతి పెద్ద ఈవెంట్ ఈ లెమన్ ఫెస్టివల్. ప్రతి ఏటా ఫిబ్రవరిలో జరిగే ఈ వేడుకకు సుమారు 2 లక్షల 50 వేల మంది సందర్శకులు హాజరవుతారు. ఈ పండుగ ఈ మధ్య పుట్టిందేమీ కాదు. 1928 నుంచి ఈ ఫెస్టివల్‌ను జరుపుకుంటున్నారు. ఫిబ్రవరి 11 నుంచి మార్చి 1 వరకు జరిగే ఈ వేడుక కోసం కొన్ని వేల మంది కార్మికులు శ్రమించి పార్కులు, ఇతర ముఖ్యమైన స్థలాలన్నింటినీ అందంగా తీర్చిదిద్దుతారు. ఇందుకోసం 120 టన్నుల నిమ్మ పండ్లను ఉపయోగిస్తారట. నిమ్మ పండ్లు మాత్రమే కాకుండా ఆరెంజ్, గ్రేప్‌ఫ్రూట్ వంటి సిట్రస్ జాతికి చెందిన పండ్లను కూడా వాడతారు. అయితే ఎక్కువగా నిమ్మపండ్లే కనిపిస్తాయి. ఇలా అలంకరించిన పార్కులను చూడటానికి సందర్శకులను అనుమతిస్తారు. అత్యంత సుందరమైన తీర ప్రాంతం కలిగిన ఈ పట్టణాన్ని లెమన్ ఫెస్టివల్ జరిగే సమయంలో సందర్శించడానికి పర్యాటకులు ఆసక్తి చూపుతారు.

గోల్డెన్ ఫ్రూట్ పరేడ్

నారింజపండ్లు, నిమ్మపండ్లు రోడ్డుపై నీటివరదలా జారుకుంటూ వస్తే ఎలా ఉంటుంది? ఈ దృశ్యం చూడాలంటే గోల్డెన్ ఫ్రూట్ పరేడ్ చూడాల్సిందే. లెమన్ ఫెస్టివల్ జరిగే రోజుల్లో ప్రతి ఆదివారం మధ్యాహ్నం ఈ పరేడ్ నిర్వహిస్తారు. జానపద బృందాలు చేసే నృత్యాలు, అభిమానుల కోలాహలంతో ఈ పరేడ్ కన్నుల పండువగా ఉంటుంది. చివరి ఆదివారం రోజున పెద్ద ఎత్తున బాణసంచా కాలుస్తారు. గురువారం రోజుల్లో పరేడ్ రాత్రివేళ ఉంటుంది. ఈ ఫెస్టివల్‌ను మెంటన్ లెమన్ ఫెస్టివల్ అని కూడా అంటారు. ఎందుకంటే మెంటన్ లోనే నిమ్మపండ్లు ఎక్కువ పండుతుంటాయి. మెంటన్ ఒక చిన్న పట్టణం. నైస్ పట్టణానికి 30 కి.మీల దూరంలో ఉంటుంది. ఇది యూరప్‌లో అత్యధికంగా నిమ్మపండ్లను పండిస్తున్న ప్రదేశంగా గుర్తింపు పొందింది.



పద్యం

నిక్కమైన మంచినీలమొక్కటి చాలు
తళుకు బెళుకు రాళ్లు తట్టెడేల
చాటుపద్యమిలను చాలదా ఒక్కటి?
విశ్వదాభిరామ వినురవేమ

భావం : జాతిరత్నం విలువ ఎన్నటికీ పూత అద్దిన రాళ్లకు రాదు. పనికిరాని వేల కవితల కన్నా మంచి నీతిని చాటే పద్యం ఒక్కటి చాలు.

జనరల్ నాలెడ్జ్

చంద్రునిపై కాలుపెట్టిన మొదటి వ్యక్తి ఎవరు?

సూక్తి

లేని గొప్పతనం ప్రదర్శిస్తే నీలో ఉన్న నిజమైన గొప్పతనం మరుగున పడిపోతుంది.

- గౌతమ బుద్ధుడు



చుక్కలు కలపండి



జంబ్లింగ్ వర్డ్స్

ఈ కింది పదాలను సరిచేయండి

1. ENHUR ▶..............
2. NDGAIH ▶..............
3. AKTIL ▶..............
4. HAGKLOE ▶..............
5. AADZ ▶..............

జవాబులు

జంబ్లింగ్ వర్డ్స్ :
1. NEHRU
2. GANDHI
3. TILAK
4. GOKHALE
5. AZAD

జనరల్ నాలెడ్జ్ : నీల్ ఆర్మ్‌స్ట్రాంగ్

పొడుపు కథ : అరుగు

నేర్చుకుందాం! Anger = కోపం



పొడుపు కథ


ఎందరు ఎక్కినా విరగని మంచం

మంచి మాట

అత్తరు దుకాణానికి వెళితే అక్కడ మనమేమీ కొనకపోయినా కొంత పరిమళాన్ని గ్రహిస్తాం.
ఉత్తముల సాహచర్యమూ అంతే!..



బొమ్మ గీయండి



దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 3, 7, 4

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): చిన్నారుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. చిట్‌ఫండ్‌లు, డిపాజిట్లపై ప్రతిఫలం అందుకుంటారు. ప్రముఖులతో వేడుకల్లో పాల్గొంటారు. మీ ప్రతిభకు గుర్తింపు లభిస్తుంది. ఆర్థిక విషయాల్లో సంకల్పం నెరవేరుతుంది.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): మార్పు కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. బదిలీల విషయంలో వ్యూహాత్మకంగా వ్యవహరించి లక్ష్యం సాధిస్తారు. బంధుమిత్రుల కలయికతో ఇంట్లో సందడిగా ఉంటుంది. ఇంటికి అవసరమైన వస్తువుల రవాణాకు అనుకూలం.

మిథునరాశి: (మే21-జూన్21): చెక్కులు, విలువైన డాక్యుమెంట్లు అందుకుంటారు. స్టేషనరీ, రవాణా, బోధన, ఏజెన్సీ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. సోదరీ సోదరుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. మిత్రుల కలయిక ఆనందం కలిగిస్తుంది.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): ప్రియతముల కోసం విలువైన వస్తువుల కొనుగోలు చేస్తారు. వేడుకల్లో పాల్గొంటారు. భాగస్వామ్యాలు లాభిస్తాయి. స్నేహ పరిచయాల ఆధారంగా ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటారు.

సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి. కొత్త ప్రాజెక్టుల ప్రారంభానికి అనుకూల సమయం. విందు, వినోదాలతో ఉల్లాసంగా గడుపుతారు. ఉద్యోగ సంస్థలు, పరిశ్రమలు, వైద్య రంగాల వారికి కొత్త ఆలోచనలు స్ఫురిస్తాయి.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): దూరంలో ఉన్న ప్రియతములు ఇల్లు చేరతారు. ప్రయాణాలు, చర్చలు, వేడుకలు ఉల్లాసం కలిగిస్తాయి. సినీ, రాజకీయ, న్యాయ రంగాల వారికి ఆర్థికంగా అనుకూలిస్తుంది. ప్రియతములకు సంబంధించి కీలక సమాచారం అందుకుంటారు.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): వేడుకలకు ఏర్పాట్లు చేస్తారు. ఇంటి కోసం విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. బంధు, మిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. ప్రదర్శనలు, సభలకు అనుకూలం. ఆర్థిక విషయాల్లో సన్నిహితుల వైఖరి గురించి ఆలోచిస్తారు.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ఉద్యోగ, వ్యాపారాలకు సంబంధించిన శుభవార్త అందుకుంటారు. సోదరీ సోదరుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. పెద్దలతో సమావేశాలు ఉల్లాసం కలిగిస్తాయి. వృత్తి, ఉద్యోగాలకు సంబంధించిన కీలక సమాచారం లభిస్తుంది.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): ప్రయణాలకు అవసరమైన నిధులు సమకూర్చుకుంటారు. సంకల్పం ఫలిస్తుంది. వేడుకల్లో పాల్గొంటారు. ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. పెట్టుబడులకు సంబంధించిన వివరాలు సేకరిస్తారు.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): బీమా వ్యవహారాలకు అనుకూలం. ఆర్థిక వ్యవహారాలపై స్పష్టమైన నిర్ణయానికి వస్తారు. ఆత్మావలోకనం చేసుకునేందుకు తగిన సమయం. పూర్వమిత్రులను కలుసుకుంటారు. మ్యూచ్యువల్ ఫండ్స్, బ్యాంకు లావాదేవీలు లాభిస్తాయి.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): సినీ, రాజకీయ రంగాల వారికి కొత్త పరిచయాలు లాభిస్తాయి. భాగస్వామి గురించి ఆలోచిస్తారు. లక్ష్య సాధనకు పరిచయాలు తోడ్పడతాయి. సమావేశాలు, బృందకార్యక్రమాల్లో పాల్గొంటారు. దూర ప్రాంతాల్లో ఉన్న వ్యక్తులతో అనుబంధం ఏర్పడుతుంది.

మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి. వైద్యం, హోటల్, రిటైల్ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. ఆహార నియమాలు పాటిస్తారు. బంధుమిత్రులతో విందు వినోదాల్లో పాల్గొంటారు. ఆస్పత్రులు సందర్శిస్తారు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

పంచాయతీ ఎన్నికలకు అధికారులు సిద్ధం

▸ ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఏర్పాట్లలో నిమగ్నం ▸ బ్యాలెట్ పెట్టెలను సిద్ధం చేస్తున్న అధికారులు ▸ 11న హైదరాబాద్‌లో సమావేశం

నిజామాబాద్, జనవరి 3 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో పంచాయతీ ఎన్నికలకు అధికారులు సిద్ధమవుతున్నారు. ఇందుకు సంబంధించి అన్ని ఏర్పాట్లను చేపడుతున్నారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు సామాగ్రిని సిద్ధం చేస్తున్నారు. ఓటరు జాబితా, ఇతర అంశాలపై దృష్టిసారించారు. గ్రామస్థాయిలో పూర్తి వివరాలను తీసుకుంటున్నారు. ఓటరు జాబితాల ఆధారంగా ఎన్ని బ్యాలెట్ పెట్టెలు అవసరమో లెక్కలు వేస్తున్నారు. ఆయా గ్రామాలకు ఎన్నికల కోసం ఎంతమంది సిబ్బంది అవసరమో ముందుగానే అంచనా వేస్తున్నారు. ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం ఓటింగ్ నిర్వహించేందుకు ఇప్పటినుంచే ప్రయత్నాలు చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు గడువులోగా ఎన్నికలు నిర్వహించేందుకు సిద్ధమవుతుంది. జిల్లాలో మొత్తం 393 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. వీటి పరిధిలో ఎన్నికలు జరగనున్నాయి. ప్రస్తుతం ఉన్న వార్డు సభ్యులు, సర్పంచ్‌ల పదవీ కాలం ఈ ఏడాది ఆగస్టు వరకు ఉంది. అప్పటిలోగా ఎన్నికలు నిర్వహించాలి. రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఇప్పటికే పలుమార్లు జిల్లా పంచాయతీ అధికారులతో సమీక్షా సమావేశాలను నిర్వహించింది. రానున్న ఎన్నికల కోసం ఏ విధమైన ఏర్పాట్లు అవసరమో అధికారులు వివరించారు. ఎన్నికల నామినేషన్ ఆన్‌లైన్‌తోపాటు మాన్యువల్‌లో కూడా చేసేందుకు ఏర్పాట్లుచేశారు. రెండు రోజుల కిందట రాష్ట్రవ్యాప్తంగా ఉన్న జిల్లా పంచాయతీ, ఇతర అధికారులతో ఎన్నికల సంఘం కమిషనర్ నాగిరెడ్డి హైదరాబాద్‌లో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సమర్థవంతంగా నిర్వహించే విధంగా ఏర్పాట్లుచేసుకోవాలని ఆదేశాలిచ్చారు. ప్రభుత్వం ఎన్నికలు నిర్వహించేందుకు సిద్ధంగా ఉండడంతో ముందస్తుగానే ఎన్నికల సంఘం ఏర్పాట్లను చేస్తుంది. జిల్లాలో స్థానిక సంస్థలైన గ్రామ పంచాయతీ ఎన్నికలు అత్యంత కీలకమైనవి. ఇప్పటివరకు వార్డు సభ్యులు, సర్పంచ్‌లను ప్రత్యక్షంగానే ఎన్నుకున్నారు. ప్రభుత్వం మాత్రం ఈ దఫా వార్డు సభ్యులను ప్రత్యక్ష ఎన్నికల ద్వారా, సర్పంచ్‌లను పరోక్షంగా ఎన్నుకోవాలని నిర్ణయించినట్లు తెలుస్తుంది. ఇంకా విధివిధానాలను ఖరారు చేయకున్నా అధికారులు మాత్రం ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఏర్పాట్లను చేస్తున్నారు. ఇప్ప టికే మూడువేలకు పైగా బ్యాలెట్ పెట్టెలను సిద్ధం చేసి, కలెక్టరేట్‌లోని ట్రెజరీ కార్యాలయంలో బందోబస్తు మధ్య ఉంచారు. వచ్చే ఎన్నికలు అత్యంత కీలకం కానుండడంతో అన్ని పార్టీల నేతలు కూడా ఈ ఎన్నికలపై దృష్టి సారించారు. ఈ ఎన్నికలను నిర్వహించడం అధికారులకు కత్తిమీద సాముకానుంది. గ్రామ పంచాయతీల్లో తగినంతమంది సిబ్బంది లేరు. జిల్లాలోని 393 గ్రామ పంచాయతీలను క్లస్టర్లుగా విభజించినా, కార్యదర్శులు మాత్రం 126 మందే ఉన్నారు. మిగిలిన పంచాయతీ కార్యదర్శుల పోస్టులన్నీ ఖాళీగా ఉన్నాయి. ఈ ఎన్నికలకు పంచాయతీ కార్యదర్శులు, ఈవోపీఆర్డీలే కీలకం కాగా, ఆ పోస్టులే ఎక్కువగా ఖాళీలున్నాయి. జిల్లాలో మొత్తం 27 మండలాలు ఉండగా, పదమూడుమంది ఈవోపీఆర్డీలే ఉన్నారు. ప్రతి గ్రామ పంచాయతీకి ఒక కార్యదర్శి ఎన్నికల సమయంలో అవసరం ఉంటుంది. ప్రభుత్వం పంచాయతీ కార్యదర్శులు లేనందున వీఆర్వోలను నియమించే అవకాశం ఉంది. వీరితోపాటు ఆయా గ్రామ పంచాయతీలకు ఎన్నికల అధికారులుగా ఈవోపీఆర్డీలు, రెవెన్యూకు సంబంధించిన అధికారులను నియమించే అవకాశం ఉంది. జిల్లాల విభజనతో ఉద్యోగులు కూడా తగ్గిపోయారు. ఎన్నికల సమయంలో నామినేషన్లు స్వీకరించడంతోపాటు ఇతర పనులకు ఎక్కువ మంది ఉద్యోగుల అవసరం ఉంటుంది. ఈ కార్యక్రమాలన్నింటికీ కావాల్సిన సిబ్బందిని ఇతర శాఖల నుంచి సమకూర్చే అవకాశం ఉంది. ప్రస్తుతం పంచాయతీ శాఖలో ఉన్న ఉద్యోగులు ఎన్నికలకు అవసరమైన సిబ్బందిలో 40శాతంలోపే ఉన్నారు. ఒక్కో పంచాయతీ కార్యదర్శిని మూడు నుంచి నాలుగు గ్రామాలకు ఇన్‌చార్జిలుగా నియమించి, వారి ద్వారానే పనులను కొనసాగిస్తున్నారు. ఎన్నికల సమయంలో తప్పనిసరిగా ప్రతి గ్రామానికి అధికారులతోపాటు సిబ్బందిని నియమించనున్నారు. ఇప్పటికే కలెక్టర్ ద్వారా ఇతర శాఖల్లో ఉన్న సిబ్బంది వివరాలను కూడా పంపించారు. ప్రభుత్వం ఒకవేళ కొత్త గ్రామ పంచాయతీలను ఏర్పాటుచేస్తే మరింత సిబ్బంది అవసరమవుతారు. జిల్లా పరిధిలో కొత్తగా మరో వంద వరకు గ్రామ పంచాయతీలు ఏర్పడనున్నాయి. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఐదొందలలోపు జనాభా ఉన్న గ్రామాలు, ఐదొందలకు పైగా జనాభా ఉన్న గ్రామాల జాబితాను ప్రభుత్వానికి పంపించారు. ప్రభుత్వం తీసుకునే నిర్ణయం ఆధారంగా కొత్త గ్రామ పంచాయతీలు ఏర్పాటు కానున్నాయి. ఎన్నికలలోగానే వాటిని ఏర్పాటుచేస్తే అన్ని గ్రామపంచాయతీలకు ఎన్నికలను ఒకేసారి నిర్వహించనున్నారు. ఇప్పటికే జిల్లాలోని అన్ని గ్రామాల్లో ఓటర్ల జాబితాలను ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో సరిచేశారు. తుది జాబితాను త్వరలో వెలువరించనున్నారు. వీటిలో కొన్ని గ్రామాల్లో ఓట్లు తగ్గగా, మరికొన్ని గ్రామాల్లో పెరిగాయి. అభ్యంతరాలను కూడా ఎన్నికల అధికారి స్వీకరించి, ఓటరు జాబితాను సరిచేస్తున్నారు. ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలను ఏప్రిల్, మే నెలల్లో నిర్వహించే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది. ఈలోగానే ప్రభుత్వం పంచాయతీరాజ్ చట్టంలో కొన్ని మార్పులు తీసుకువచ్చి, కొత్త గ్రామ పంచాయతీలను ఏర్పాటుచేస్తుందని అధికార వర్గాలను బట్టి తెలుస్తుంది.

11న సమావేశం

స్థానిక సంస్థల ఎన్నికలపై హైదరాబాద్‌లో ఈ నెల 11న సమావేశం నిర్వహిస్తున్నారు. రాష్ట్ర ఎన్నికల సంఘం అధికారి నాగిరెడ్డి ఆధ్వర్యంలో ఈ సమావేశం జరుగుతుంది. ఈ సమావేశంలో జిల్లాతోపాటు కామారెడ్డి, మెదక్ జిల్లాకు చెందిన కలెక్టర్, ఎస్పీ, డీపీవో, జడ్పీ సీఈవోలతోపాటు ఇతర అధికారులు కూడా పాల్గొననున్నారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలో ఏర్పాట్లు చేస్తున్నామని జిల్లా పంచాయతీ అధికారి కృష్ణమూర్తి తెలిపారు. ఇప్పటికే బ్యాలెట్ పెట్టెలను సిద్ధం చేశామన్నారు. ఇతర వివరాలను సేకరిస్తున్నామని ఆయన వివరించారు.

అసౌకర్యాల నడుమ గురుకులాలు

▸ ఇరుకు గదులు, రేకుల షెడ్లలో చదువులు ▸ పరిసరాల్లో లోపించిన పారిశుద్ధ్యం ▸ ఇదీ జిల్లాలోని గురుకుల పాఠశాలల పరిస్థితి



నిర్మాణంలో ఉన్న ఎల్లారెడ్డి ఎస్టీ గురుకుల పాఠశాల



విద్యార్థుల భోజనాల వద్దనే పందుల స్వైరవిహారం

ఎల్లారెడ్డి టౌన్, జనవరి 3: రాష్ట్ర ప్రభుత్వం కేజీ టూ పీజీ ఉచిత విద్యలో భాగంగా అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించిన గురుకుల పాఠశాలల పరిస్థితి పూర్తిగా గందరగోళంగా మారింది. నూతన గురుకులాల్లో తరగతులను ప్రభుత్వం గత విద్యాసంవత్సరం ప్రారంభించింది. ఇందులో భాగంగానే జిల్లాలో ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ గురుకులాలను ప్రారంభించింది. వీటిద్వారా విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించాలని ప్రభుత్వం భావిస్తున్నప్పటికీ సరైన సౌకర్యాల్లేక క్షేత్రస్థాయిలో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. చదువుపై సరైన శ్రద్ధ చూపలేకపోతున్నారు. నివాస భవనాల్లో కొన్ని గురుకులాలు హడావిడిగా ఏర్పాటుచేయడంతో ఇరుకైన గదులు, రేకుల షెడ్లు, ఆరుబయట ఎండలో విద్యార్థులకు చదువులు సాగుతుండడంతో వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీంతో వీటి ఏర్పాటుపై సర్వత్రా ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. గురుకులాల ఏర్పాటులో కనీసం భవనాల ఎంపికలో ఎలాంటి నిబంధనలను పరిగణనలోకి తీసుకోకపోవడం విద్యార్థుల్లో ఆందోళన కలిగిస్తుంది. దీంతో గురుకులాల్లో సౌకర్యాలపై విద్యార్థులు, వారి తల్లిదండ్రులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇక గురుకులాల పరిసర ప్రాంతాల్లో పారిశుధ్యం అధ్వానంగా మారడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వీటిల్లో సౌకర్యాలను కల్పించాలని, గురుకులాల సొంత భవనాల పనులను త్వరితగతిన పూర్తిచేయాలని వేడుకుంటున్నారు.

వసతుల లేమితో విద్యార్థుల అవస్థలు

గతేడాది ప్రారంభించిన ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ గురుకులాల్లో సరైన మౌలిక వసతులు అందుబాటులో లేక విద్యార్థులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఇరుకైన గదుల్లో ఇబ్బందులు ఎదుర్కొంటూనే చదువులు కొనసాగిస్తున్నారు. నివాస భవనాలు, ఇదివరకున్న ప్రభుత్వ పాఠశాలలు కావడం, వందల సంఖ్యలో విద్యార్థులుండడంతో సరిపడా మరుగుదొడ్లు, మూత్రశాలలు లేక నానా తంటాలు పడుతున్నారు. అరకొర గదుల కారణంగా విద్యార్థులు నేలపైనే పడుకుంటున్నారు. ఇక అరకొర గదుల్లోనే విద్యార్థులకు పాఠాలు బోధించడం తలకుమించిన భారమవుతుందని ఉపాధ్యాయులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం నూతన భవనాల నిర్మాణ పనులు వెంటనే పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని విద్యార్థులు, తల్లిదండ్రులు కోరుతున్నారు.

సొంత భవనాలు ఎప్పటికి నిర్మాణమయ్యేనో..?

ప్రభుత్వం కేజీ టూ పీజీ ఉచిత విద్యలో భాగంగా ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన గురుకులాలకు అనుకున్న రీతిలో ఆదరణ లభిస్తున్నప్పటికీ సౌకర్యాల లేమితో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి నెలకొందని చెప్పొచ్చు. ఎస్సీ గురుకులాలు సొంత భవనాలు కార్పొరేట్ తరహాలో సౌకర్యాలు కల్పించి ప్రారంభించినప్పటికీ మైనార్టీ, ఎస్టీ గురుకులాలకు ఈయేడాది సొంత భవనాలు అందుబాటులోకి తీసుకురాకపోవడంతో అరకొర సౌకర్యాల మధ్య ప్రారంభించారు. వీటిలో విద్యార్థులు నిత్యం ఇబ్బందులు పడుతున్నారు. వచ్చే విద్యా సంవత్సరమైనా గురుకులాలకు సొంత భవనాలు అందుబాటులోకి తీసుకురావాలని విద్యార్థులు, తల్లిదండ్రులు కోరుతున్నారు.

సంక్షిప్త వార్తలు

డివైడర్‌ను ఢీకొన్న కారు
తృటిలో తప్పిన ప్రమాదం



ఇందల్‌వాయిపై డివైడర్‌ను ఢీకొని ప్రమాదానికి గురైన కారు

డిచ్‌పల్లి, జనవరి 3: ఇందల్‌వాయి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇందల్‌వాయి జాతీయ రహదారిపై బుధవారం నిజామాబాద్ నుంచి హైదరాబాద్ వెళ్తున్న కారు అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొని కారుకు తృటిలో ఘోర ప్రమాదం తప్పింది. ఈ ప్రమాదంలో నిజామాబాద్‌కు చెందిన ఇద్దరిని స్థానికులు 108 అంబులెన్స్‌లో చికిత్స కోసం జిల్లాకేంద్ర ఆసుపత్రికి తరలించారు. ఘటనా స్థలిని ఎస్సై రాజశేఖర్ సందర్శించి కేసు నమోదు చేశారు. గాయపడిన క్షతగాత్రులిద్దరు జిల్లా కేంద్రానికి చెందినవారని 108 సిబ్బంది తెలిపారు.

కిరోసిన్ పోసుకుని యువతి ఆత్మహత్యాయత్నం

ఎడపలి, జనవరి 3: ఎడపల్లి మండలకేంద్రంలోని చిన్నోల సాయిలు కూతురైన సమత మంగళవారం అర్థరాత్రి కుటుంబ సమస్యలతో ఒంటిపైకిరోసిన్ పోసుకుని అత్మహత్య యత్నానికి పాల్పడిందని ఎడపల్లి పోలీసులు తెలిపారు. గాయపడ్డ ఆమే స్థానికులు జిల్లా కేంద్ర ఆసుపత్రికి వైద్యచికత్సనిమితం తరలించారు. ప్రస్తుతం ఆమే పరిస్థితి ఆందోళనకరంగా ఉందని కుటుంబసభ్యులు తెలిపారు. పోలీసులు కేసునమోదుచేసుకుని దర్యాప్తు జరుపుతున్నారు.

చీటింగ్ కేసులో ఒకరి అరెస్టు, బైండోవర్



రామారెడ్డి పోలీసు స్టేషన్‌లో అరెస్టైన వ్యక్తిని చూపిస్తున్న ఎస్సై

రామారెడ్డి, జనవరి 3: ఉద్యోగాలు ఇప్పిసానని చీటింగ్ చేసిన వ్యక్తిని అరెస్టు చేసి తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేసినట్లు ఎస్సై వినయ్‌కుమార్ తెలిపారు. తెలిపిని వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని రెడ్డిపేట గ్రామానికి చెందిన గడీల భైరయ్య అనే వ్యక్తి రామారెడ్డికి చెందిన విజయ్‌కుమార్‌కు ఉద్యోగం ఇప్పిస్తానని రూ.25 వేలను తీసుకొని చీటింగ్ చేశాడని ఇవే కాకుండా వేరే మండలాల్లో ఉద్యోగాలు ఇప్పిస్తానని చీటింగ్ చేసినట్లు తెలిపారు. అతన్ని పట్టుకొని అరెస్టు చేసి తహసీల్దార్ ప్రతాప్‌రెడ్డి ఎదుట బైండోవర్ చేసినట్లు ఎస్సై తెలిపారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీకాంతం, రాజశేఖర్, పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

కస్తూర్బా గాంధీ పాఠశాల భవనం పైనుంచి దూకి..

విద్యార్థిని ఆత్మహత్యాయత్నం


ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన విద్యార్థిని శ్వేత



పాఠశాలలో వివరాలు అడిగి తెలుసుకుంటున్న తహసీల్దార్, సీఐ


భవనం పైనుంచి దూకిన ప్రదేశాన్ని పరిశీలిస్తున్న దృశ్యం

- విద్యార్థిని ఆత్మహత్యాయత్నంపై అనుమానాలు
- స్థానికంగా ఉండని పాఠశాల హెచ్‌ఎం

రెంజల్, జనవరి 3: మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాల భవనం పైనుంచి కిందికి దూకి శ్వేత అనే 7వ తరగతి విద్యార్థిని ఆత్మహత్య యత్నానికి ఒడి గట్టింది. వివరాల్లోకి వెళితే బుధవారం ఎప్పటి మాదిరిగానే హాస్టల్ పైభాగం నుంచి కింద ఉన్నట్వుంటి తరగతి గదులకు శ్వేత చేరుకుని విద్యార్థులకు నిరసంగా కన్పించింది. 11 గంటల విరామ సమయంలో భవనం పైకి ఎక్కినటువంటి శ్వేత కిందకు దూకే ప్రయత్నం చేస్తుండగా తోటి విద్యార్థులు ఉపాధ్యాయులకు సమాచారం అందించారు. బయట వైపు నుంచి ఉపాధ్యాయులు పరుగులు తీసి దూకకూడదని సమయంలోనే విద్యార్థిని దూకింది వెంటనే స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించి ప్రాథమిక వైద్యం అందించారు. పరిస్థితి విషమించడంతో ఆమెను 108లో నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. విద్యార్థిని గతనెల 29వ తేదీన ఇంటి నుంచి పాఠశాలకు వచ్చింది. విద్యార్థిని ఎడపల్లి మండలం బాపునగర్ గ్రామానికి చెందిన రావది పడగయ్య పుష్పల రెండో కూతురు అయితే వీరి మొదటి అమ్మాయి కూడా ఇదే పాఠశాలలో 8వ తరగతి చదువుతుంది. ఆత్మహత్యాయత్నానికి గల కారణాలేంటని అడగగా తనకు తెలియదని చెప్పింది. విద్యార్థిని అనారోగ్యంతో బాధపడుతూ ఈ అఘాయిత్యానికి ఒడిగట్టిందని కొంతమంది ఉపాధ్యాయినులు చెపు తుండగా మరికొందరు ఆమెను ఇంటికి పంపకపోవడంతోనే ఇలా చేసిందని మరి కొందరు చెపుతున్నారు. పాఠశాలలో పొంతనలేని సమాధానాలు వెల్లువెత్తుతున్నాయి. విద్యార్థిని నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో గురువారం పలు ఆపరేషన్లు చేసే ఆ స్కారముంది. చిన్నపిల్లల మనస్తత్యాన్ని అర్థం చేసుకుని ఉపాధ్యాయినీలు గతంలో సావిత్రి విద్యార్థిని ఇదే భవనం పైనుంచి దూకి ఆత్మహత్యకు ఒడిగట్టింది. గతంలో చిన్నచిన్న సమస్యలతో ఆ విద్యార్థిని ఆత్మహత్య యత్నానికి ఒడిగట్టింది. తీరగా విద్యార్థిని కోలుకోవడానికి నాలుగు నెలల సమయం పట్టింది. అప్పట్లో తన గోడును ఎవరు విన్పించుకోవడం లేదని ప్రధాన కారణం ఆ విద్యార్థిని అప్పట్లో చెప్పడం జరిగింది. ఆత్మహత్య యత్నానికి ఒడిగట్టినటువంటి శ్వేతకు ప్రధాన కారణమడ గడానికి ప్రశ్నించగా మౌనాన్ని వీడలేదు. సంఘటనా స్థలం వద్ద ఎంఈఓ గణేష్‌రావు, ఎంపీపీ మో బిన్‌ఖాన్ పలువురు సంఘటన తీరును పరిశీలించి విద్యార్థినితో మాట్లాడే ప్రయత్నం చేయగా మౌనం వీడలేదు. ఉపాధ్యాయినీలే చెప్పినటువంటి విషయాలనే పరిగణలోకి తీసుకోవాల్సి వచ్చింది. శ్వేత మౌనాన్ని వీడితే గాని ఈ యత్నానికి కారణాలు తెలిసిరాదు.

స్థానికంగా లేని సీఆర్‌టీలు

పాఠశాలలో రాత్రి సీఆర్టీ ఉపాధ్యాయులు ఉండాల్సి వస్తుంది. అయితే దీనికి బదులు ఒకరితోనే మాత్రమే కాలం వెళ్లదీస్తున్నారు. ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు వారానికి రెండు సార్లు రాత్రి విధులు నిర్వహించాల్సి ఉంటుంది. కాని ఆమె నిజామాబాద్‌లో ఉండడం చేత విద్యార్థులతో మమేకం కాలేకపోవడం, తన విధులను సరిగా నిర్వహించలేకపోవడంతో తోటి సీఆర్టీ ఉపాధ్యాయినులు కూడా తమ విధులు కూడా సరిగా నిర్వహించడం లేదనే ఆరోపణలు లేకపోలేదు. ఆర్వీఎం ఇంచార్జి అధికారి కాలక్షేపం కోసమే ఈ పాఠశాలకు వస్తువెళ్తుంటారు. ఏనాడు విద్యార్థినులపై, ఉపాధ్యాయినుల తీరు అడిగితెలుసుకున్న దాఖలాలు లేవు. రాత్రి వేళలో ఎవరు సీఆర్టీ డ్యూటీలు ఉన్నారని తనిఖీ చేసిన పాపన పోలేదు. ఎవరికీ వారే యమునా తీరే అన్నట్లుగా పాఠశాల వ్యవహారం నడుస్తుంది. గతంలో స్థానిక పాలకులు ఉపాధ్యాయినీల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసిన సందర్భాలు లేకపోలేదు. ఇప్పటికైనా ఇటువంటి సంఘటనలు పునఃరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత విద్యా శాఖపై ఉంది.

సంఘటన స్థలాన్ని పరిశీలించిన రూరల్ సీఐ

సంఘటన స్థలాన్ని బోధన్‌రూరల్ సీఐ గోవర్ధనగిరి, తహసీల్దార్ రేణుకాచౌహాన్ పరిశీలించారు. ఆత్మహత్య యత్నానికి గల కారణాలేంటో అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో శ్వేత అక్కను అడిగి తెలుసుకున్నారు. శ్వేత మాట్లాడితే గాని ప్రధాన కారణం తెలిసి రాదని సీఐ గోవర్ధన గిరి అన్నారు. అంత పైనుండి విద్యార్థిని ఎలా దూకిందని ఆ సమయంలో అందరూ ఏం చేస్తున్నారని ఆయన ప్రశ్నించారు. ఆయనతో పాటు ఇన్‌చార్జి ఎడపల్లి ఎస్‌ఐ టాటాబాబు ఉన్నారు.

ఎల్లంపేటలో విద్యార్థిని ఆత్మహత్య

మాచారెడ్డి, జనవరి 3: ఎల్లంపేట గ్రామంలో పదో తరగతి చదువుతున్న ఓ విద్యార్థిని ఆత్మహత్య చేసుకుంది. ఎస్సై తెలిపిన వివ రాలు ఇలా ఉన్నాయి. భుక్య హరిక (15) గ్రామ ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి చదువుతుంది. ఆమెకు కడుపు నొప్పి రావడంతో భరించలేక ఇంటి సమీపంలో గల వ్యవసాయ బోరు బావి వద్ద గల చెట్టుకు ఉరేవేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. అందరితో కలుపుగోలుగా ఉండే ఆమె ఆత్మహత్య చేసుకోవడంపై కుటుంబ సభ్యులు బోరున విలపించారు. విద్యార్థులు సైతం ఆమె మరణ వార్త విని ఆందోళనకు గురయ్యారు. తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కృష్ణమూర్తి తెలిపారు.


1. రోదిస్తున్న కుటుంబ సభ్యులు
2. ఎల్లంపేటలో ఆత్మహత్య చేసుకున్న విద్యార్థిని

ఉరి వేసుకుని వివాహిత..

బిచ్కుంద, జనవరి 3: పెద్ద కొడప్‌గల్ మండలం జగన్నాథ పల్లి గ్రామంలో మణెవ్వ (32) అనే వివాహిత బుధవారం ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై నవీన్ కుమార్ అన్నారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని జగన్నాథ పల్లి గ్రామానికి చెందిన మాణెవ్వ అనే వివాహిత అనారోగ్య కారణంతో ఇంట్లో ఎవ్వరు లేని సమయంలో ఉరి వేసుకుని మృతిచెందడం జరిగిందన్నారు. మృతురాలి తల్లి ఎల్లమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని విచారణ చేస్తున్నట్లు తెలిపారు. మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం బాన్సువాడ ఏరియాస్పత్రికి తరలించినట్లు వివరించారు. మణెమ్మకు ఒక కూతురు ఉన్నట్లు తెలిపారు.

రేషన్ బియ్యం పట్టివేత

బోధన్, జనవరి 3: బోధన్ పట్టణం శక్కర్‌నగర్ చౌరస్తాలో బుధవారం 58 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పోలీసులు అక్రమంగా తరలిపోతుంటే స్వాధీనం చేసు కున్నారు. ఈ బియ్యాన్ని ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులకు అప్పగించారు. రెండు ట్రాలీ ఆ టోలను సీజ్ చేశారు. నలుగురు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు వెంకటేశ్వర్లు తెలిపారు. నిజామాబాద్ నుంచి మహారాష్ట్ర వైపునకు అక్రమంగా రెండు ట్రాలీ ఆటోలలో బిలోలికి తరలివెళ్తున్న రేషన్ బియ్యాన్ని పోలీసులు దాడి చేసి స్వాధీన పర్చుకున్నారు. సాజీద్, ముస్తాక్, సోమా మోహన్, జాఫర్ అనే వ్యక్తులపై కేసు నమోదు చేసి రెండు వాహనాలను సీఐ తెలిపారు. రేషన్ బియ్యాన్ని ఎన్‌ఫోర్స్‌మెంట్ డీటీ వసంత, శశి భూషణ్‌లకు అప్పగించినట్లు తెలిపారు.


పోలీసులు సీజ్ చేసిన రేషన్ బియ్యం వాహనాలు

విద్యుదాఘాతంతో యువకుడి మృతి

సదాశివనగర్ రూరల్, జనవరి 3: విద్యుత్ షాక్‌తో కృష్ణ జిల్లాకు చెందిన రాజబోయిన సత్యనారాయణ (28) మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. సదాశివనగర్ మండలంలోని భూంపల్లి అంబారీష్‌ని గుట్ట సమీపంలో ఏర్పాటు చేస్తున్న నూతన సబ్ స్టేషన్‌కు వైర్లు ఏర్పాటు చేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి కింద పడి మరణించినట్లు తెలిపారు. కొత్త సబ్ స్టేషన్ నిర్మాణం చేపడుతున్న కాంట్రాక్టర్ వెంకట్‌రెడ్డి కృష్ణ జిల్లాకు చెందిన సత్తెన గూడెం నుంచి ఇద్దరు యువకులను పని నిమిత్తం తీసుకువచ్చినట్లు తెలిపారు. బుధవారం సోలార్ నుంచి సబ్ స్టేషన్‌కు నూతన విద్యుత్ తీగలు అమర్చే పనిలో ఈ ప్రమాదం సంభవించిందన్నారు. కాంట్రాక్టర్ వెంకట్‌రెడ్డి, సత్యనారాయణకు ఇద్దరి మద్యన అవగాహన లోపం వల్లనే ఈ ప్రమాదం జరిగిందని సబ్ స్టేషన్‌లో విద్యుత్ సరఫరా ఉండగా లైన్ నిలిపివేసినట్లు వెంకట్‌రెడ్డి తెలుపడంతో సత్యనారాయణ స్తంబం ఎక్కి వైర్ లాగుతుండగా విద్యుత్ షాక్ తగిలి కిందనే ఉన్న బండరాళ్లపై పడడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. సదాశివనగర్ పోలీసు స్టేషన్‌కు సమాచారం అందించగా ఎస్సై నాగరాజు కేసు నమోదు చేసి పంచానామా చేసి పోస్టుమార్టం నిమిత్తం కామారెడ్డి ప్రభుత్వ ఏరియా ఆస్పత్రికి తరలించినట్లు తెలిపారు.


విద్యుదాఘాతంతో మృతి చెందిన సత్యనారాయణ

గడువు ముగిసినా అద్దె పెంచరేం?

- 26 నెలల కిందట ముగిసిన గడువు
- ఆర్మూర్ మున్సిపాలిటీకి నెలకు రూ.లక్ష నష్టం
- నిర్లక్ష్యంవహిస్తున్న అధికారులు
- ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ప్రజలు

ఆర్మూర్, జనవరి 3: ఆర్మూర్ మున్సిపాలిటీ పరిధిలో ఉన్న వనరులను సద్వినియోగం చేసుకుని, ఆదాయం పెంచడంలో అధికారులు తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగా మున్సిపాలిటీకి ప్రతీ నెల లక్ష రూపాయల వరకు ఆదాయానికి గండిపడుతోంది. కళ్లెదుటి ఆదాయాన్ని సైతం వదిలేయడాన్ని చూస్తుంటే పలువురికి విస్మయం కలిగిస్తోంది. మున్సిపల్ కాంప్లెక్స్ అద్దె గడువు ముగిసి 26 నెలలు గడిచినా, అధికారులు వాటి అద్దెను ఏమాత్రం పెంచడం లేదు. ప్రైవేటు ఇంటి యజమానులు ఏడాది, రెండేళ్లు కాగానే అద్దెను భారీగా పెంచేస్తారు. లేదంటే ఖాళీ చేయాలని కరాఖండిగా చెబుతారు. ప్రభుత్వ షాపింగ్ కాంప్లెక్స్ అంటే ఎవరికీ బాధ్యత ఉండడం లేదు. ఆర్మూర్ సీ గ్రేడ్ మున్సిపాలిటీ ఆదాయం అంతంత మాత్రంగానే ఉంది. ఈ పరిస్థితుల్లో అధికారులు ఉన్న వనరులను సద్వినియోగం చేసుకుని, ఆదాయం పెంచాల్సివుంది. కానీ ఉన్న ఆదాయాన్ని కూడా స్థానిక అధికారులు మున్సిపల్ ఖాతాలో జమ చేయడం లేదు. ఆర్మూర్ మున్సిపాలిటీకి పంత్ రోడ్డులో కింద తొమ్మిది, మొదటి అంతస్తులో తొమ్మిది మడిగెలు ఉన్నాయి. జంబిహనుమాన్ పక్కన పదకొండు మడిగెలు ఉన్నాయి. పంత్‌రోడ్డులో ఉన్న మడిగెల అద్దె గడువు 2015 అక్టోబరు 31వ తేదీతో ముగిసింది. అయితే గడువు ముగిసిన వెంటనే అద్దె పెంచాల్సివుండగా, ఇంతవరకూ పెంచలేదు. కింద మడిగెల అద్దె రూ.మూడు వేలు, మొదటి అంతస్తులో రూ.1,180 మాత్రమే ఉంది. వీటి ఎదురుగా ప్రైవేటు కాంప్లెక్స్‌లు ఉన్నాయి. మున్సిపాలిటీ దుకాణాలకు అద్దె కేవలం రూ.మూడు వేలు మాత్రమే ఉండగా, ఎదురుగా ఉన్న ప్రైవేటు కాంప్లెక్స్ పదివేల రూపాయల పైన ఉంది. అంటే ప్రతీ నెల ఒక్కో దుకాణంపై మున్సిపాలిటీ ఏడువేల రూపాయలు, మొత్తం తొమ్మిది దుకాణాలపై అరవైమూడు వేల రూపాయల ఆదాయం కోల్పోతుంది. పైన, కింద కలసి నెలకు సుమారు లక్ష రూపాయల వరకు, 26 నెలల్లో సుమారు ఇరవై ఆరులక్షల వరకు ఆదాయం కోల్పోతుంది. షాపింగ్ కాంప్లెక్స్ అద్దె మార్కెట్ రేట్ ప్రకారం పెంచకుండా, ప్రతీసారి పాలకవర్గ సభ్యులే అడ్డుతగులుతున్నారు. గత పాలకవర్గం నాలుగు వేల రూపాయలుగా పెంపుదల చేసేందుకు మున్సిపల్ సమావేశంలో తీర్మానించారు. కానీ తర్వాత ఆ మొత్తాన్ని మూడు వేల రూపాయలకు తగ్గించారు.

బహిరంగ వేలం వేస్తేనే మేలు

పురపాలక సంఘ దుకాణ సముదాయాల లీజు 25 సంవత్సరాలు పూర్తయితే బహిరంగ వేలం ద్వారా లీజుకు ఇవ్వాలని 2011 మార్చి 30న హైకోర్టు ఉత్తర్వు (నెం 120) జారీ చేసింది. పంత్‌రోడ్‌లోని దుకాణ సముదాయం లీజు 2015 అక్టోబరు 31వ తేదీకి 36 సంవత్సరాలైంది. దీనిని 1979లో నిర్మించారు. హైకోర్టు ఉత్తర్వుల మేరకు కచ్చితంగా బహిరంగ వేలం ద్వారా లీజుకు ఇవ్వాలి. జూలైలో జరిగిన మున్సిపల్ సమావేశంలో ఓపెన్ టెండర్ వేసి లీజుకు ఇవ్వాలని తీర్మానిస్తే బాగుండేది. కానీ ప్రస్తుతం ఉన్న అద్దెపై 33.3 శాతం పెంచడంగానీ, చుట్టుపక్కల రూ.ఏడువేలు అద్దె ఉందని తెరమీదకు తెచ్చి క్లారిఫికేషన్ కోసం సీడీఎంఏ పంపాలని నిర్ణయించారు. ఈ రెండూ కూడా దుకాణదారులకు మేలుచేసి, మున్సిపాలిటీ ఆదాయానికి నష్టం చేకూర్చే విధంగా ఉన్నాయి. ప్రస్తుతమున్న అద్దెపై 33.3 శాతం పెంచితే రూ.2,933 మాత్రమే అవుతుంది. ప్రస్తుతం ఒక్కో దుకాణానికి రూ.2,200 మాత్రమే ఉంది. ఒక్క దుకాణానికి మాత్రమే రూ.మూడువేలు ఉంది. 33.3 శాతం పెంచితే రూ.2,933 అవుతుంది. ఇంత తక్కువ అద్దె ఆర్మూర్‌లో ఎక్కడా లేదు. గత పాలకవర్గం కూడా మున్సిపల్ ఆదాయానికి గండి కొట్టింది. సమావేశంలో తీర్మానించిన నాలుగు వేల రూపాయలు వసూలు చేయకుండా, రూ.2,200 మాత్రమే వసూలు చేసింది. ప్రస్తుత పాలకవర్గం కూడా పెంచడం లేదు. మొదటి అంతస్తులో రూ.1,180 అద్దె ఉంది. దీనిని 33.3 శాతం పెంచితే రూ. 1,573 మాత్రమే అవుతుంది. ఈ రెండు విధానాలు కాకుండా బహిరంగ వేలం వేస్తేనే మున్సిపాలిటీ ఆదాయం పెరిగే అవకాశముంది. 2016 నవంబరులో అద్దెపెంచేందుకు కొందరు హడావిడి చేశారు. తక్కువ అద్దె పెంచేలా చూస్తామని దుకాణాదారుల వద్ద రూ.35 వేల చొప్పున వసూలు చేసినట్లు ఆరోపణలు వినిపించాయి.

జంబిహనుమాన్ పక్కన..

జంబిహనుమాన్ పక్కన తొమ్మిది మడిగెల విషయంలో కొందరు రూ.మూడు వేలకు కక్కుర్తి పడి అద్దె పెరగకుండా చేశారు. వీటి పక్కన జంబిహనుమాన్ మడిగెలున్నాయి. వీటి అద్దె తుది తీర్పు ఇచ్చేవరకు రూ.ఏడువేలు చెల్లించాలని ట్రిబ్యునల్ మధ్యంతర ఉత్తర్వులిచ్చింది. మున్సిపల్ మడిగెలకు మాత్రం రూ.5,400 మాత్రమే నిర్ణయించారు. ప్రైవేటు మడిగెల అద్దె రూ.10 వేలకుపైగా ఉంది. జంబిహనుమాన్ మడిగెల కన్నా రూ.1,600, బహిరంగ మార్కెట్ కంటే రూ.4,600 తక్కువ నిర్ణయించి, మున్సిపాలిటీ ఆదాయానికి నష్టం చేకూర్చారు. ప్రభుత్వ ఉన్నతాధికారులు కూడా ఈ విషయంలో చర్యలు తీసుకోకపోవడం విస్మయం కలిగిస్తోంది.

జీవో ప్రకారం పెరగని అద్దె

మున్సిపల్ మడిగెలకు ప్రభుత్వ జీవో ప్రకారం అద్దె పెరగడం లేదు. ప్రభుత్వం 1993లో 535 జీవో జారీ చేసింది. ఈ జీవో ప్రకారం ప్రతీ మూడేళ్లకోసారి 33.5 శాతం అద్దె పెంచాలి. ఈ జీవో అమలు కాలేదు. ఆ తర్వాత 56 జీవో జారీ చేసింది. ఈ జీవో ప్రకారం మూడు విభాగాల్లో అద్దెను పరిశీలించి, దేనిద్వారా అయితే మున్సిపాలిటీకి ఆదాయం పెరుగుతుందో, దానిని అమలుచేయాలి. 33.5 శాతం అద్దె పెంచడం, ఆ ప్రాంతంలో ప్రైవేటు మడిగెలకు ఉన్న అద్దె, సబ్ రిజిస్ట్రేషన్‌లో విలువ అంశాలను పరిగణనలోకి తీసుకుని, ఎక్కువ ఆదాయం వచ్చే దానిని అమలుచేయాలి. ఈ మూడింటిలో దేనినీ పరిగణనలోకి తీసుకోకుండా, సొంత ప్రయోజనాలు ఆశించి తక్కువ అద్దె నిర్ణయించారు.

రెండురోజుల్లో బాధ్యతలు చేపట్టనున్న కలెక్టర్

నిజామాబాద్, జనవరి 3 (ఆంధ్రజ్యోతి): జిల్లా కలెక్టర్‌గా నియమితులైన ఎం.రామ్మోహన్‌రావ్ రెండు రోజుల్లో బాధ్యతలు తీసుకోనున్నట్లు తెలిసింది. ప్రభుత్వ సాధారణ ఐఏఎస్‌ల బదిలీలో భాగంగా జిల్లా కలెక్టర్‌గా ఆయనను నియమించింది. కేంద్రపాలిత సర్వీసులకు చెందిన ఆయన మిజోరాం, పాండిచ్చేరిలో పనిచేశారు. రాష్ట్రానికి డిప్యుటేషన్‌పై రాకముందు పుదుచ్చేరిలో కార్యదర్శిగా పనిచేశారు. ఇతర రాష్ట్రాల్లో పనిచేసిన ఆయన సొంత రాష్ట్రంలో పనిచేసేందుకు డిప్యుటేషన్‌పై వచ్చారు. కరీంనగర్ పూర్వ జిల్లాకు చెందిన ఆయన అదే జిల్లాతోపాటు వరంగల్ జిల్లాలో చదువుకున్నారు. బీఎస్సీ (ఏజీ) హైదరాబాద్, ఎమ్మెస్సీ(ఏజీ) ఢిల్లీలో పూర్తిచేశారు. కేంద్ర ప్రభుత్వ సర్వీసులకు ఎంపికైన ఆయన 2007 బ్యాచ్ ఐఏఎస్‌కు చెందినవారు. రాష్ట్రానికి డిప్యుటేషన్‌పై వచ్చిన ఆయనను జిల్లా కలెక్టర్‌గా ప్రభుత్వం నియమించింది. గ్రామీణాభివృద్ధిశాఖలో సంయుక్త కార్యదర్శిగా పనిచేస్తున్న ఆయనను జిల్లా కలెక్టర్‌గా నియమించడంతో అక్కడ రిలీవ్ అయి, రెండు రోజుల్లో కలెక్టర్‌గా బాధ్యతలు తీసుకోనున్నారు.

ఎన్నికల్లో భాగంగానే కలెక్టర్ నియామకం



వచ్చే ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని జిల్లా కలెక్టర్‌గా రామ్మోహన్‌రావ్‌ను నియమించినట్లు తెలుస్తుంది. జిల్లా కలెక్టర్‌గా పనిచేసిన యోగితారాణా ఆగస్టులో బదిలీ అయిన తర్వాత కొత్త వారిని నియమించలేదు. జిల్లా సంయుక్త కలెక్టర్‌కు ఎఫ్ఏసీ ఇచ్చి ఇన్‌చార్జి కలెక్టర్‌గా నియమించారు. నాలుగు నెలలుగా ఆయన కలెక్టర్‌గా కొనసాగారు. ఎన్నికల ముందు అధికారులను బదిలీ చేసే అవకాశం ఉండడంతో ముందస్తుగా కలెక్టర్‌ను నియమించారు. ఇతర రాష్ట్రాల్లో పనిచేసిన ఆయనకు ప్రభుత్వ పథకాలపై పూర్తి స్పష్టత ఉన్నట్లు తెలుస్తుంది. గ్రామీణాభివృద్ధిశాఖలో గత కొన్ని రోజులుగా పనిచేస్తున్నందున రాష్ట్రంలో అమలవుతున్న పథకాలపై ఆయనకు అవగాహన ఉన్నట్లు అధికారులు తెలిపారు.

కొత్త కలెక్టర్‌ను కలిసిన ఐకేపీ సిబ్బంది

కొత్త కలెక్టర్‌గా నియమితులైన రామ్మోహన్‌రావ్‌ను సెర్ఫ్ ఎంప్లాయీస్ రాష్ట్ర జేఏసీ తరపున రాజారెడ్డి, గంగాధర్, మహేందర్‌రెడ్డి, సుభాష్, జానయ్య హైదరాబాద్‌లోని గ్రామీణాభివృద్ధి శాఖ కార్యాలయంలో బుధవారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

ఏసీపీని కలిసిన ఇంజనీర్ల సంఘం నాయకులు



ఏసీపీకి పుష్పగుచ్ఛం అందజేస్తున్న దృశ్యం

ఇందూరు, జనవరి 3: నగరపాలక సంస్థ అసిస్టెంట్ సిటీ ప్లానర్ చంద్రశేఖర్‌ను బుధవారం లైసెన్స్‌డ్ ఇంజనీర్లు మర్యాదపూర్వకంగా కలిశారు. నగరపాలక సంస్థలోని టౌన్‌ప్లానింగ్ విభాగంలోని ఆయన ఛాంబర్‌కు వెళ్లి అసోసియేషన్ సభ్యులు పుష్పగుచ్ఛం అందించారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ ఇన్వెంట్ ఇంజనీర్స్ అండ్ ఆర్కిటెక్చర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు సోమేశ్వర్, ప్రధాన కార్యదర్శి రాంకుమార్, ప్రతినిధులు ఆనంద్‌రావ్, నరేష్, నరహరి, గంగాధర్, నారాజ్, వేణుగోపాల్, శ్రీమన్నారాయణ, సమీ, గంగాధర్, శ్రీధర్, శ్రీనివాస్, రాజు, రవికృష్ణ, రాకేష్, సర్వర్‌పాషా, సత్యనారాయణచారి తదితరులున్నారు.

పైసా వసూల్!

- భూ రికార్డుల ప్రక్షాళనలో పైసా వసూళ్ల పర్వం
- వివాదాల్లో ఉన్న భూములు, రికార్డులను సరిచేస్తామంటూ దందా

కామారెడ్డి, జనవరి 3 (ఆంధ్రజ్యోతి): ఎన్నో సంవత్సరాలుగా వివాదాల్లో ఉన్న భూములను సరిచేసేందుకు కామారెడ్డి జిల్లాలో కొందరు రెవెన్యూ అధికారులు, సిబ్బంది పైసా వసూళ్లకు తెరలేపుతున్నట్లు విమర్శలు వస్తున్నాయి. భూ రికార్డుల ప్రక్షాళన సర్వేను రెవెన్యూ అధికారులు, సిబ్బంది, కొందరు బ్రోకర్లు తమకు అనుకూలంగా మార్చుకుంటున్నారు. జిల్లాలో భూ రికార్డుల ప్రక్షాళన సర్వే పూర్తయినందున ప్రస్తుతం క్షేత్రస్థాయిలో 1-బీ, పహాణీల చేతిరాతల ప్రక్రియ కొనసాగుతుంది. ఈ సందర్భంలో ఎన్నోయేళ్లుగా వివాదాల్లో ఉన్న భూములను సరిచేసుకునేందుకు బాధితులు సైతం ఎంతో కొంత ముట్టజెప్పి, పనులు చక్కబెట్టుకున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ విషయంలో కొందరు బ్రోకర్లు అదే పనిగా తహసీల్దార్ కార్యాలయాల్లో రెవెన్యూ రికార్డులను సరిచేయడంలో పైసా వసూళ్లలో కీలకపాత్ర వహిస్తున్నారని పలువురు బాధితులు వాపోతున్నారు. జిల్లాలో ప్రధానంగా కామారెడ్డి డివిజన్‌తోపాటు ఎల్లారెడ్డి, బాన్సువాడ డివిజన్లలోను కొందరు రెవెన్యూ సిబ్బంది భూ రికార్డుల ప్రక్షాళనలో అక్రమాలకు పాల్పడుతున్నట్లు విమర్శలు తలెత్తుతున్నాయి. ఇలా రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న భూ రికార్డుల ప్రక్షాళన కొంతమంది రెవెన్యూ సిబ్బంది, బ్రోకర్ల కారణంగా అభాసుపాలవుతోందని, వీరిపై ఉన్నత స్థాయి అధికారులు నిఘా పెట్టి, అక్రమాలు జరుగకుండా చూడాలని భూ బాధితులు కోరుతున్నారు.

కామారెడ్డి జిల్లాలో వివాదాలున్న భూములే ఎక్కువ

కామారెడ్డి జిల్లాలో 5.6 లక్షల ఎకరాల భూమి పలు వివాదాల్లో ఉంది. జిల్లావ్యాప్తంగా 8,00,522 సర్వే నెంబర్లుండగా, ఇందులో 8,45,772.5 ఎకరాల భూ విస్తీర్ణం ఉంది. ఇందులో 8,06,581 సర్వే నెంబర్లను రెవెన్యూ బృందాలు పరిశీలించాయి. ఈ సర్వే నెంబర్లలో 8,62,019.6 ఎకరాల భూములను పరిశీలించారు. ఇందులో 3,70,721 సర్వే నెంబర్లలోని 3,55,340.5 ఎకరాల భూమి వివాదాలు లేకుండా ఉన్నట్లు సర్వేలో గుర్తించారు. 4,35,860 సర్వే నెంబర్లలోని 5,06,679.1 ఎకరాల భూమి పలు వివాదాల్లో ఉన్నట్లు రెవెన్యూ బృందాలు గుర్తించాయి. ఇలా వివాదాల్లో ఉన్న భూములను సరిచేసేందుకు అధికారులు నిమగ్నమయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన భూ రికార్డుల ప్రక్షాళన సర్వేతో జిల్లాలో ప్రభుత్వ, అసైన్డ్, దేవాదాయ, వక్ఫ్, అటవీశాఖ భూములను గుర్తించారు. జిల్లావ్యాప్తంగా 9,03,172.50 ఎకరాల భూవిస్తీర్ణం ఉండగా, ఇందులో 3,33,905 ఎకరాల ప్రభుత్వ భూములున్నట్లు అధికారుల లెక్కలో తేలింది. ఇందులో 1,57,122 ఎకరాల అటవీశాఖ భూములు, 1,090 ఎకరాల వక్ఫ్ భూములు, 1,823.17 ఎకరాల దేవాదాయ భూములు ఉన్నట్లు తేలింది. 10,800 ఎకరాల వరకు ప్రభుత్వ, అసైన్డ్ భూములు కబ్జాకు గురైనట్లు సర్వే ద్వారా లెక్కగట్టారు. ఇందులో అసైన్డ్ భూములు 10,482.14 ఎకరాలు, 299.26 ఎకరాల వక్ఫ్ భూములు కబ్జాకు గురైనట్లు సర్వే ద్వారా రెవెన్యూ అధికారులు గుర్తించారు.

కాసులు కురిపిస్తున్న రికార్డుల ప్రక్షాళన

భూ రికార్డుల ప్రక్షాళన జిల్లాలోని కొంత మంది రెవెన్యూ అధికారులు, సిబ్బంది, బ్రోకర్లకు కాసులు కురిపిస్తుంది. ఎన్నో సంవత్సరాలుగా వివాదాల్లో ఉన్న భూములను పట్టాదారులుగా మార్చేందుకు, భూ విస్తీర్ణాన్ని రికార్డుల్లో చేర్చేందుకు జిల్లాలోని కొన్ని మండలాలు, గ్రామస్థాయి సిబ్బంది డబ్బులు వసూలు చేస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి. కొన్ని మండలాల్లో కొందరు ఇదే పనిలో మునిగిపోయారు. కార్యాలయాల చుట్టూ తిరిగేవారు భూ సమస్యలపై దరఖాస్తులు అందించిన సామాన్య రైతులను మభ్యపెట్టి దందా సాగిస్తున్నట్లు తెలుస్తుంది. వీలును బట్టి భూములు, రికార్డులను సరిచేస్తామని బాధితుల నుంచి వేలు, లక్షల రూపాయలు వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. పట్టణ శివారులోని గ్రామాల్లో మరింత ఎక్కువగా డబ్బులు వసూలు చేస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి. అడిగినంత ఇవ్వకుంటే భూ రికార్డులను వివాదాల జాబితాలో చేరుస్తామంటూ బెదిరిస్తున్నారని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

రెవెన్యూ సిబ్బందిదే ఆధిపత్యం

భూరికార్డుల ప్రక్షాళన కార్యక్రమంలో స్థానికంగా పనిచేసే రెవెన్యూ అధికారులు ఉండడంతో వారి ఆధిపత్యమే కొన్నిచోట్ల కనిపిస్తుంది. గతంలో జరిగిన తప్పిదాల గుర్తింపు సహా ఇతర విషయాల్లో వారికి ఇట్టే తెలిసే అవకాశం ఉండడంతో అనేక విధాలుగా ప్రయోజనాలు పొందుతున్నారనే విమర్శలు గ్రామస్థుల నుంచి వస్తున్నాయి. సమస్యల పరిష్కారానికి చొరవ చూపే వెసులుబాటుతోపాటు కొన్ని పనులు పరిష్కారం విషయంలో కొర్రీలు పెట్టడంలో సిబ్బంది తమ ప్రతాపాన్ని ప్రదర్శిస్తున్నారు. కొన్నిచోట్ల బ్రోకర్లతో పనులు సులువుగా చేసుకుంటున్నారు. ఆన్‌లైన్‌లో పేర్ల మార్పిడి విషయాల్లోనూ లోలోపల వ్యవహారాలను నడిపించిన సందర్భాలు జిల్లాలో కొన్ని మండలాల పరిధిలో కనిపిస్తున్నాయి. కొందరి నిర్వాకం కారణంగా అంకితభావం, పారదర్శకంగా భూ రికార్డుల ప్రక్షాళన జరుపుతున్న కొందరు రెవెన్యూ అధికారులు, సిబ్బందికి ఇబ్బందులు కలుగుతున్నట్లు తెలుస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న మంచి కార్యక్రమానికి కొంతమంది రెవెన్యూ సిబ్బంది అభాసుపాలవుతున్న విషయంలో ఉన్నతాధికారుల పర్యవేక్షణ పెరగాల్సిన అవసరం ఎంతైనావుంది.

జ్ఞాపకాల గని.. డైరీ



జీవితాన్ని అక్షరాల్లో పొదిగితే అది డైరీ అవుతుంది. డైరీ జ్ఞాపకాల గని. ఇతరులతో చెప్పుకోలేని ఎన్నో విషయాలను పంచుకునేందుకు డైరీని మించిన నేస్తం లేదు. దైనందిన జీవితంలో ఎదురయ్యే కష్టాలు, నష్టాలు, విజయాలు, సంతోషాలు, ఆత్మసంఘర్షణను డైరీలో అక్షరబద్ధం చేస్తే, తిరిగి కదిలించినప్పుడు కలిగే ఉద్వేగం మాటల్లో వర్ణించలేనిది. జనవరి 1న డైరీ రాయడం ప్రారంభించి, రాస్తూ రాస్తూ పోతే డిసెంబర్ నాటికి నిన్ను నీకు చూపే అచ్చమైన దర్పణమే దైనందిని.

\- నిజామాబాద్

● స్వీయదర్శినికి శ్రీకారం చుట్టండి మరి

డైరీ ఎందుకు రాయాలి?

'ఆ.. ఏముంటదిలే మన గురించి మనం రాసుకోవడానికి..' అని కొందరు డైరీ రాయడాన్ని తేలిగ్గా తీసిపారేస్తారు. కానీ డైరీ రాయడం వల్ల చాలా ప్రయోజనాలున్నాయి. మచ్చుకు కొన్ని..

- గతేడాది రాసిన డైరీని ఒక్కసారి చదువుకుంటే, మనం చేయాలనుకొని చేయలేని పనులు, చేరుకోవాలని చేరలేని లక్ష్యాలు మనకు తెలిసిపోతాయి. అందుకు కారణాలను సమీక్షించుకొని కొత్త ఉత్సాహంతో లక్ష్యసాధనకు కృషి చేయవచ్చు. వీటితో పాటు మనం సాధించిన విజయాలు, చేరుకున్న గమ్యాలను, ఆయా తేదీల వారీగా చూసుకుంటూ ఆనందాన్ని రెట్టింపుచేసుకోవచ్చు.
- విషాద ఘటనలు, గుండెను పిండేసే బాధ, ఎవరితో చెప్పుకొన్నా తీరని ఆవేదనను డైరీ దొంతరల్లో దాచుకోవచ్చు.
- ఇంటర్‌నెట్, అత్యాధునిక ఫోన్లు అందుబాటులోకి వచ్చాక ఉత్తరాలు రాయడం పూర్తిగా తగ్గిపోయింది. ఎస్ఎంఎస్‌లు, ఈమెయిల్, వాట్సాప్‌ల హవా కొనసాగుతున్నది. ఈ నేపథ్యంలో మన అనుభవాలను, భావాలను రాతలో వ్యక్తం చేయలేని పరిస్థితి ఏర్పడింది. డైరీ రాయడం వల్ల ఆ కొరత తీరుతుంది. మీలో రాయగలిగే సామర్థ్యం పెరుగుతుంది. పద సంపద వృద్ధి చెందుతుంది.

డైరీ ఎలా రాయాలి..? ఏం రాయాలి...

డైరీ రాసేందుకు ఎలాంటి నిబంధనలు లేవు. అందరూ రాయవచ్చు. కానీ చాలా మందికి ఏం రాయలో తెలియక, ప్రారంభించిన వారం పది రోజులకే ఆపేస్తుంటారు. ఆ తర్వాత ఏ చిత్తు రాతలకో, చిన్న పిల్లల ఆటలకో అంకితమిస్తుంటారు. ఆపైన పాత పేపర్లు, పుస్తకాలతో పాటు ఆవి కిలోల్లెక్కన దుకాణలకు చేరుతూ ఉంటాయి. డైరీ రాసేందుకు బద్ధకం ప్రధాన శత్రువు. ముందు దానిని జయించాలి. రోజూ రాస్తూ పోతే పట్టు దొరుకుతుంది. కొద్దిరోజుల్లోనే ఒక కవితాత్మక ధార అలవడుతుంది. అది ఎడతెగకుండా సాగిపోతుంది. అంతవరదాకా ఓపిగ్గా రాయడమే మనం చేయాల్సిన పని. డైరీ నిర్వహణ కోసం ప్రత్యేకించి ఒక పెన్నును ఎన్నుకుంటే రాసేందుకు ఆసక్తి పుడుతుంది. ఆది మనకు ఆప్తులు ఎవరైనా బహుమతిగా ఇచ్చింది కావచ్చు. ఒక ప్రత్యేక సందర్భంలో కొనుగోలు చేసినదైనా కావచ్చు.

విద్యార్థులు..

తమకు ఇష్టమైన స్నేహితులు గురించి, స్ఫూర్తినిచ్చిన ఉపాధ్యాయుల గురించి రాసుకోవచ్చు. పాఠశాలలో జరిగిన సరదా సంఘటనలను నమోదు చేయవచ్చు. గత సంవత్సరం విఫలమైన అంశాలను సమీక్షించుకోవచ్చు. ఈ ఏడాది లక్ష్యాలను నిర్దేంచుకోవచ్చు. పాఠశాలలో జరిగే సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటల పోటీల్లో తాము పాలుపంచుకున్న విషయాలను అక్షరబద్ధం చేయవచ్చు. సెలవుల్లో తాము వెళ్లి న అమ్మమ్మ, నానమ్మ ఊర్లు, అక్కడి ప్రజలు, వారి జీవనవిధానం, ఇతరత్రా పరిస్థితులు, పెద్దలతో తమ అనుబంధం, గడిపిన ఆత్మీయక్షణాల గురించి రాయవచ్చు. అమ్మానాన్నలతో కలిసి వెళ్లిన విహారయాత్రల విశేషాలను వర్ణించవచ్చు. అందుకు సంబంధించిన చక్కని ఫొటోలను కూడా డైరీలో అతికించవచ్చు.

యువతీ యువకులు...

యువతీ యువకులు ప్రధానంగా గతేడాది తాము సాధించిన లక్ష్యాలను, సాకారమైన కలలను డైరీలో రాసుకోవచ్చు. ఈ ఏడాది లక్ష్యాలను, వాటి సాధనకు చేయాల్సిన కృషిని నిర్దేశించుకోవచ్చు. ఆత్మీయులు, ప్రాణ స్నేహితులు, వారితో ఆత్మీయ క్షణాలు, అనుభవాలను తేదీల వారీగా అక్షరబద్ధం చేయవచ్చు.

చిన్నారుల కోసం..

చిన్నారుల కోసం ప్రత్యేకంగా ఓడైరీ రాయవచ్చు. బాబు గానీ పాపగానీ పుట్టగానే రాయడం ప్రారంభించాలి. వారి చేష్టలన్నీ పొందుపరచాలి. పిల్లలు బోర్లాపడిన రోజు, స్వతహాగా లేచినిలబడిన రోజు, తొలిఅడుగు వేసిన రోజు, మొదట పలికిన పలుకు, బడికి వెళ్లిన తొలి రోజు, ముద్దుమాటలు, సరదా పనులు ఇలా అన్నిటింని డైరీలో పొందుపరచవచ్చు. చిన్నారుల అరచేతులకు, పాదాలకు రంగు వేసి వాటి ముద్రలను డైరీలో వేయిస్తే కలకాలం తీపి గుర్తుగా నిలిచిపోతుంది. ఏటా ఇలా డైరీ రాసి మీ అమ్మాయి, అబ్బాయి పెద్దాయ్యాక వారికి రాయడం చదవడం వచ్చాక ఏదో ఒక సందర్భంలో బహుమతిగా అందించవచ్చు. అంతకు మించిన గొప్ప బహుమతి వేరే ఉండదంటే అతిశయోక్తి కాదు.



ఇలా ప్రారంభించండి...

- మీ దగ్గర్లోని స్టేషనరీ షాపునకు వెళ్లి మీకు నచ్చిన, కావాల్సిన సైజులో ఉన్న డైరీని కొనుక్కోండి అది మీకు ఇష్టమైన రంగులో ఉండేట్టు చూసుకోండి. ఎక్కువ కాలం మన్నికగా ఉండే దాన్ని ఎంచుకోండి. ఆ డైరీ మీ వ్యక్తిత్వాన్ని ప్రతిబింబించేలా ఉండాలి.
- డైరీ కొన్నాక మీకు నచ్చినట్లుగా అలంకరించుకోండి.
- మొదటి పేజీలో మీ గురించి రాసుకోండి, మీ పేరు, వయస్సు, హాబీలు, వృత్తి, స్నేహితులు, పెంపుడు జంతువులు.. లాంటి వివరాలను పొందుపరచండి.
- డైరీని మీకు నచ్చిన, మీకు ఇష్టమైన రాతతో రాసుకోండి. రెస్టారెంట్‌లో చేసిన భోజనం బిల్స్, రైలులో ప్రయాణించిన టికెట్ ఫొటోలను డైరీలో అతికించుకోండి.
- రోజూ మీరు ఎక్కడ ఉన్నారు? మీతో ఎవరు ఉన్నారు? ఏ సమయంలో ఏం చేస్తున్నారు? లాంటి వివరాలనూ రాసుకోవచ్చు.
- డైరీ రాశాక దానిని ఎవరూ గుర్తించని స్థలంలో దాచుకోండి. పెద్ద పుస్తకంలో గానీ లేదా పాత దుస్తుల్లోగానీ దాచుకుంటే మిగతావారు చూసే వీలుండదు.

ఎన్నో రకాలు...


డైరీలో చాలా రకాలు ఉన్నాయి. ఎక్స్‌క్యూటివ్ డైరీలు, డే టూ డే ఈవెంట్స్ డైరీలు, మినట్ టూ మినట్ డైరీలు, డిపార్ట్‌మెంటల్ డైరీలు ఇలా మన అవసరాలకు, వృత్తులకు అనుగుణంగా మార్కెట్లో లభిస్తున్నాయి. ఉద్యోగ, వ్యాపార అవసరాల కోసం రాసే డైరీలు ప్రత్యేకంగా ఉండాలి. వ్యక్తిగత విషయాలను వేరే డైరీలో రాసుకుంటే బాగుంటుంది.

మనసున మనసై..

ఎవరికి వారు డైరీ రాసుకోవడం సాధారణమే. కానీ తన భార్య లేదా భర్తతో కలిసి ఉమ్మడిగా ఒక డైరీని రాయడం కొత్త ట్రెండ్. ఉదయం నుంచి ఎవరి పనుల్లో వారు బిజీగా ఉన్న దంపతులు, నిద్రించడానికి ముందు ఆ రోజు జరిగిన ప్రధాన ఘటనలను, అనుభూతులను డైరీలో రాసుకుంటారు. దీని వల్ల దంపతుల మధ్య అనుబంధం పటిష్ఠమవుతుందని మానసిక శాస్త్రవేత్తలు చెబుతున్నారు.

మీరే తయారు చేసుకోవచ్చు..

డైరీని మీ అభిరుచికి అనుగుణంగా మీరే తయారు చేసుకోవచ్చు. 365 తెల్ల పేజీలు రాసుకోవాలనుకుంటే అందులో సగం కొనుగోలు చేసుకోవాలి. వాటిని కోరుకున్న సైజుల్లో కత్తిరించుకోవాలి. వాటిని మీకు నచ్చినట్టుగా మీ సృజనాత్మకతను జోడించి డిజైన్ చేసుకొని ముచ్చటగా బైండింగ్ చేయించుకుంటే సరిపోతుంది. ముందు వైపు ఓ ఐదు పేజీల్లో మీ చిరునామా మీకు నచ్చిన కొటేషన్స్, మీ కుటుంబ సభ్యుల, బంధువుల స్నేహితుల ఫోటోలను అతికించుకోవచ్చు. వాటికి కిందే వారి పుట్టిన రోజులు, వివాహ వార్షికోత్సవాలు, తదితర వివరాలను నమోదు చేసుకోవచ్చు. చివరన మరో ఐదు పేజీలను అదనపు సమాచారం, ఫోన్ నెంబర్లు రాసుకునేందుకు వినియోగించవచ్చు. మిగిలిన పేజీలను నెల, తేదీ, వారాల వారీగా విభజించుకోవాలి. ప్రతి పేజీలో తేదీ, వారం, నెల రాసుకొని మీకు నచ్చనట్లుగా పూలు, తీగలు తదితర బొమ్మలను వేసుకుంటే మీకోసం తయారు చేసుకున్న ముచ్చటైన డైరీ సిద్ధమవుతుంది.



'ఏ' గ్రేడ్ వచ్చినా.. అంతే!

- నిజామాబాద్ రైల్వేస్టేషన్‌లో కరువైన సౌకర్యాలు
- మూసి ఉంచిన రెండో బుకింగ్ కౌంటర్
- ఇంకా కొనసాగుతున్న మొదటి ప్లాట్‌ఫాం విస్తరణ పనులు
- ఇబ్బందుల్లో ప్రయాణికులు



నిజామాబాద్ రైల్వేస్టేషన్ ఇదే.



మూసి ఉంచిన టికెట్ బుకింగ్ కౌంటర్


ఇందూరు, జనవరి3: నిజామాబాద్ రైల్వేస్టేషన్ అసౌకర్యాలకు నిలయంగా మారింది. ఏగ్రేడ్ రైల్వేస్టేషన్‌గా మారినా.. రైళ్ల రాకపోకలు అధికంగా ఉన్నప్పటికీ వసతులు లేక ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు. ప్రతినిత్యం 8వేల మంది ప్రయాణికులు తమ గమ్యస్థానాలకు వివిధ ఎక్స్‌ప్రెస్, ప్యాసింజర్ రైళ్లలో ప్రయాణం సాగిస్తున్నారు. సుమారు రూ. 4లక్షల ఆదాయం ప్రయాణికుల టికెట్ కొనుగోలు ద్వారా సమకూరుతుంది. సుమారు 32 జతల ఎక్స్‌ప్రెస్, ప్యాసింజర్ రైళ్లు ప్రధాన రైల్వేస్టేషన్ గుండా వివిధ ప్రాంతాలకు నడుపుతున్నారు. బ్రాడ్‌గేజ్‌గా 2004లో మార్పు చెందినప్పుడు ఏర్పాటు చేసిన సౌకర్యాలు మాత్రమే ఉన్నాయి. దీంతో ప్రయాణికుల రద్దీ పెరిగిన వసతులు మాత్రం సమకూర్చడంలో రైల్వేశాఖ పట్టింపులేని ధోరణిలో ఉందని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. ఎక్స్‌ప్రెస్ రైళ్లు మొదటి ప్లాట్‌ఫాంపై నిలువకపోవడంతో సుదూర ప్రయాణికులు చేసేవారు రెండో ప్లాట్‌ఫాం, మూడో ప్లాట్‌ఫాంపై నిలుపుతున్న రైలు వద్దకు చేరుకోవడానికి నానా ఇబ్బందులు పడుతున్నారు. ఇటీవల ప్రారంభించిన రాయలసీమ ఎక్స్‌ప్రెస్, తిరుపతి వరకు నడుస్తుంది. దీనిని జిల్లా వాసులు పూర్తిస్థాయిలో వినియోగించుకుంటున్నారు. రోజు రోజుకు ఈ రైలు ద్వారా తిరుపతి వెళ్లే ప్రయాణికుల సంఖ్య పెరుగుతోంది. కాగా ప్లాట్‌ఫాంల కొరతతో మూడో ప్లాట్‌ఫాంపై నిలుపుతున్నారు. దీంతో ప్రయాణికులు నానా తంటాలు పడుతున్నా రైల్వే అధికారులు మాత్రం ప్లాట్‌ఫాంల కొరతలో తిరుపతి రైలును మూడవ ప్లాట్‌ఫాంపైనే నిలపాల్సి వస్తుందంటున్నారు. మొదటి ప్లాట్‌ఫాం సైజు చిన్నదిగా ఉండడం, ఎక్స్‌ప్రెస్ రైలుకు 18బోగీలు ఉండడంతో మొదటి ప్లాట్‌ఫాంపై నిలుపడం సాధ్యం కావడం లేదు.

కొనసాగుతున్న మొదటి ప్లాట్‌ఫాం విస్తరణ

ఇటీవల నిధులు మంజూరు కావడంతో మొదటి ప్లాట్‌ఫాం విస్తరణ పనులు నెలరోజుల క్రితం ప్రారంభించారు. సుమారు 20లక్షల రూపాయలతో రెండు వైపులా ఎక్స్‌ప్రెస్ రైళ్లు నిలిపేవిధంగా పనులు చేపడుతున్నారు. అయినప్పటికీ రైళ్ల సంఖ్య పెరిగిపోతున్న తరుణంలో ఫిట్‌లైన్ ఏర్పాటు చేయాలనే డిమాండ్ ఉంది.

మూసి ఉంటున్న టిక్కెట్ కౌంటర్..

రైల్వేస్టేషన్ రెండో ద్వారం వైపు ఏర్పాటు చేసిన టికెట్ బుకింగ్ కౌంటర్‌ను నిరంతరం మూసి ఉంచుతున్నారు. అసలు గేటు ఉన్న విషయం ప్రయాణికులకు తెలియకపోవడంతో దీనిని ఉపయోగించుకోవడం లేదు. నిరాధారణకు గురవుతున్న రైల్వే టిక్కెట్ బుకింగ్ కౌంటర్‌లో ప్రతీరోజు 20 టిక్కెట్‌లు సైతం అమ్మకాలు జరగడం లేదని సిబ్బంది కొరత కారణంగా మూసి ఉంచుతున్నామని అధికారులు చెపుతున్నారు.



స్టేషన్‌లో ఆగిన రైళ్లు



కొనసాగుతున్న మొదటి ప్లాట్‌ఫాం విస్తరణ పనులు



రుద్రూరులోని వరి, చెరకు పరిశోధన కేంద్రం ఇదే..

ఆహార విజ్ఞాన శాస్త్ర కళాశాల



కృషి వలుల.. వ్యవసాయ విజ్ఞాన కేంద్రం

- రైతులకు శిక్షణ ఇస్తున్న రుద్రూరు వ్యవసాయ పరిశోధన క్షేత్ర శాస్త్రవేత్తలు

రుద్రూరు, జనవరి 3: రైతులకు విజ్ఞాన కేంద్రంగా నిజామాబాద్ జిల్లా రుద్రూరు మండల కేంద్రంలోని కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రీయ పద్ధతిలో పంటలను ఎలా పండించాలో రైతులకు శిక్షణ ఇచ్చి మెట్ట సేద్యం అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తున్నారు. ఈ వ్యవసాయ పరిశోధన కేంద్రంలో కృషి విజ్ఞాన కేంద్రాన్ని 2004లో ప్రారంభించారు.

అందిస్తున్న సేవలు..

- రైతుల పొలాలను క్షేత్ర స్థాయిలో పరిశీలించి రైతులకు సాగులో మెళకువలు, సలహాలు అందించడం
- వరి, పత్తి, నూనె గింజలు, పప్పు దినుసులు పైర్లకు సోకే చీడ పీడల నివారణకు తగు సలహాలు అందించడం.

ముఖ్య ఉద్దేశ్యం

- క్షేత్ర స్థాయి ప్రయోగాలు, ప్రథమ శ్రేణి ప్రదర్శనలు, శిక్షణ కార్యక్రమాలు, ఇతర విస్తరణ కార్యక్రమాల ద్వారా సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతులకు అందిస్తున్నారు.
- రైతులకు, మహిళ రైతులకు, గ్రామీణ యువతకు, క్షేత్రస్థాయి విస్తీర్ణ అధికారులకు నైపుణ్యాన్ని పెంచే శిక్షణ కార్యక్రమాల ద్వారా వ్యవసాయ సాంకేతి పరిజ్ఞానం అందిస్తున్నారు.
- రైతులకు లాభదాయకంగా, పరిసర ప్రాంతాలను పరిరక్షించే విధంగా వ్యవసాయ సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతులకు అందిస్తున్నారు.
- ప్రజల భాగస్వామ్యం, ప్రయివేటు భాగస్వామ్యం, స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యంతో కార్యక్రమాలు

యాంత్రికీకరణ ద్వారా..

చిన్న, సన్నకారు రైతుల వ్యవసాయానికి చిన్న ట్రాక్టర్లతో పాటు పంటపొలాల్లో విత్తుకునే యంత్రాలు, బూమ్ స్ప్రెయర్, కల్టివేటర్, రోటోవేటర్, గడ్డి చుట్టే యంత్రం మొదలైన యాంత్రికరణ కృషి విజ్ఞాన కేంద్రం వారు ప్రదర్శన రూపంలో ప్రదర్శించి వాటిని ఎలా ఉపయోగించాలని అవగాహన కల్పించి ఆసక్తి ఉన్న రైతుల పంట పొలాల్లో వాడుకోవడానికి అందిస్తున్నారు.

ఉత్తమ విస్తీర్ణ సంస్థగా గుర్తింపు

గ్రామీణ ప్రాంత రైతులకు రుద్రూరు వరి పరిశోధన కేంద్ర ఆవరణలో కృషి విజ్ఞాన కేంద్రం ద్వారా కిషన్ మేళాలు, రైతు సదస్సులు, రైతుల, శాస్త్రవేత్తల చర్చగోష్టి, పలు విస్తరణ కార్యక్రమాలు చేపట్టి 2017 సెప్టెంబరు 3న ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం మూడో సంవత్సర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రుద్రూరు కృషి విజ్ఞాన కేంద్రానికి ఉత్తమ విస్తీర్ణ సంస్థగా గుర్తింపు వచ్చింది.

విద్యార్థుల భవితకు వేదిక..

వ్యవసాయ పరిశోధన కేంద్రంలో 2005లో వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలను ప్రారంభించారు. ఇందులో రెండేండ్ల వ్యవసాయ డిప్లొమా కోర్సు ఉంటుంది, కళాశాలలో ప్రవేశానికి ఎస్సెస్సీ మెరిట్ మార్కుల ఆధారంగా కౌన్సిలింగ్ నిర్వహించి ఎంపిక చేస్తారు.

ఆహారశాస్త్ర సాంకేతిక విజ్ఞాన కళాశాల

రుద్రూరు మండల కేంద్రంలోని గల వరి, చెరకు పరిశోధన కేంద్రంలో 2015లో ఆహార శాస్త్ర సాంకేతిక విజ్ఞాన కళాశాలను ఏర్పాటు చేశారు. ఈ కోర్సును చదివేందుకు విద్యార్థులు ఆసక్తి కనబరుస్తున్నారు. కళాశాలలో ప్రవేశానికి ఎంసెట్ ర్యాంకు ఆధారంగా సీట్లను భర్తీ చేయడం జరుగుతుంది.

రైతులకు ఎల్లవేళల అందుబాటులో ఉంటాం..

కె. పవన్‌చంద్రరెడ్డి, పరిశోధన కేంద్రం సీనియర్ శాస్త్రవేత్త

పరిశోధన కేంద్రంలో పనిచేస్తున్న శాస్త్రవేత్తలు ఎల్లవేళల రైతులకు అందుబాటులో ఉంటున్నాం. పరిసర ప్రాంతాల రైతులు సాగుచేసే పంటపొలాల్లో ఏ కాలంలో ఏ పంటను విత్తుకుంటే ప్రయోజనాలు కలుగుతాయో వాటిపై అవగాహన ఎప్పటికప్పుడు కల్పిస్తున్నాం. రసాయన ఎరువుల వాడకం తగ్గించి సేంద్రియ ఎరువులను వాడాలని, మూడు సంవత్సరాలకోసారి భూ పరీక్షలు నిర్వహించే విధంగా రైతులకు అవగాహన కల్పిస్తున్నాం.

'బొమ్మ' పలుకు



ట్రాక్టర్ దున్నుతుండగా భూమిలోనుంచి వచ్చిన కీటకాలను తింటున్న పక్షులు

ఏరువాక నడిచే.. పక్షులకు ఆహారం అందించే!

ఏరువాక సాగడంతో పశుపక్షాదులకు ఆహారం విరివిగా లభిస్తుంది. కామారెడ్డి జిల్లాలో రబీ సీజన్ పనులు ప్రారంభం కావడంతో రైతులు ఏరువాకలు సాగించడంతో మట్టిలోని చిన్న చిన్న కీటకాలు బయటకు రావడంతో కొంగలు వచ్చి వాటిని తింటున్న దృశ్యాలను ఆంధ్రజ్యోతి క్లిక్ మనిపించింది.

\- ఫొటో గ్రాఫర్, కామారెడ్డి జిల్లా

MASS.. CLASS.. ALL CENTRES BLOCKBUSTER HIT... విజయవంతమైన 3వ వారం



సుదర్శన్ 35 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
11.00,2.15,5.45,9.15
Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

SVC మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.00,2.00,6.00,9.00 | SVC ఈశ్వర్ - అత్తాపూర్ 11.00,2.00,6.00,9.00 | SVC సంగీత్ - ఆర్.సి.పురం 11.00,2.00,6.00,9.00

PRASADS 10.00,12.45,3.30,4.45,8.30,11.00
PVR INORBIT MALL 10.00,1.05,4.10,7.15,10.20
PVR RK COMPLEX బంజారాహిల్స్ 10.15,7.45,11.00
PVR CENTRAL MALL 10.05,1.25,4.20,7.55,10.50
PVR FROUM MALL 10.05,11.05,1.10,4.50,7.55,10.30,11.00
INOX 9.30,12.15,4.30,7.30,10.30

INOX 10.00,1.40,4.15,7.20,10.40
AMEERPET 11.30,1.30,7.45,10.45
SHAMEERPET 10.00,4.15,7.30,10.30
Cine Planet 10.30,1.20,4.20,7.20,10.10
Cinépolis 10.15,1.50,4.30,7.10,10.45
Cinépolis 9.45,1.10,3.55,7.55,10.15

Cinépolis ATTAPUR 10.20,1.20,4.10,7.50,10.00
TIVOLI సికింద్రాబాద్ 1.50,7.50,10.40
దిల్‌సుఖ్‌నగర్- 1.30,4.30,7.30,11.00
ఎ/సి - 11.00,6.00,9.15
ASIAN 10.30,1.40,4.20,7.30,10.20
ASIAN కూకట్‌పల్లి - 10.30,4.30,7.20,10.20

మూసాపేట - 11.30,2.30,6.30,9.30
ASIAN 10.45,1.40,4.20,7.35,10.10
ASIAN RADHIKA 10.45,1.40,7.35,10.15
ASIAN SHIVA GANGA ఎ/సి - 11.15,2.00,6.00
Cinetown సినీటౌన్ - 11.00,6.00,9.15

MULTIPLEX 11.00,1.45,4.45,7.45,10.45
ASIAN SHAH SHAHENSHAH చింతల్ - 2.15,9.15
ASIAN శ్రీదేమి మాల్ - హన్మకొండ
GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
ఎస్2 సినిమాస్ - వరంగల్

మంజు ఎ/సి - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00
విశ్వనాథ్ ఎ/సి - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45
భ్రమరాంబ - కూకట్‌పల్లి 11.00,2.00,6.00,9.00
మెగా - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00
శ్రీరాములు - మూసాపేట్ 11.30,2.30,6.30,9.30
శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి 11.00,2.00,6.00,9.00
పద్మావతి - కాచిగూడ 11.00,2.00,6.00,9.00
SVR శివశక్తి - కాప్రా 11.00,2.00,6.00,9.00
భుజంగ - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
గోకుల్ - ఎర్రగడ్డ 11.15,2.15,6.15,9.15
శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00
శ్రీలత - ఆర్.సి.పురం 11.00,2.00,6.00,9.00

శ్రీకృష్ణ - ఉప్పల్ 11.15,2.15,6.15,9.15
శ్రీలక్ష్మి కళామందిర్ - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 11.00,2.00,6.00,9.00
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.15,2.15,6.15,9.15
సుష్మ - వనస్థలిపురం 11.00,2.00,6.00,9.00
గెలాక్సి - టోలిచౌకి 11.00,2.00,6.00,9.00
సాయిరంగ - మియాపూర్ 11.00,2.00,6.00,9.00
BR హైటెక్ - మాదాపూర్ 11.00,2.00,6.00,9.00
SVసినీపార్క్ - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00
స్వప్న కాంప్లెక్స్ ఎ/సి - కాటేదాన్ 11.15,2.15,9.00
సంతోష్ - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00

జగదాంబ - ఘట్‌కేసర్ 11.00,2.00,6.00,9.00
గణేష్ - శంషాబాద్ 11.15,2.15,6.15,9.15
వెంకటేశ్వర - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00
వైజయంతి - నాచారం 11.00,2.00,6.00,9.00
కృష్ణ సినిమా - నాగారం 11.00,2.00,6.00,9.00
శివరంజిని - ఇస్నాపూర్ 11.00,2.00,6.00,9.00
జ్యోతి - ఐడిఎ బొల్లారం 11.00,2.00,6.00,9.00
కృష్ణ సినిమా - అలియాబాద్ 11.00,2.00,6.00,9.00

రేపటి నుండి
సూపర్ - బాలాపూర్
కళ్యాణి మూవీమ్యాక్స్ - బోయిన్‌పల్లి

విమల్ 70 - బాలానగర్
శ్రీదేవి 70 - చిలకలగూడ
అంబ - మెహిదీపట్నం

SVC ప్రతిమ ఎ/సి - కరీంనగర్ | SVC దేవి ఎ/సి - జనగాం | SVC రామకృష్ణ - షాద్‌నగర్ | SVC నటరాజ్ - నల్గొండ

వరంగల్
రాధిక ఎ/సి - వరంగల్
అశోక - హన్మకొండ
సన్ సినిమా - కమలాపురం
ప్రారంభ చిత్రం
లక్ష్మి - మహబూబాబాద్
భవాని - ఖాజిపేట్
జయశ్రీ - నర్సంపేట్
ఊర్వశి - భూపాల్‌పల్లి
జయ డీలక్స్ - పరకాల
రామకృష్ణ - తొర్రూర్
లక్ష్మి - మర్రిపెడ
శ్రీలక్ష్మి - డోర్నకల్
మహాలక్ష్మి - స్టేషన్‌ఘన్‌పూర్
తిరుమల - ములుగు
బాలాజీ - చేర్యాల
వెంకటేశ్వర - ఏటూరునాగారం
సూర్య కెఎం - నెక్కొండ
తిరుమల - పాలకుర్తి
మోహన్ - కేసముద్రం
నారాయణ - హసన్‌పర్తి
లక్ష్మీశ్రీనివాస - ములుగుఘన్‌పూర్

ఖమ్మం
వినోద - ఖమ్మం
దుర్గా - కొత్తగూడెం
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం
సాయి బాలాజీ - సత్తుపల్లి
వెంకటేశ్వర - పాల్వంచ
సీతారామా - మణుగూరు
కళాంజలి - ఇల్లందు
శాంతి - మధిర
సాయిసుమన్ - అశ్వారావుపేట
రఘు పిక్చర్‌ప్యాలెస్ - చర్ల
వాసవి - వైరా
సాయిబాలాజి - నేలకొండపల్లి
శివం ఎ/సి - సారపాక
శ్రీదుర్గ ఎ/సి - బోనకల్
జగదాంబ - వెంకటాపురం

కరీంనగర్
తిరందాజ్ - కరీంనగర్
న్యూఅశోక - గోదావరిఖని
బాలాజీ - జగిత్యాల
విమల్ - సిరిసిల్లా
శ్రీనివాస - పెద్దపల్లి
లక్ష్మి - మెట్‌పల్లి
లక్ష్మి ఎ/సి - కోరుట్ల
అన్నపూర్ణ - హుజూరాబాద్
మురళి డీలక్స్ - జమ్మికుంట
శ్రీరాజ రాజేశ్వర - వేములవాడ
మహేశ్వరి - రాయకల్
శారదా పిక్చర్ ప్యాలెస్ - కమలాపూర్
అన్నపూర్ణ - ముల్కనూర్
వెంకటేశ్వర - హుస్నాబాద్
శ్రీనివాస - చొప్పదండి
వెంకటేశ్వర - కమాన్‌పూర్

నిజామాబాద్
విజయ - నిజామాబాద్
ప్రియా - కామారెడ్డి
వెంకటేశ్వర - బోధన్
మహేశ్వరి - బాన్సువాడ
వెంకటేశ్వర - ఆర్మూర్
వెంకటేశ్వర - పిట్లం
లక్ష్మి ఎ/సి - ఎల్లారెడ్డి
వెంకటేశ్వర - దర్పల్లి
సుదర్శన్ - భీంగల్
కృష్ణ ఎ/సి - నందిపేట
మహేశ్వరి - బాన్సువాడ
పరమేశ్వర - బిచ్‌కుంద

మహబూబ్‌నగర్
తిరుమల - మహబూబ్‌నగర్
శ్రీనివాస - వనపర్తి
శ్రీనివాస - గద్వాల్
బాబా - నారాయణ్‌పేట్
శ్రీనివాస ఎ/సి - జడ్చర్ల
శ్రీసాయిరాం - అచ్చంపేట్
రవి - నాగర్‌కర్నూల్
పరమేశ్వరి - కొత్తకోట
నేషనల్ - కల్వకుర్తి
శివసాయి - ఐజా
వెంకటేశ్వర - కొల్లాపూర్
వెంకటరమణ - మక్తాల్
లక్ష్మి ఎ/సి - కోస్గి
హైటెక్ ఎ/సి - ఆత్మకూర్
రాఘవేంద్ర - దేవరకద్ర
వెంకటేశ్వర - పెబ్బేరు

నల్గొండ
వెంకటేశ్వర - మిర్యాలగూడ
2K Projectionతో ప్రారంభం
కిషోర్ - సూర్యాపేట్
వెంకటేశ్వర - కోదాడ
భద్రాద్రి - భువనగిరి
వెంకటేశ్వర - నకిరేకల్
శ్రీనివాస - హుజూర్‌నగర్
మనోజ్ - దేవరకొండ
శ్రీనివాస - చౌటుప్పల్
సుజనా - చిట్యాల
లక్ష్మి ఎ/సి - మాల్
అచ్చిరెడ్డి - హాలియా
మల్లీశ్వరి - తిరుమలగిరి
వెంకటేశ్వర - వలిగొండ
లక్ష్మి - యాదగిరిగుట్ట
వెంకటరమణ - నేరేడుచెర్ల
తారా సినిమా - మోత్కూరు

ఆదిలాబాద్
మహేశ్వరి - ఆదిలాబాద్
శ్రీనివాస - మంచిర్యాల
నారాయణ - నిర్మల్
బాలాజీ - బెల్లంపల్లి
వెంకటరమణ - కాగజ్‌నగర్
లక్ష్మి ఎ/సి - ఖానాపూర్
తిరుమల - సిసి నస్పూర్
కమల ఎ/సి - భైంసా

మెదక్
సినీమ్యాక్స్ - మెదక్
సీతారామా - సిద్దిపేట
రుక్మిణి - సంగారెడ్డి
జ్యోతి - సదాశివపేట్
మల్లేశ్వరి -జహీరాబాద్
సంతోష్ - గజ్వేల్
వెంకటేశ్వర - జోగిపేట
సాయి డీలక్స్ - నర్సాపూర్
సాయిరాం - రామాయంపేట్
సువర్ణ - నారాయణ్‌ఖేడ్
వెంకటేశ్వర - తూప్రాన్
లక్ష్మి - శంకరంపేట
పావని - వెల్దుర్తి
శ్రీనివాస - దుబ్బాక

రంగారెడ్డి
సినిమ్యాక్స్ - వికారాబాద్
చంద్ర ఎ/సి - తాండూర్
శారదా ఎ/సి - పరిగి
సాయిబాబా - శంకర్‌పల్లి
వెంకటేశ్వర - చేవెళ్ళ

రాయచూర్
పద్మనాభ - రాయచూర్
కనకదుర్గా - గంగావతి
కూడలిసంఘమేశ్వర - సింధనూర్
సవిత - దేశాయ్ క్యాంప్
అపర్ణ 70 ఎ/సి - మాన్వి
ఆనంద్ ఎ/సి - దేవదర్గ

విజయవంతమైన 2వ వారం



శాంతి 70 ఎ/సి - నారాయణగూడ
11.15,2.15,6.00,9.15

అర్జున్ - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30
ప్రశాంత్ - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00
రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15

PRASADS 10.00,3.30,8.40,11.15
PVR INORBIT MALL 10.40,5.25,8.10,10.50
PVR RK COMPLEX బంజారాహిల్స్ - 1.50,10.50
PVR CENTRAL MALL పంజాగుట్ట - 11.00,7.40,10.30
PVR FORUM MALL 10.15,1.35,4.25,8.00,10.50
INOX ఎ/సి - 2.00,5.20,10.30
INOX కాచిగూడ - 1.15,7.20
Cinemas AMEERPET 11.15,8.00,10.40
Cinemas SHAMEERPET శామీర్‌పేట - 1.30,7.30
Cinépolis KUKATPALLY ఎ/సి - 11.10,4.50,10.30
Cinépolis CCPL MALKAJGIRI ఎ/సి - 11.10,4.50,10.30
Cinépolis ATTAPUR 10.30,1.20,3.40,7.15
Cine Planet - 10.40,1.50,4.50,7.40,10.30
[Mukta logo] ఎ/సి - 10.45,4.15,11.00
[T logo] ఇసిఐఎల్ క్రాస్ రోడ్స్ - 2.00,9.00
ASIAN 10.45,1.50,4.50,7.40,10.40
ASIAN JAMBALA CINEPRIDE 11.30,2.45,6.30,9.45
ASIAN MULTIPLEX KUKATPALLY - 11.00,1.50,4.50,7.40
ASIAN అత్తాపూర్ - 1.50,7.45,10.40
ASIAN RADHIKA కాప్రా - 1.50,4.45,7.45
ASIAN SHIVA GANGA దిల్‌సుఖ్‌నగర్ - 9.00
Cinetown మియాపూర్ - 2.30,6.00,9.15
TIVOLI సికింద్రాబాద్ - 2.00,4.45,10.40
BVK MULTIPLEX 11.00,1.45,7.45,10.00
ASIAN SHAH SHAHENSHAH చింతల్ ఎ/సి - 6.30PM
ASIAN 10.45,1.50,4.35,7.40,10.20
GEETHA ASIAN 10.50,1.45,4.40,7.30,10.20
SVC ప్రతిమ ఎ/సి - కరీంనగర్

జ్యోతి 70 ఎంఎం ఎ/సి - ఆర్సీపురం 11.00,2.00,6.00,9.00
రంగ 70 ఎంఎం ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
అలంకార్ (ప్రతాప్) - లంగర్‌హౌస్ 11.00,2.00,6.00,9.00
స్వప్న కాంప్లెక్స్ 70 ఎంఎం ఎ/సి - కాటేదాన్ 11.15,6.00PM
SVC మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.00,2.00,6.00,9.00
రాజ్యలక్ష్మి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00
సంపూర్ణ - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15
నాగేంద్ర - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00
సెలక్ట్ 70 ఎ/సి - మచ్చబొల్లారం 12.00,3.00,7.00,10.00

వరంగల్
జెమిని కాంప్లెక్స్ - వరంగల్
విజయ ఎ/సి - హన్మకొండ
అరవింద్ కళామందిర్ - నర్సంపేట
ముకుంద్ - మహబూబాబాద్
స్వర్ణ కళామందిర్ - జనగాం

ఖమ్మం
శ్రీనివాస - ఖమ్మం
మహేశ్వరి - కొత్తగూడెం
విజయభాస్కర్ - భద్రాచలం
బాలాజీ ఎ/సి - సత్తుపల్లి
సీతారామ - ఇల్లందు
వెంకటదుర్గ - అశ్వరావుపేట
లక్ష్మీశ్రీనివాస ఎ/సి - మధిర
సత్యభాస్కర్ - మణుగూరు

కరీంనగర్
మమత - కరీంనగర్
శ్రీరామా - జగిత్యాల
ఊర్వశి - గోదావరిఖని
నటరాజ్ ఎ/సి - సిరిసిల్ల
సాయికృష్ణ - మెట్‌పల్లి
అన్నపూర్ణ - జమ్మికుంట
సంగీత - పెద్దపల్లి
శివరామకృష్ణ - వేములవాడ
కిన్నెర ఎ/సి - కోరుట్ల
నటరాజ్ - హుజూరాబాద్

నిజామాబాద్
నటరాజ్ - నిజామాబాద్
దర్శన్ ఎ/సి - కామారెడ్డి
బృందావన్ - ఆర్మూర్

మహబూబ్‌నగర్
వెంకటేశ్వర - మహబూబ్‌నగర్
సాయిరాజా - షాద్‌నగర్
శ్రీరామ ఎ/సి - వనపర్తి
వెంకటేశ్వర - గద్వాల్
శ్రీ రమణ - నాగర్‌కర్నూలు
సత్యలక్ష్మి - అచ్చంపేట
మనోహర్ - నారాయణపేట
భువనేశ్వరి ఎ/సి - ఐజా

నల్గొండ
తిరుమల - నల్గొండ
శ్రీనివాస - మిర్యాలగూడ
శ్రీనివాస - కోదాడ
వసుంధర - భువనగిరి
నవ్య - సూర్యాపేట
రామకృష్ణ - నకిరేకల్
సాయిబాబా - హుజూర్‌నగర్
అంజిరెడ్డి - చౌటుప్పల్
వెంకటేశ్వర - దేవరకొండ

ఆదిలాబాద్
నటరాజ్ 70 - ఆదిలాబాద్
వెంకటేశ్వర - మంచిర్యాల
రామకృష్ణ - బెల్లంపల్లి
తిరుమల - నిర్మల్

మెదక్
సాగర్ 70 ఎ/సి - మెదక్
గంగినేని ఎ/సి - మెదక్
మోహన్ - జహీరాబాద్
వెంకటేశ్వర - సిద్దిపేట
సీతారా ఎ/సి - సంగారెడ్డి
యాదగిరి ఎ/సి - గజ్వేల్

రంగారెడ్డి
శాంతమహల్ - తాండూర్
Fully Renovate with 2k Digital Projection
శైలజ ఎ/సి - వికారాబాద్
లక్ష్మి ఎ/సి - శంకర్‌పల్లి
సాయికృష్ణ ఎ/సి - పరిగి

రాయచూర్
పూర్ణిమ - రాయిచూర్
శరణుభస్వేశ్వర - సింధనూర్
శరణుబసవేశ్వర - మాన్వి
పద్మావతి - కర్టగి

GLOBAL CINEMAS



సంధ్య 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
11.15,2.15,6.00,9.00

CINEPRIDE లక్ష్మీకళ - మూసాపేట్ 11.0,2.30,6.00,9.30
మల్లిఖార్జున 70 - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30
రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.00,9.00

ASIAN 10.40,1.45,4.30,7.40,10.30
ASIAN MULTIPLEX KUKATPALLY కూకట్‌పల్లి - 10.40,1.30,7.30
ASIAN 10.30,4.40,7.30,10.30
ASIAN RADHIKA కాప్రా - 10.35,4.35,10.30
ASIAN SHIVA GANGA దిల్‌సుఖ్‌నగర్ - 2.15 PM
ASIAN SHAH SHAHENSHAH చింతల్ - 11.30,6.30
PVR INORBIT MALL 11.00,4.30,11.00
PVR RK COMPLEX బంజారాహిల్స్ 11.00,7.25
PVR CENTRAL MALL 11.30,5.15,11.00
PVR FORUM MALL 1000,1.15,4.30,7.45,11.00
PRASADS ఎన్టీఆర్ గార్డెన్స్ - 8.45,11.30, 2.15,5.30,8.15,10.45
INOX 11.00,2.30,6.00,9.30
INOX 10.00,3.10,10.10,
Cinemas AMEERPET అమీర్‌పేట - 10.15,1.00,7.20
Cinemas SHAMEERPET శామీర్‌పేట - 11.00,4.40
Cinépolis KUKATPALLY కూకట్‌పల్లి - 10.30,6.45,9.30
Cinépolis CCPL MALKAJGIRI సిసిపిఎల్ - 10.00,6.40,10.10
Cinépolis ATTAPUR 10.30,1.20,7.30,10.45
TIVOLI - 11.00,4.45,7.40,10.20
Cine Planet 10.35,1.20,7.35,10.20
[Mukta logo] దిల్‌సుఖ్‌నగర్ - 11.45,7.00
[T logo] 11.15,2.15,9.15
Cinetown మియాపూర్ - 11.15,6.15,9.15
BVK MULTIPLEX ఎల్.బి.నగర్ 11.00,4.30
ASIAN హన్మకొండ - 11.00,4.40,1015
GEETHA ASIAN నిజామాబాద్ - 10.30,4.30,10.30
SVC ప్రతిమ ఎ/సి - కరీంనగర్
[S2 logo] ఎస్2 సినిమాస్ - వరంగల్

నర్తకి 70 ఎంఎం ఎ/సి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
ఏషియన్ స్వప్న 70 ఎంఎం ఎ/సి కాటేదాన్ 2.15 PM
రాఘవేంద్ర కాంప్లెక్స్ ఎ/సి - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15
విజేత 70 ఎంఎం ఎ/సి - బోరబండ 11.00,2.00,6.00,9.00
శ్రీరమణ కాంప్లెక్స్ ఎ/సి - అంబర్‌పేట 6.15,9.15
ఇంద్ర 70 ఎంఎం ఎ/సి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00
ఆరాధన 70 ఎంఎం ఎ/సి - తార్నాక 11.00,2.00,6.00,9.00
విమల్ 70 ఎంఎం ఎ/సి - బాలానగర్ 11.00,2.00,6.00,9.00
రుక్మిణి 70 ఎంఎం ఎ/సి - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00
సప్న కాంప్లెక్స్ ఎ/సి - ఆబిడ్స్ 11.30,2.30,6.00,9.00
సూపర్ 70 ఎంఎం ఎ/సి - బాలాపూర్ 6.00,9.00
శారద 70 ఎంఎం ఎ/సి - కాప్రా 11.00,2.00,6.00,9.00
సెన్సేషన్ కాంప్లెక్స్ ఎ/సి - ఖైరతాబాద్ 11.00,2.00

రేపటి నుండి
రాజ్యలక్ష్మి 70 ఎ/సి - ఉప్పల్
శ్రీదేవి 70 ఎ/సి - ఆర్సీపురం
విష్ణు 70 ఎ/సి - వనస్థలిపురం
ప్రతాప్ 70 - లంగర్‌హౌజ్
రంగ 70 ఎ/సి - జీడిమెట్ల
సత్యం 70 ఎ/సి - అమీర్‌పేట
BR హైటెక్ 70 - మాదాపూర్

దేవి 70 - వరంగల్
అమృత - హన్మకొండ
ఆదిత్య ఎ/సి - ఖమ్మం
వెంకటేశ్వర - కరీంనగర్
వెంకటాద్రి - మహబూబ్‌నగర్
దేవి - నిజామాబాద్
పివిఎన్ - నల్గొండ
లక్ష్మి ఎ/సి - మంచిర్యాల
వెంకటేశ్వర - నిర్మల్
శ్రీనివాస - జగిత్యాల
శ్రీనివాస - గోదావరిఖని
పరమేశ్వరి - కొత్తగూడెం
వేణుగోపాల్ - పాల్వంచ
శ్రీనివాస - సత్తుపల్లి
సాయిబాబా - షాద్‌నగర్
వెంకటేశ్వర - వనపర్తి
దేవి ఎ/సి - జడ్చర్ల
పార్థసారథి - కల్వకుర్తి
సత్యలక్ష్మి - అచ్చంపేట
భవాని 70 - కొత్తకోట
ఓంకార్ - భువనగిరి
రంగ ఎ/సి - కోదాడ
తేజ మ్యాక్స్ - సూర్యాపేట
లక్ష్మి 70 - తాండూర్
వెంకట్రామ - మహబూబాబాద్

ASIAN ENTERPRISES
ASIAN ENTERPRISES RELEASE

శ్రీ సిద్ధరామేశ్వర ఆలయ హుండీ ఆదాయం రూ.4.64లక్షలు



శ్రీ సిద్ధరామేశ్వర ఆలయంలో హుండీని లెక్కిస్తున్న సిబ్బంది

భిక్కనూరు, జనవరి 3: దక్షిణకాశీగా భాసిల్లుతున్న శ్రీ సిద్ధరామేశ్వర ఆలయ హుండీని బుధవారం లెక్కించారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో బూర్ల ప్రభు మాట్లాడుతూ.. ఆలయ హుండీ ఆదాయం రూ.4లక్షల 64వేల495 వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సదాశివమహంత్, ట్రస్టీ చైర్మన్ ప్రభులింగప్ప భక్తులు పాల్గొన్నారు.

కోరుకొండ సైనిక్ స్కూల్‌లో ప్రవేశాల కోసం దరఖాస్తుల ఆహ్వానం

ఖిల్లా, జనవరి 3 : విజయనగరం జిల్లా కోరుకొండ సైనిక్ పాఠశాలలో 6,9వ తరగతులు చదివేందుకు ఆసక్తిగల ఉమ్మడి జిల్లాల విద్యార్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు సైనిక సంక్షేమ శాఖ అధికారి రామ్మోహన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 6వ తరగతి చదవాల్సిన వారు 02-07-2006 నుంచి 01-07-2007 మధ్యన, అలాగే 9వ తరగతి చదివే విద్యార్థులు 02-07-2007నుంచి 01-07-2008 మధ్యన జన్మించిన వారు దరఖాస్తు చేసేందుకు అర్హులన్నారు.

సంఘటిత శక్తితోనే ఏదైనా సాధించొచ్చు

- సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకోవాలి
- శాతవాహన యూనివర్సిటీ ప్రొఫెసర్ సూరేపల్లి సుజాత

కామారెడ్డి, జనవరి 3: సంఘటిత శక్తితోనే ఎదైన సాధించవచ్చని శాతవాహన యూనివర్సీటి ప్రోపెసర్ సుజాత అన్నారు. బుధవారం కామారెడ్డి జిల్లా కేంద్రంలో 50 బహుజన సంఘాల సంఘటితంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను నిర్వహించే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై అమె మాట్లాడారు. తెలంగాణ తెచ్చుకున్నట్లుగానే ఎన్నో త్యాగాలు చేసి తెచ్చుకున్న తెలంగాణను కొందరి గుప్పిట్లోనే ఉండే విధంగా మారిందని అన్నారు. సావిత్రిబాయి పూలేను బహుజనులు ఆదర్శంగా తీసుకొని సంఘటితం కావాలన్నారు. ప్రస్తుత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవహరిస్తున్న తీరును చూస్తుంటే భావప్రకటన స్వేచ్ఛ లేనట్లుగా ఉందన్నారు. మతాలకు బహుజనులు వ్యతిరేకంగా కాదని, మతోన్మాదాలకు మాత్రమే వ్యతిరేకం అన్నారు. ఓయూలో ఉద్యోగం రాలేదని విద్యార్థి ఆత్మహత్య చేసుకున్న సంఘటన సిగ్గుచేటు అన్నారు. నిరాశనిస్పృహలోనే యూనివర్సిటీల విద్యార్థులు ఉన్నారన్నారు. మద్యాన్ని ఏరులై పారిస్తున్న ప్రభుత్వం ఉద్యోగాలను కల్పించడంలో మాత్రం చీమ కుట్టినట్లుగా వ్యవహరించడం లేదన్నారు. మంచి విలువలు కలిగిన సావిత్రిబాయి పూలేను పాఠాల్లో చేర్చాలని, మహిళలకు ఎంతో ఆదర్శ వంతంగా ఆమె వ్యవహరించిన తీరు అర్థమవుతుందన్నారు. సరస్వతి గుడులు కాదు, సావిత్రి బాయి గుడులు కావాలని అన్నారు. గడులను కులగొట్టి సామాజిక ప్రజా స్వామ్యాన్ని రక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో టీటీఎఫ్ వ్యవసాయపక అధ్య క్షుడు హన్మాండ్లు, టీమాస్ ప్రతినిధులు క్యాతం సిద్ధిరాములు, అడ్లూర్ సర్పంచ్ రాములు, డీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు దేవులా, పీడీఎస్‌యూ నాయకులు ఎల్.ఎన్. అజాద్, గణేష్ నా యక్, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు సిద్దిరాములు, మాజీ జిల్లా పరిషత్ కో-ఆప్షన్ సభ్యులు అన్వర్ పాషా, వీఎల్ నర్సింహారెడ్డి, బానుప్రసాద్, అరుణ్‌కుమార్, చెన్నయ్య, టీటీఎఫ్ జిల్లా కార్యదర్శి అనిల్‌కుమార్, కదిరే కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



కామారెడ్డిలో మాట్లాడుతున్న శాతవాహన యూనివర్సిటీ ప్రొఫెసర్ సుజాత


రాజంపేట పోలీసు స్టేషన్‌లో ఆర్గొండకు చెందిన వడ్ల వెంకట్‌ని రిమాండ్ పంపుతున్న భిక్కనూరు సీఐ

మనుమడి హత్య కేసులో తాతకు రిమాండ్

తాడ్వాయి: రాజంపేట మండలం ఆర్గొండ గ్రామంలో డిసెంబర్ 26న విద్యార్థి వడ్ల దేవేంద్రస్వామి (12) హత్య కేసులో విద్యార్థి తాత అయిన వడ్ల వెంకటి (60)ని బుధవారం రిమాండ్‌కు తరలించినట్లు భిక్కనూరు సీఐ కోటేశ్వర్‌రావు తెలిపారు. సీఐ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని ఆర్గొండ గ్రామంలో డిసెంబర్ నెల 26న సాయంత్రం వడ్ల దేవేంద్రస్వామి అనే 6వ తరగతి విద్యార్థిని స్వంత తాత అయిన వడ్ల వెంకటి హత్య చేసినట్లు తెలిపారు. పాఠశాలలో సరిగా చదువుకోనందున, ఇంటికి వచ్చి ఇంటి పని చేయకుండా తిరుగుతున్నందుకు తాత కొప గించే వాడు. ఈ నేపథ్యంలో 26 ఉదయం ఇంట్లోని అందరు కలిసి తమ సొంత పత్తి చేనులోకి వెళ్లారు. అక్కడే పత్తి తీసిన అనంతరం మధ్యాహ్నం 3 గంటల ప్రాంతంలో విద్యార్థి దేవేంద్రస్వామి ఇంటికి వచ్చాడు. అనంతరం గంట తర్వాత తాత వడ్లవెంకటి పత్తిబస్తా ఎత్తుకొని ఇంటికి వచ్చాడు. ఇంట్లో పాఠశాలలో ఇచ్చిన ఇంటి పని చేయకుండా అడుకుం టున్నాడు. ఈ విషయాన్ని గమనించిన తాత ఒక్కసారిగా కోపోద్రిక్తుడై మనుమడి చెప్ప పై గట్టిగా కొట్టాడు. అది కాస్త చెవి పై తగలడంతో దేవేంద్ర స్వామి కింద పడిపోయాడు. ఇది తన పైకి వస్తుందనేద భావనతో తాత వెంకటి కొన ఊపిరితో ఉన్న మనుమనడి గొంతు నులిమి హత్య చేశాడు. ఎవరికి అనుమానం రాకుండా ఉండాలనే ఉద్దేశంతో బెడ్‌రూమ్‌లో అక్కడే చీరతో ఊరివేసి పైకి కట్టాడని సీఐ తెలిపారు. ఈ విషయమై విచారణ నిర్వహించి వెంకటిని రిమాండ్‌కు పంపినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రవిగౌడ్ పాల్గొన్నారు.

నల్లమడుగులో ఇసుక ట్రాక్టర్‌కు జరిమానా

లింగంపేట, జనవరి3 : మండలంలోని నల్లమడుగులో మంగళవారం రాత్రి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను రెవెన్యూ అధికారులు పట్టుకుని రూ.10వేలు జరమానా విధించినట్లు తహసీల్దార్ మోతీసింగ్ తెలిపారు. గ్రామం నుంచి ఇతర ప్రాంతాలకు ఇసుక అక్రమంగా తరలిస్తున్నారన్న పక్కా సమాచారంతో వీఆర్‌వో సాయిలు ఆద్వర్యంలో నిఘాఏర్పాటు చేసి పట్టుకున్నట్లు ఆయన తెలిపారు.

రైతులకు మద్దతు ధర చెల్లించడానికే కొనుగోలు కేంద్రాల ఏర్పాటు

తాడ్వాయి, జనవరి 3 : రైతులకు మద్దతు ధర చెల్లించడానికే మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు మార్క్‌ఫెడ్ డీఎం చంద్రశేఖర్‌గౌడ్ తెలిపారు. తాడ్వాయి మండల కేంద్రంలో బుధవారం ఆయన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ప్రభుత్వం క్వింటాలుకు రూ.1425 ప్రకటించిందన్నారు. అన్ని మండలాల్లో డిసెంబర్ చివరి వరకే కొనుగోలు కేంద్రాలను కొనసాగించామన్నారు. తాడ్వాయిలో ఆలస్యంగా మొక్కజొన్న కంకులను పొలాల నుంచి తీసుకురావడంతో ఇక్కడ జనవరి 15 వరకు కొనుగోలు కేంద్రాన్ని నిర్వహించడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రైతులు పండించిన ధాన్యాన్ని నేరుగా కొనుగోలు కేంద్రానికే తీసుకు రావాలన్నారు. అంతకు ముందు ఆయన దేమికలాన్, కన్‌కల్, కరడ్‌పల్లి గ్రామాల్లో రైతులు పండించిన మొక్కజొన్నలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ ఛైర్మన్ అంబీర్ శ్యాంరావు, సింగిల్‌విండో ఛైర్మన్ దేమాగు సంజీవరెడ్డి, ఏవో శ్రీకాంత్, కార్యదర్శి మంద సురేందర్‌రెడ్డి, ప్రత్యేకాధికారి నగేష్ తదితరులు పాల్గొన్నారు.

'ఆసుపత్రిని పరిశుభ్రంగా ఉంచుకోవాలి'

తాడ్వాయి, జనవరి 3 : ఆసుపత్రిని ఎల్లవేళలా పరిశుభ్రంగా ఉంచుకోవాలని డీఐవో చంద్రశేఖర్ తెలిపారు. తాడ్వాయి మండలం ఎర్రాపహాడ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ఆసుపత్రిలోని విభాగాలను పూర్తిగా పరిశీలించారు. ఆసుపత్రి అంతా ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. శుభ్రత పాటించకుంటే చర్యలు తీసుకుంటామన్నారు. కాయకాల్ప అసిస్మెంట్‌లో భాగంగా ఆసుపత్రిని పరిశీలించినట్లు తెలిపారు. ప్రతీ ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని శుభ్రంగా ఉంచుకుంటే రోగులకు ఇబ్బందులు కలగకుండా ఉంటాయన్నారు. ప్రతీ రోజు అన్ని వార్డులను శుభ్రంగా ఊడ్చుకోవాలన్నారు. ఆసు పత్రిలో ఎప్పటికప్పుడు తాగునీటిని శుభ్రం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి డిప్యూటీ డీఎంహెచ్ వో రవీందర్‌గౌడ్, హెచ్‌ఈవో రమేశ్, ఫార్మాసిస్టు ప్రమోద్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.


సూదుల విభాగాన్ని పరిశీలిస్తున్న డీఐవో చంద్రశేఖర్

ఆవాసేతర పని ప్రాంత పాఠశాల ప్రారంభం

ఆర్మూర్ అర్బన్, జనవరి 3: ఆర్మూర్ మండలం ఇస్సాపల్లి గ్రామంలో బుధవారం ఆవాసేతర పని ప్రాంత పాఠశాలను డీఈవో నాంపల్లి రాజేష్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇటుక బట్టీలలో పని చేస్తున్న కూలీల పిల్లలకు చదువు నేర్పేందుకు ఆవాసేతర పని ప్రాంత పాఠశాలను ప్రారంభించామన్నారు. ఈ విద్యాసంవత్సరంలో 72 మంది బాలబాలికలు అందుబాటులో ఉన్నారన్నారు. బాలిబాలికలకు విద్యనభ్యసించేందుకు ఇద్దరు వాలీంటర్స్‌ను నియమించామన్నారు. విద్యార్థులకు నోట్‌బుక్‌లు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఇస్సాపల్లి గ్రామ సర్పంచ్ నరేష్, జీసీడీవో స్వర్ణలత, పాఠశాల హెచ్‌ఎం పాల్గొన్నారు.

‘6న ఆలూర్‌లో పసుపు, ఎర్రజొన్న మద్దతు ధరపై రైతులతో ముఖాముఖి’

కమ్మర్‌పల్లి, జనవరి 3 : నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ ప్రాంతో అధికంగా పండే పసుపు, ఎర్రజొన్న పంటలకు ప్రభుత్వం మద్దతు ధరలు కల్పించాలని డిమాండ్ చేస్తు ఈ నెల 6న కిసాన్ ఖేత్ మజ్దూర్ కాంగ్రెస్ అధ్వర్యంలో రైతులు అభిప్రాయసేకరణ నిమిత్తం ముఖాముఖి కార్యక్రమానిన్న నిర్వహిస్తున్నమని కిసాన్ ఖేత్ మజ్దూర్ కాంగ్రెస్ రాష్ట్ర కో కన్వీనర్ సుంకెట అన్వేష్‌రెడ్డి అన్నారు. బుధవారం కమ్మర్‌పల్లిలో విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆరుగాలం కష్టపడి పండించిన పసుపు, ఎర్రజొన్న పంటలకు కనీస మద్దత్తు ధరలు అందకపోవడంతో రైతులు తీవ్రనష్టాల పాలవుతున్నా ఎవరు పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా 78 శాతం పసుపును పండిస్తే ఒక్క నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ ప్రాంత రైతులే కనీసం 50 వేల ఎకరాల్లో పసుపు పంటలు పండిస్తారన్నారు. కాని రైతులు ఏనాడు ఆశించిన ధరలు అందుకోలేక పోతున్నారని ఈతరుణంలో పక్కరాష్ట్ర మహారాష్ట్ర సాంగ్లీకి తరలించి అమ్ముకోవలసిన పరిస్థిలు ఎదుర్కుంటున్నారని అన్నారు. పసుపు పంట పండుతుంది, వాడకం పెరుగుతున్నా పండించిన రైతుకు మాత్ర గిట్టుబాటు ధరలు అందడంలేదన్నారు. కాగా ఎర్రజొన్న పంటల పరిస్థితి ఈదేమాదిరిగా మారిందన్నారు. ఎర్రజొన్నలు పండించే రైతులకన్న దళారులే బతికిపోతున్నారని ఆరోపించారు. ప్రతి ఏడాది ఏదోరకమైన ఇబ్బందులను రైతులు ఎదుర్కొంటున్నారని అన్నారు. పసుపు, ఎర్రజొన్నల పంటలకు ప్రభుత్వం మద్దతు ధరలు అందించాలని డిమాండ్ చేస్తు ఈ నెల 6 న ఆర్మూర్ మండలం ఆలూర్‌లో ఆలూర్ గురడిరెడ్డి సంఘభవనంలో మద్దతు ధరలపై రైతులు అభిప్రాయసేకరణలో భాగంగా రైతులతో ముఖాముఖి కార్యక్రమన్ని నిర్వహిస్తున్నామని పసుపు, ఎర్రజొన్నలు పండించే రైతులు ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో హాజరై విజయవవంతం చేయాలని కోరా రు. ఈ సమావేశంలో డీసీసీ ప్రధాన కార్యదర్శి సుంకెట రవి, కిసాన్‌ఖేత్ మజ్దూర్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పడిగెల ప్రవీన్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తిప్పిరెడ్డి శ్రీనివాస్, రైతులు కొమ్ముల రవి, గడ్డం నరేందర్ రెడ్డి, సుంకెట రాజమల్లు, వేముల గంగారెడ్డి పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కిసాన్‌ఖేత్ మజ్దూర్ కాంగ్రెస్ రాష్ట్ర కో కన్వీనర్ సుంకెట అన్వేష్‌రెడ్డి

అవీ.. ఇవీ..

పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు



పశువులకు టీకాలు వేస్తున్న సర్పంచ్

కమ్మర్‌పల్లి,జనవరి 3: గ్రామంలోని పాడి రైతులందరు తమ పశువులకు ఎలాంటి రోగాలు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, పశువైద్యశిబిరాలను సద్వినియోగం చేసుకుంటూ.. పశువులకు వ్యాధి నిరోధక టీకాలు వేయించాలని బషీరాబాద్ గ్రామ సర్పంచ్ బోడ జమునదేవందర్ అన్నారు. బుధవారం గ్రామ శివారులో పశువులమంద వద్ద మండల పశువైద్య సిబ్బంది ఏర్పాటు చేసిన పశువైద్య శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల పశువైద్యాధికారిని డాక్టర్ అనూష మాట్లాడుతూ.. పశువులకు వ్యాపించే గాలికుంటు వ్యాధి లక్షణాలను వివరిస్తు ఈ వ్యాధి సోకిన పశువులుకు నాలుక, ముక్కు, గిట్టలమధ్య బొబ్బలు ఉంటాయని, పాలదిగుబడి తగ్గిపోతుందని, నోటినుండి లాలాజలం అధికశాతంలో కారుతుందని చూలు పశువులకు గర్భస్రావమవుతుందన్నారు. నివారణ కోసం పశువైద్యశిబిరాలలో టీకాలు వేయించాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో రైతుల సమన్వయ సమితి గ్రామ కోఆర్డినేటర్ బోడ దేవేందర్, మారెల్లి ప్రకాశ్, పాడిరైతులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఉప్లూర్ ఆలయంలో శాంతి పూజల నిర్వహణ



ఉప్లూర్ ఆలయంలో శాంతి పూజలు నిర్వహిస్తున్న వేదపండితులు

కమ్మర్‌పల్లి, జనవరి 3 : మండలంలోని ఉప్లూర్‌లోని శ్రీబాల రాజరాజేశ్వర స్వామి దేవాలయంలో బుధవారం శ్రీశైలం దేవాస్థానం నుంచి వచ్చిన వేద పండితులు ఆలయంలో ఉదకశాంతి పూలు నిర్వహించారు. సోమవారం ఆలయంలో కొబ్బరి చెట్టు విరిగి పడి కమ్మర్‌పల్లికి చెందిన మణికంఠ అనే బాలుడు మరణించడంతో ఆలయాన్ని మునిఉంచారు. కాగా బుధవారం ఆలయప్రాంగనంలో వేదపండితులు స్థానిక ఆలయ ప్రదానాచార్యులు, గ్రామాభివృద్ధి, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో శాంతి పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయంలో స్వామివారికి అభిషేకము, ఆలయశుద్ధి కార్యక్రమాలులు ఉదయం నుండ సాయంత్రం వరకుజరిగాయి. ఈ కార్యక్రమంలో ఆలయ, గ్రామ కమిటీ సభ్యులు, ఆగ్రామస్తులు పాల్గొన్నారు.యధావిధిగా పూజలు నిర్వహిస్తామని అర్చకుడు రాజేశ్వరరావు తెలిపారు.

కేసీఆర్ చిత్ర పటానికి క్షీరాభిషేకం చేసిన రైతులు



మోర్తాడ్ సబ్ స్టేషన్‌లో క్షీరాభిషేకం చేస్తున్న రైతులు

మోర్తాడ్, జనవరి 3: మండల కేంద్రంలోని సబ్ స్టేషన్‌లో బుధవారం మండల రైతు సమన్వయ కమిటి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి కేసీఆర్, వేముల ప్రశాంత్‌రెడ్డి, ఎంపీ కవితల చిత్ర పటానికి క్షీరాభిషేకం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం దేశంలో ఏరాష్ట్రంలో లేనటువంటి వ్యవసాయానికి నిరంతర విద్యుత్‌ను అందించడం పట్ల రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రైతు సమన్వయ కమిటి మండల కన్వీనర్ పర్వదేవన్న మాట్లాడుతూ నిరంతర విద్యుత్ సరఫరా వల్ల రైతులకు ఎంతో మేలు చేసిందని అన్నారు. గత ప్రభుత్వాల కాలంలో వోల్టేజీ, కరెంట్ కోరతవల్ల మోటార్‌లు కాలిపోయి ఎంతో ఇబ్బంది పడేవారని అన్నారు. రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు కేసీఆర్ నిరంతర విద్యుత్ ఇవ్వడం పట్ల రైతాంగం రుణపడి ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మోర్తాడ్ రైతు సమన్వయ కమిటి కన్వీనర్ ఏనుగు రాజేశ్వర్, అధ్యక్షుడు తస్లీర్, చిన్నారెడ్డి, గంగన్న, నర్సరెడ్డి, వివిధ గ్రామాలకు చెందిన రైతులు, తదితరులు పాల్గొన్నారు.

చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రూ.లక్షతో అభివృద్ధి పనులు

ఏర్గట్ల, జనవరి3: మండలంలోని గుమిర్యాల్ నాంగేంద్రనగర్ కాలనీలో ఉప్లూర్ గ్రామంలోని సరసం గంగారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కాలనీ వాసుల కోసం లక్ష రూపాయలతో అభివృద్ధి పనులు పూర్తి చేసి వాటిని ట్రస్ట్ ఫౌండర్ సరసం రాజేశ్వర్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజేశ్వర్ మా ట్లాడుతూ ట్రస్ట్ ఆధ్వర్యంలో లక్ష రూపాయలతో కాలనీలో మినీ వాటర్ టాంక్, ఏడు వీధి దీపాలు, గుంతల మయంగా ఉన్న రోడ్లను బా గు చేయించినట్లు ఆయన తెలిపారు. తల్లిదం డ్రుల ఆశీస్సులతో జీవతంలో పైకి వచ్చామని, ప్రధానంగా సమస్యలు ఉన్న కాలనీల్లో ప్రజల సౌకర్యాలను బట్టి వారికి ఎంతో కొంత సాయం చేయాలనే ఉద్దేశంతో పనులు చేపట్టడం జరిగిందన్నారు. కాలనీ సమస్యలు గుర్తించి కనీస వసతులు ఏర్పాటు చేసిన ట్రస్ట్ సభ్యులకు, దీనికి సహకరించిన ఏర్గట్ల మండల బీజేపీ పార్టీ అధ్యక్షుడు ఎలేటి నారాయణ రెడ్డికి కృతజ్ఞతులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సరసం చిన్నారెడ్డి, రమేష్, మోహన్, రాజేశ్వర్, చిన్నారెడ్డి, ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

ఉప్లూర్ వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షుడిగా రాకేష్

కమ్మర్‌పల్లి, జనవరి 3: మండలంలోని ఉప్లూర్ వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షుడుగా మేడిపల్లి రాకేష్ ఎన్నికయ్యారు. బుధవారం స్థానిక ఉన్నత పాఠశాలలో గ్రామ వాలీబాల్ క్రీడాకారులు సమావేశమై అసోసియేషన్ ఏర్పాటు చేసి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా ఎస్‌కే అఫ్రోజ్, కార్యదర్శిగా విబూది అనిల్, కార్యవర్గ సభ్యులుగా మధు, మహేందర్, అరవింద్, ప్రవీణ్, మహేష్‌లు ఎంపికయ్యారు. ఈ సమావేశంలో మండల రైతు సమన్వసమితి కోఆర్డినేటర్ రేగుంట దేవేందర్, హెచ్‌ఎం రమ్య, వ్యాయమ ఉపాధ్యాయులరాలు మాధురి, టీచర్లు, క్రీడాకారులు పాల్గొన్నారు.



నూతనంగా ఎన్నికైన ఉప్లూర్ వాలీబాల్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు

పంచాయతీ ఎన్నికలను పాత పద్ధతిలో జరపాలని టీడీపీ నిరాహార దీక్ష



ఆర్మూర్‌లో నిరాహార దీక్ష చేస్తున్న తెలుగుదేశం పార్టీ నాయకులు

ఆర్మూర్, జనవరి 3: గ్రామ పంచాయితీ ఎన్నికలు పరోక్ష పద్ధతిలో జరపాలనే యోచనను విరమించుకుని ప్రత్యక్ష పద్ధతిలో జరపాలని డిమాండ్ చేస్తూ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక రెవెన్యూ కార్యాలయం ఎదుట నిరాహారదీక్ష చేశారు. 2019 సాధారణ ఎన్నికలకు ముందు జరగనున్న పంచాయితీ ఎన్నికల్లో గెలువలేమనే ఉద్దేశంతో పరోక్ష పద్ధతిలో ఎన్నికలు నిర్వహించడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తోందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి పోల సుదాకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి దేగాం యాదాగౌడ్ విమర్శించారు. తెలంగాణ ప్రజలు దీనిని ఖండించాలని వారు పిలుపునిచ్చారు. దీక్షకు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బద్దం లింగారెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ కంచెట్టి గంగాధర్, పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు గంగామోహన్ చక్రు, బీజేపీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ద్యాగ ఉదయ్, ఎంఆర్‌పీఎస్ నాయకులు మైలారం బాలు, మోతె భూమన్న, తదితరులు సంఘీభావం తెలిపారు. పోలసుదాకర్ , దేగాం యాదాగౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు గోపాల్‌నగేష్, కొమ్మూరాజమల్లు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ జివి. నరసింహారెడ్డి, జ్యోతినారాయణ, దంతాల ఆనంద్, రామడుగు బాలకిషన్, పుప్పాల రవి, గంగమల్లన్న, జావిద్ తదితరులు నిరాహార దీక్షలో కూర్చున్నారు.

బీసీ ఉపాధ్యాయ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

కమ్మర్‌పల్లి, జనవరి 3 : మండల కేంద్రంలోని ఎమ్మార్సీలో బుధవారం బీసీ ఉపాధ్యాయసంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను మండల విద్యాధికారి అంద్యయ్య ఆవిష్కరించారు. ఈ ఏడాది అందరికి మంచి జరగాలని మంచిఫలితాలు రావాలని ఆయన ఈ సందర్భంగా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీసీ ఉపాధ్యాయ సంఘం కమ్మర్‌పల్లి మండల అధ్యక్షుడు యు.విజయ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి జి లింబాద్రిచారి, ఉపాధ్యాయులు ఎంఎస్‌గౌడ్, రాజేశ్వర్, సురేందర్, అంజయ్య, రాధాకిషన్, సుజాత, సూర్య, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.



బీసీ ఉపాధ్యాయ సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంఈవో

బాల్కొండ

బాల్కొండ - కమ్మర్‌పల్లి - వేల్పూర్ - మోర్తాడ్ - భీమ్‌గల్ మెండోర - ముప్కాల్ - ఏర్గట్ల

భీమ్‌గల్ ఎస్‌ఆర్ కళాశాలలో నాణేల ప్రదర్శన

భీమ్‌గల్, జనవరి 3: మండల కేంద్రంలోని ఒక జూనియర్ కళాశాలలో పురాణతన నాణేల నుంచి ఇప్పటి వరకు చలామణి అవుతున్న కరెన్సీ ప్రదర్శనను విద్యార్థులు బుధవారం తిలకించారు. స్వాతంత్రం వచ్చిన నుండి చలామణిలో ఒకటి, రెండు, మూడు , ఐదు పైసల నుంచి ఇప్పటి వరకు చలామణిలో ఉన్న 2 వేల రూపాయల నోటు వరకు విద్యార్థులకు ప్రదర్శన ద్వారా సూచించడం జరిగిందని కరస్పాండెంట్ లింబాద్రి తెలిపారు.



కళాశాలలో నాణేలు, కరెన్సీని తిలకిస్తున్న విద్యార్థులు

రెండు మాటల్లో..

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



చెక్కును అందజేస్తున్న టీఆర్ఎస్ మండల కన్వీనర్ గున్‌వీర్‌రెడ్డి

భీమ్‌గల్ రూరల్, జనవరి 3: భీమ్‌గల్ మండలంలోని గోన్‌గొప్పుల గ్రామంలో బుధవారం బాధితురాలు షేక్ షైమద్ కుటుంబానికి తెరాస మండల కన్వీనర్ గుణ్‌వీర్ రెడ్డి 75 వేల రూపాయల సీఎం రిలీఫ్ పండ్ చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొమ్ము నరేష్, ఎంపీటీసీ గట్టు ప్రవళిక శ్యామ్, బీసీ సెల్ అధ్యక్షుడు హన్మాచారి, తెరాస నాయకులు భూమేశ్వర్, స్వామి నాయక్, రమేశ్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

భీమ్‌గల్‌లో చెక్కుల అందజేత

భీమ్‌గల్, జనవరి 3: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కల్యాణ లక్ష్మీ, షాదీముబార క్ చెక్కులను బుధవారం మార్కెట్ కమిటి చైర్మన్ దొన్కంటి నర్సయ్య ఆయా కుటుంబాలకు అందజేశారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 50 మందికి ఈ కల్యాణ లక్ష్మీ చెక్కులను మంజూరు చేసిందని వీరు తెలిపారు. ఇందులో భాగంగానే 18 మందికి 50 వేల చొప్పులన, 32 మందికి రూ.75 వేల చెక్కులను ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ భావయ్య, జడ్పీటీసీ లక్ష్మీ, మండల కన్వీనర్ గుణవీర్‌రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు ఉన్నారు.

'ముదిరాజ్‌లకు చెరువుల్లో చేపలు పట్టే హక్కు ఇవ్వొద్దు'

మెండోర, జనవరి 3: ముదిరాజ్ కులస్థులకు చెరువుల్లో చేపలు పట్టే హక్కు ఇవ్వొద్దని మండల గంగపుత్ర కులస్థులు బుధవారం తహసీల్దార్ జయంత్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గంగపుత్రుల మండల అధ్యక్షుడు మస్కల గణేష్ మాట్లాడుతూ గంగపుత్ర కులస్థులం తాతముత్తాతల నుంచి చెరువుల్లో చేపలు పట్టుకోవడానికి అవకాశం ఇవ్వాలని ముదిరాజ్ కులస్థులు అంటున్నారు. గంగపుత్రులు ఉన్న చోట ముదిరాజ్ కులస్థులకు చేపలు పట్టే అవకాశం లేదని అన్నారు. గంగపుత్రుల కులస్థులకు న్యాయం చేయాలని తహసీల్దార్‌కి విన్నవించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి బట్టు శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు ఎల్. గంగాధర్, సభ్యులు ఉమేష్, రాజేందర్, రాజు కుమార్, గోవర్ధన్, నారాయణ పాల్గొన్నారు.



తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న గంగపుత్ర కులస్థులు

డివిజన్‌లో ఘనంగా సావిత్రీబాయి పూలే జయంతి

మోర్తాడ్, జనవరి3: మండల కేంద్రంలోని విద్యావనరుల కేంద్రంలో బుధవారం సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఉపాధ్యాయులు ఘనంగా జరుపుకున్నారు. కార్యాలయంలో ఎంఈవో రాజేశ్వర్, పీఆర్టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు ఎం. రాజన్న, మండల అధ్యక్షుడు శంకర్ కేక్‌కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మహిళలకు విద్య అవసరమని పోరాడిన సావిత్రి బాయి పూలే గురించి మాట్లాడారు. కార్యక్రమంలో పీఆర్టీయూ నాయకులు భాస్కర్, ప్రవీణ్, టీచర్లుపాల్గొన్నారు.

భీమ్‌గల్ కేజీబీవి పాఠశాలో..

భీమ్‌గల్, జనవరి 3: భీమ్‌గల్ మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలో బుధవారం మహాత్మపూలే, అంబేద్కర్ ఉత్సవాల కమిటీ ఆధ్వర్యంలో సావిత్రీ బాయి పూలే 186వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భీమ్‌గల్ సర్పంచ్ రవీనాయక్, కమిటీ నాయకుడు గుర్రపు రాజేశ్వర్‌లు మాట్లాడుతూ అంధకారంలో జీవిస్తున్న మహిళలకు చదువు చెప్పు సావిత్రి బాయి పూలే ఉపాధ్యాయురాలుగా మారిందన్నారు. చదువు నేర్పడమే గాకుండా సామాజీక మార్పు చౌతన్యం కోసం శిశు శరణాలయాలను, వితంతు శరణాలయాలను, సత్యశోధక్ సమాజంను స్థాపించి తన జీవితాంతం మహిళల కోసం సా విత్రి బాయి పూలే త్యాగం చేసిందన్నారు. ఈ సందర్భంగా కేజీబివి పాఠశాలలో బోధిస్తున్న ఇరువురు మహిళా ఉపాధ్యాయులను వీరు ఘనంగా సన్మానించారు. అనంతరం విద్యాలయానికి సావిత్రిబాయి పూలే చిత్రపటాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో స్వామి, పాఠశాల ప్రిన్సిపల్ సుమలత, ఈశ్వర్, బోధన సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



కస్తూర్బా పాఠశాలలో సావిత్రిబాయి చిత్రపటాన్ని అందజేస్తున్న సర్పంచ్ రవినాయక్

వేల్పూర్‌లో..

వేల్పూర్, జనవరి 3: మండలంలోని పలు గ్రామాలలో సావిత్రి బాయి పూలే జన్మదిన వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. పలు గ్రామాలలోని గ్రామ పంచాయితీలో, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలో సావిత్రిబాయి పూలే చిత్ర పటానికి సర్పంచ్‌లు, ప్రధానోపా ధ్యాయులు, ఉపాధ్యాయులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వేల్పూర్ సర్పంచ్ నీరడి భాగ్య మాట్లాడుతూ మహిళల హక్కులే మానవ హక్కులని తొలిసారిగా నీనందించినది సావిత్రి బాయి పూలేనని అన్నారు. సావిత్రి బాయి తన భర్తతో కల్సి సత్యశోధక్ సమాజ్ ప్రారంభించి తద్వార బాల్య వివాహలకు, మూడ నమ్మకాలకు , సతీసహగమనానికి వ్యతిరేకంగా పోరాడిన వీర వనితని కొడియాడారు. స్త్రీల సాధికారిత కోసం సావిత్రి బాయి చేసిన కృషి అమోఘమన్నారు. పచ్చల నడ్కుడ ఉన్నత పాఠశాలలో సావిత్రి బాయి చిత్ర పటానికి టీచర్లు పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు.

కమ్మర్‌పల్లిలో..

కమ్మర్‌పల్లి, జనవరి 3 : చదువుల తల్లి భరతదేశపు తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రబాపూలె 187 వ జయంతి ఉత్సవాలను బుధవారం మండల అంబేద్కర్ యువజన సంఘం అద్వర్యంలో స్థానిక శ్రీభాషిత జూనియర్ కళాశాలలో ఘనంగ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి యుఖ్యఅతిదిగా హజరైన కమ్మర్‌పల్ల మండల ఎంపీపీ మలావత్ కౌసల్యప్రకాష్ సావిత్రిబాపూలె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు సామాక విప్లవకారిణి, మహిళలకు స్ఫూర్తి ప్రదాత ధైర్యశీలి సావిత్రిబాపూలె మొదట తన భర్త జ్యోతిరావు పూలేవద్ద విద్యానేర్చుకొని అనగారిన వర్గాల బాలికలకు భరతదేశంలో ప్రథమంగా పాఠశాలలు స్థాపించివిద్యనేర్పించారని, వితంతువులకు ఆశ్రయం కల్పించి మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా పోరాటం చేసిన మహోన్నత వ్యక్తి సావిత్రి బాపూలే అన్నారు. అనంతరం ఆమె జీవిత చరిత్రను కళాశాల వద్యార్థులకు మండల అంబేద్కర్ యువజన సంఘం అధ్య క్షుడు సుంకరి విజయ్ కుమార్ వివరించారు. అనంతరం ఇంటర్మీడియేట్ లో స్టేట్ ర్యాంక్ సాధించిన కళాశాలకు చెందిన వనిత(ఎంపీసీఫస్ట్ఇయర్) జే మానీష(సీఈసీ ఫస్ట్ఇయర్)లను ఆమె సన్మానించారు. కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం గౌరవ అధ్యక్షడు పాలెపు నర్సయ్య, కన్వీనర్ తెడ్డు రాజన్న, కళాశాల ప్రిన్సిపాల్ రాజశేఖర్, ఏవైఏ సభ్యులు హరీష్, మనోహర్, అంజనేయులు, అవినాష్, రవిందర్, విద్యార్థులు అధ్యాపకులు పాల్గొన్నారు.

కోనాసముందర్‌లో..

మండలంలోని కోనాసముందర్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు , ఉపాధ్యాయులు సావిత్రిబాపూలే జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మనోహర్ సావిత్రిబాపూలే చిత్రపటానికిపూలమాలలు వేసి నివాళలర్పించారు. కార్యక్రమంలోఉపాద్యాయలు సీహెచ్ మారుతి, ప్రభాకర్, విష్ణువర్ధన్, రవి, మహేశ్వర్, శ్రీనివాస్, రాంపాల్, స్వప్న, విమల, గంగామణి, వాణిశ్రీ విద్యార్థులు పాల్గొన్నారు.

ఏర్గట్లలో..

ఏర్గట్ల, జనవరి3: మండలంలోని తడపాకల్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలలో సావిత్రీబాయి పులే జయంతిని పురస్కరించుకొని పాఠశాలలోని విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు జీకే రామేశ్వర్ మాట్లాడుతూ సావిత్రబాయి పులే మహిళ విద్యాభివృద్ధి కోసం నిరంతరం పాడుపడిందని, అలాగే భారతదేశంలో ప్రప్రథమ మహిళ ఉపాద్యాయురాలుగా కూడా పేరు గాంచిందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కిషన్, బాలస్వామి, ప్రవీణ్ శర్మ, రవీంధర్, ఆనంద్, స్వప్న, సుజాత, సునీత, స్వర్ణలత పాల్గొన్నారు.

మండల విద్యాధికారికి ఘన సన్మానం

వేల్పూర్, జనవరి3: వేల్పూర్ మండల విద్యాధికారి లింగమూర్తిని బుధవారం మండల పాఠశాలల ఎల్‌ఎస్ఎల్ ప్రధానోపాధ్యాయులు సన్మానించారు. జిల్లా విద్యాశాఖ నోడల్ అధికారిగా ఇటీవలె బాధ్యతలు చేపట్టిన లింగమూర్తిని శాలువ, మెమోంట్‌లతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎల్‌ఎస్ఎల్ ప్రధాన ఉపాధ్యాయుల సంఘం రాష్ట్ర కౌన్సిలర్ జంగం అశోక్ మాట్లాడుతూ లింగమూర్తి జిల్లా నోడల్ అధికారిగా నియమితులు కావడం పట్ల జిల్లాలో విద్యాభివృద్ధి మరింత అభివృద్ధి చెందుతుందని ఆశభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎల్ఎఫ్ఎల్ హెచ్‌ఎంలు రాజేందర్ గౌడ్, వినయ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

పీఆర్‌టీయూ నాయకుల హర్షం

జిల్లా నోడల్ అధికారిగా లింగమూర్తి అదనపు బాధ్యతలు చేపట్టడం పట్ల పీఆర్‌టీయూ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. లింగమూర్తి నియమకానికి సహకరించిన జిల్లా విద్యాశాఖాధికారి రాజేశ్‌కు పీఆర్టీయూ నాయకులు పీఆర్టీయూ జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటనర్సింహరావు, మండల ప్రధాన కార్యదర్శి ప్రశాంత్‌రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు సిహెచ్ కాంతయ్య, నాయకులు వినయ్‌కుమార్, శివప్రసాద్, వెంకటరమణలు కృతజ్ఞతలు తెలియజేశారు.

కమ్మర్‌పల్లిలో ఆయుత ధర్మదీక్ష వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ

కమ్మర్‌పల్లి, జనవరి 3 : సీపీఎస్ విధానాన్ని రుద్ద చేయాలని కోరుతూ టీఎస్‌సీపీఎస్‌ఈయూ ఆధ్వర్యంలో గజ్వేల్‌ల్లో నిర్వహించతలపెట్టిన ఆయుత ధర్మదీక్ష వాల్ పోస్టర్లను బుధవారం మండల విద్యాధికారి అంధ్రయ్య ఆవిష్కరించారు.సందర్భంగా టీఎస్‌సీపీఎస్‌ఈయూ మండల అధ్యక్షుడు జి రాజశేఖర్ మాట్లాడుతూ ఆయుధ దీక్షకు మండలంలోని సీపీఎస్ ఉద్యోగ ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో హజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ఇమామోద్దీన్, జిల్లా కౌన్సిలర్ సుంకరి నరేష్, ఉపాధ్యక్షుడు



వాల్ పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఎంఈవో ఆంధ్రయ్య

రమ్య, గంగాధర్, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు కే గంగాధర్, లింబాద్రి, యూనియన్ బాధ్యులు పాల్గొన్నారు.

ఘనంగా పుష్యమాస ఉత్సవాలు

బీమ్‌గల్, జనవరి 3: భీమ్‌గల్ మండల కేంద్రంలోని అంగడి బజార్‌లో శ్రీలక్ష్మీ నర్సింహస్వామి ఆలయంలో మంగళవారం రాత్రి నుంచి పుష్యమాస ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆలయంలో స్వామివారికి ఆలయ అర్చకుడు ప్రత్యేకంగా అలంకరించారు. ప్రత్యేక పూజల అనంతరం మంగళవారం రాత్రి స్వామివారిని గరుడ సేవ కార్యక్రమంలో భాగంగా పల్లకి పై ఆలయం ప్రాంగణంలో వేద మంత్రోచ్చరణ మధ్య మహిళలు మంగళహారతులతో జయజయ ధ్వనాల మధ్య గోవిందనామ స్మరణతో ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వేద బ్రహ్మణులు, భక్తులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

పీఆర్‌టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా కుంట శ్రీనివాస్‌రెడ్డి

భీమ్‌గల్ రూరల్, జనవరి 3: భీమ్‌గల్ మండలంలోని ముచ్కూర్ ఉన్నత పాఠశాలకు చెందిన ప్రధానోపాధ్యాయులు కుంట శ్రీనివాస్‌రెడ్డి పీఆర్టీయూ ఉపాధ్యక్షుడిగా కుంట శ్రీనివాస్‌రెడ్డి నియమితులయ్యారు. నియామక పత్రాన్ని పీఆర్‌టియు రాష్ట్ర అధ్యక్షుడు మాదిరి రాజన్న నియమించారు. ఈ సందర్భంగా పాఠశాలలో పీఆర్టీయూ నాయకులు శర్మ, దేవరాజ్, రాజశేఖర్, లక్ష్మీనాధం , రమణ, తదితరులు ఘనంగా సన్మానించారు.

ఇండియన్ కౌన్సెల్ ఆఫ్ కల్చరల్ రిలేషన్స్ నూతన అధ్యక్షుడు?

జి.కె. అండ్ కరెంట్ అఫైర్స్

1. **2017కి గాను పురుషుల విభాగంలో ప్రపంచ ర్యాపిడ్ చెస్ చాంపియన్‌షిప్ విజేత?**
ఎ) మాగ్నస్ కార్ల్‌సన్(నార్వే)
బి) వ్లాదిమర్ ఫెడోసివ్(రష్యా)
సి) విశ్వనాథన్ ఆనంద్(ఇండియా)
డి) అలెగ్జాండర్ గ్రిషుక్(రష్యా)

2. **2017కి గాను మహిళల విభాగంలో ప్రపంచ ర్యాపిడ్ చెస్ చాంపియన్‌షిప్ విజేత?**
ఎ) జువెన్‌జున్(చైనా)
బి) జుడిత్ పోల్గర్(హంగేరి)
సి) సోఫియా పోల్గర్(హంగేరి)
డి) అనా ఉషెనినా(ఉక్రెయిన్)

3. **2017కి గాను 'రాయల్‌కప్' ఏషియన్ టూర్ టైటిల్ విజేత శివకపూర్. అతడు ఏ క్రీడకు సంబంధించిన వ్యక్తి?**
ఎ) షూటింగ్ బి) బిలియర్డ్స్
సి) గోల్ఫ్ డి) జిమ్నాస్టిక్స్

4. **గ్లోబ్ సాకర్ అవార్డ్స్-2017 ఉత్తమ సాకర్ ఆటగాడిగా ఎవరు ఎంపికయ్యారు?**
ఎ) లియోనల్ మెస్సీ బి) క్రిస్టియనా రొనాల్డో
సి) నెయ్‌మార్(బ్రెజిల్) డి) ముల్లర్(జర్మనీ)

5. **ఢిల్లీపై గెలుపొంది 2017-18 రంజీ ట్రోఫీ చాంపియన్‌గా నిలిచిన జట్టు?**
ఎ) ముంబై బి) గుజరాత్
సి) తమిళనాడు డి) విదర్భ



6. **61వ జాతీయ షూటింగ్ చాంపియన్‌షిప్ పోటీలకు ఆతిథ్యమిస్తున్న వేదిక?**
ఎ) లుథియానా(పంజాబ్)
బి) కాన్పూర్(ఉత్తరప్రదేశ్)
సి) బెంగళూరు(కర్ణాటక)
డి) తిరువనంతపురం(కేరళ)

7. **రంజీ ట్రోఫీ ఫైనల్‌లో హ్యాట్రిక్ సాధించిన రెండో బౌలర్ రజనీస్ గుర్బాని(విదర్భ). అయితే 1972-73లో ఈ ఘనత సాధించిన తొలి బౌలర్?**
ఎ) కళ్యాణ సుందరం(తమిళనాడు)
బి) ఆర్.పి.సింగ్(ఉత్తరప్రదేశ్)
సి) అర్షద్ అయూబ్(హైదరాబాద్)
డి) జవగళ్ శ్రీనాథ్(కర్ణాటక)

8. **క్రికెట్ చరిత్రలో తొలిసారిగా నాలుగు రోజుల టెస్ట్ మ్యాచ్‌ను ఏ రెండు దేశాల మధ్య నిర్వహించారు?**
ఎ) ఆస్ట్రేలియా - న్యూజిలాండ్
బి) దక్షిణాఫ్రికా-జింబాబ్వే
సి) దక్షిణాఫ్రికా - న్యూజిలాండ్
డి) వెస్టిండీస్ - జింబాబ్వే

9. **2018 జనవరి 12-16 వరకు 22వ జాతీయ యువజన ఉత్సవాలు ఏ నగరం వేదికగా నిర్వహించనున్నారు?**
ఎ) జైపూర్(రాజస్థాన్)
బి) రాయ్‌పూర్(చత్తీస్‌గఢ్)
సి) కాన్పూర్(ఉత్తరప్రదేశ్)
డి) మధురై(తమిళనాడు)

10. **2017 డిసెంబర్ 27-31 వరకు జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్‌కు ఆతిథ్యం ఇచ్చిన నగరం?**
ఎ) హైదరాబాద్(తెలంగాణ)
బి) గాంధీనగర్(గుజరాత్)
సి) కొచ్చి(కేరళ) డి) భువనేశ్వర్(ఒడిశా)

11. **2018 జనవరి 13-15 వరకు అంతర్జాతీయ తీపి పదార్థాల ఉత్సవాలకు ఆతిథ్యం ఇవ్వనున్న నగరం?**
ఎ) కాకినాడ(ఆంధ్రప్రదేశ్)
బి) నాగ్‌పూర్(మహారాష్ట్ర)
సి) అమరావతి(ఆంధ్రప్రదేశ్)
డి) హైదరాబాద్(తెలంగాణ)

12. **78వ 'ఇండియన్ హిస్టరీ కాంగ్రెస్-2017' సదస్సును ఎక్కడ నిర్వహించారు?**
ఎ) ఉస్మానియా యూనివర్సిటీ(హైదరాబాద్)
బి) జాదవ్‌పూర్ యూనివర్సిటీ(కోల్‌కతా)
సి) షేర్-ఎ-కశ్మీర్ యూనివర్సిటీ(శ్రీనగర్)
డి) బర్కతుల్లా యూనివర్సిటీ(భోపాల్)

13. **2017 డిసెంబర్ 31న బహిరంగ మలవిసర్జన రహిత రాష్ట్రంగా దేన్ని ప్రకటించారు?**
ఎ) మిజోరాం బి) ఒడిశా
సి) అరుణాచల్‌ప్రదేశ్ డి) బీహార్

14. **కూరగాయలకు కనీస మద్దతు ధర ప్రకటించడం ద్వారా ఆ ప్రత్యేకత పొందిన తొలిరాష్ట్రంగా నిలిచింది?**
ఎ) పంజాబ్ బి) హర్యాన
సి) నాగాలాండ్ డి) బీహార్

15. **ఇండియన్ కౌన్సెల్ ఆఫ్ కల్చరల్ రిలేషన్స్‌కు నూతన అధ్యక్షుడు?**
ఎ) వినయ్ సహస్రబుద్దే బి) లోకేశ్ చంద్ర
సి) ప్రతిష్టశర్మ డి) నజ్మాహెప్తుల్లా

16. **కేంద్ర పునర్వినియోగ ఇంధన వనరుల శాఖ వివరాల ప్రకారం మునిసిపల్ వ్యర్థాల నుంచి తయారవుతున్న విద్యుత్ 65.75 మెగా వాట్స్. మొత్తం విద్యుత్‌లో ఎంత శాతం?**
ఎ) 1.6% బి) 0.02% సి) 0.8% డి) 0.6%

17. **2018 మార్చిలో 105వ సైన్స్ కాంగ్రెస్ సమావేశానికి ఆతిథ్యమిస్తున్నది?**
ఎ) ఉస్మానియా యూనివర్సిటీ(హైదరాబాద్)
బి) మణిపూర్ యూనివర్సిటీ(ఇంపాల్)
సి) శ్రీవేంకటేశ్వర యూనివర్సిటీ(తిరుపతి)
డి) ఫిజికల్ రీసెర్చ్ లేబరేటరీ(అహ్మదాబాద్)

18. **పాసింజర్ రైళ్లకు ఎప్పటిలోగా బయోటాయ్‌లెట్లను 100% అమర్చాలని కేంద్రం నిర్ణయించింది?**
ఎ) 2018 డిసెంబర్ బి) 2019 మార్చి
సి) 2018 జూలై డి) 2022 మార్చి

19. **2017కి గాను PETA పర్సన్ ఆఫ్ ద ఇయర్'గా ఎంపికైన బాలీవుడ్ నటి అనుష్కశర్మ. PETA ను విస్తరించండి.**
ఎ) పీపుల్ ఫర్ ఎథికల్ ట్రీట్‌మెంట్ ఆఫ్ యానిమల్స్
బి) ప్రొటెక్షన్ ఎంటాంజిబుల్ యానిమల్స్
సి) ప్రిజర్వేషన్ అండ్ ఎథికల్ ట్రీట్‌మెంట్ ఆఫ్ యానిమల్స్
డి) పీపుల్ ఫర్ ఎమోషనల్ ట్రాకింగ్ ఆఫ్ యానిమల్స్

20. **2018 జనవరి 12న కార్టోశాట్-2 సహా 31 ఉపగ్రహ ప్రయోగాలకు ఇస్రో ఉపయోగిస్తున్న వాహక నౌక?**
ఎ) PSLV-C36 బి) PSLV-C40
సి) PSLV-C342 డి) PSLV-C39

21. **2017 డిసెంబర్ 29న నిర్మలా సీతారామన్ 'సెంటర్ ఫర్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ ఆపర్చునిటీస్ అండ్ లెర్నింగ్' కేంద్రాన్ని ఎక్కడ ప్రారంభించారు?**
ఎ) మంగళూరు(కర్ణాటక)
బి) విశాఖపట్నం(ఆంధ్రప్రదేశ్)
సి) ట్యుటికొరిన్(తమిళనాడు)
డి) పనాజి(గోవా)

22. **ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2018 సంవత్సరాన్ని ఏ విధంగా ప్రకటించింది?**
ఎ) నవతేజ శిశు వికాస సంవత్సరం
బి) విద్యుదీకరణ సంవత్సరం
సి) రైతు సౌభాగ్య సంవత్సరం
డి) తెలుగు అభివృద్ధి సంవత్సరం

23. **ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎకనామిక్స్ 2017కు గాను వెలువరించిన 'శాంతి అనుకూల సూచి'లో తొలి మూడు స్థానాలు పొందిన దేశాలు వరుసగా ...**
ఎ) స్వీడన్, స్విట్జర్లాండ్, డెన్మార్క్
బి) ఐస్‌లాండ్, నార్వే, ఫిన్లాండ్
సి) స్వీడన్, స్విట్జర్లాండ్, ఫిన్లాండ్
డి) ఫిన్లాండ్, స్వీడన్, నార్వే

24. **హిమాచల్‌ప్రదేశ్ నూతన ముఖ్యమంత్రి?**
ఎ) జయప్రకాశ్ నడ్డా బి) ప్రేమ్‌కుమార్ ధుమాల్
సి) జైరామ్ ఠాకూర్ డి) సత్పాల్‌సింగ్ సాధి

25. **జాతీయ ఇ-గవర్నెర్స్‌లో భాగాంగా చేపట్టిన క్రిమినల్ ట్రాకింగ్ అండ్ నెట్‌వర్క్ సిస్టం ఆధారంగా 2018 జనవరి 1 నుంచి అన్ని పోలీస్ కార్యకలాపాలను డిజిటలైజ్ చేసిన రాష్ట్రం?**
ఎ) ఆంధ్రప్రదేశ్ బి) గోవా సి) గుజరాత్ డి) ఒడిశా

26. **2017 డిసెంబర్ 27న రాష్ట్రపతి రాంనాథ్ కోవింద్ ఏ రాష్ట్రానికి చెందిన ఫైబర్ నెట్ ప్రాజెక్టును ప్రారంభించారు?**
ఎ) మధ్యప్రదేశ్ బి) ఆంధ్రప్రదేశ్
సి) బీహార్ డి) తెలంగాణ

27. **2018 జనవరి 1న తెలంగాణ పోలీస్‌శాఖ ప్రవేశపెట్టిన 'TSCOP' యాప్ ద్వారా ఎన్ని రకాల సేవలు అందుబాటులోకి రానున్నాయి?**
ఎ) 100 బి) 63 సి) 44 డి) 54

28. **సాయుధ బలగాల ప్రత్యేక అధికారాల చట్టాన్ని ఇటీవల ఏ రాష్ట్రంలో ఆరు నెలల పాటు పొడిగించారు?**
ఎ) త్రిపుర బి) నాగాలాండ్
సి) మణిపూర్ డి) మేఘాలయ

29. **పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో 700 మెగావాట్ల లక్ష్యంతో పాకిస్థాన్ ప్రభుత్వం 'ఆజాద్ పట్టాన్ జల విద్యుత్ కేంద్రం'ను ఏ నదిపై నిర్మిస్తోంది?**
ఎ) సింధు నది బి) జీలం నది
సి) స్వాత్ నది డి) కుర్రం నది

30. **ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎకనామిక్స్ 2017కి గాను వెలువరించిన 'శాంతి అనుకూల సూచి'లో భారత ర్యాంక్?**
ఎ) 90 బి) 163
సి) 106 డి) 123



31. **ఆంధ్రప్రదేశ్ నూతన డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్(డిజిపి)?**
ఎ) నండూరి సాంబశివరావు
బి) గౌతం సవాంగ్
సి) మాల కొండయ్య
డి) అరవిందరావు

32. **లైబిరియా నూతన అధ్యక్షుడు?**
ఎ) జార్జి వా
బి) చార్లెస్ టేలర్
సి) ఎలెన్ జాన్సన్ సర్లీఫ్
డి) విలియం ట్యుబ్‌మన్



ఎస్.మహిపాల్‌రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

33. **కేర్‌రేటింగ్స్(క్రెడిట్ రేటింగ్స్ అండ్ రీసెర్చ్)-2017 నివేదిక ప్రకారం ప్రపంచంలో అత్యధిక నిరర్థక ఆస్తులు కలిగిన దేశం గ్రీసు, కాగా భారత్ ర్యాంక్?**
ఎ) 18 బి) 35
సి) 14 డి) 5

34. **దేశ చరిత్రలో తొలిసారి ప్రపంచ చెస్ టోర్నీకి ఆతిథ్యం ఇవ్వడం ద్వారా ప్రాచుర్యం పొందిన దేశం?**
ఎ) లిబియ బి) ఖతార్
సి) సౌదీ అరేబియా డి) ఘనా

35. **2018 జనవరి 1 నుంచి VAT(వాల్యూ ఆడెడ్ ట్యాక్స్)ను ప్రవేశపెట్టిన దేశాలు?**
ఎ) సౌదీ అరేబియా, యుఎఇ బి) కెన్యా, దక్షిణాఫ్రికా
సి) గ్రీసు, వెనిజులా డి) ఇథియోపియా, గ్రీసు

36. **2017 డిసెంబర్ 26న భారత్ ఏ దేశానికి 1 మిలియన్ డాలర్ల మానవతాపరమైన వైద్య సహాయం అందించాలని నిర్ణయించింది?**
ఎ) గ్రీసు బి) యెమన్
సి) మయన్మార్ డి) శ్రీలంక

37. **జింబాబ్వే నూతన ఉపాధ్యక్షుడు?**
ఎ) అబ్దుల్లాహి ఫర్మాజో బి) ఒమర్-అల్-బషీర్
సి) సెబాస్టియన్ పినెరా డి) కాన్‌స్టాంటిన్ చివేగా

38. **మాలి నూతన ప్రధాని?**
ఎ) ఇబ్రహిం కేయిత బి) బొబయ్ మైగా
సి) మిచెల్లి బాబ్‌లెట్ డి) సెబాస్టియన్ పినెరా

సమాధానాలు

1) సి	9) ఎ	17) బి	25) డి	33) డి
2) ఎ	10) బి	18) బి	26) బి	34) సి
3) సి	11) డి	19) ఎ	27) డి	35) ఎ
4) బి	12) బి	20) బి	28) బి	36) బి
5) డి	13) సి	21) ఎ	29) బి	37) డి
6) డి	14) బి	22) డి	30) ఎ	38) బి
7) ఎ	15) ఎ	23) సి	31) సి	
8) బి	16) బి	24) సి	32) ఎ	

సెంటర్ ఫర్ ఎయిర్‌బోర్న్ సిస్టమ్స్

బెంగళూరులోని డిఆర్‌డిఒ-సెంటర్ ఫర్ ఎయిర్‌బోర్న్ సిస్టమ్స్ జూనియర్ రీసెర్చ్ ఫెలోషిప్ భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
జూనియర్ రీసెర్చ్ ఫెలో: 15
విభాగాలు:ఏరోడైనమిక్స్, స్ట్రక్చరల్ డిజైన్ అనాలసిస్, రాడార్ ఇంజనీరింగ్, కమ్యూనికేషన్ ఇంజనీరింగ్, నెట్‌వర్కింగ్ & డిస్‌ప్లే సిస్టమ్స్, మిషన్ కంప్యూటర్, థర్మల్ మేనేజ్‌మెంట్.
అర్హత:బిఇ/బిటెక్/ఎంఇ/ఎంటెక్(ఎలక్ట్రానిక్స్/ఇసిఇ/ఎలక్ట్రికల్ ఇన్‌స్ట్రుమెంటేషన్/ఇఇఇ/సిఎస్‌ఇ/ ఇన్ఫర్మేషన్ సైన్స్/ఏరోనాటిక్స్/మెకానికల్ ఇంజనీరింగ్). నెట్/గేట్ అర్హత ఉండాలి.
వయోపరిమితి: 28 సంవత్సరాలు మించకూడదు
ఫెలోషిప్: రూ.25,000 **దరఖాస్తు విధానం:** ఆఫ్‌లైన్
ఎంపిక: ఇంటర్వ్యూ ద్వారా **చివరి తేదీ:** 2018 జనవరి 19
చిరునామా: The Director, Centre for Airborne Systems (CABS), DRDO, Ministry of Defence, Belur, Yemlur PO., Bengaluru - 560 037.
వెబ్‌సైట్: https://www.drdo.gov.in

టిఫర్ విఎస్‌ఆర్‌పి-2018

ముంబైలోని టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ రీసెర్చ్(టిఫర్) సమ్మర్ ప్రోగాంలో రీసెర్చ్ కోసం దరఖాస్తులు కోరుతోంది.
ప్రోగ్రాం: విజిటింగ్ స్టూడెంట్స్ రీసెర్చ్ ప్రొగ్రాం
కాల వ్యవధి: 2018 మే 7 నుంచి జూలై 4 వరకు
స్టయిపెండ్: నెలకు రూ.7000
అర్హత: ఆయా కోర్సుల్లో ప్రస్తుతం చదువుతున్న డిగ్రీ లేదా పీజీ విద్యార్థులు
ఎంపిఎ: అకడమిక్ మెరిట్, రైటప్, రిఫరీ నివేదికల ఆధారంగా **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్
చివరి తేదీ: 2018 ఫిబ్రవరి 28
వెబ్‌సైట్: http://www.tifr.res.in

ఎన్ఐపిజిఆర్


న్యూఢిల్లీలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్లాంట్ జినోమ్ రీసెర్చ్ సీనియర్ రీసెర్చ్ ఫెలో భర్తీకి దరఖాస్తు కోరుతోంది.
సీనియర్ రీసెర్చ్ ఫెలో:01
అర్హత: ఎమ్మెస్సీ(లైఫ్ సైన్సెస్/బయో టెక్నాలజీ/ బయో ఇన్‌ఫర్మాటిక్స్/మాలిక్యూలర్ బయాలజీ)
అనుభవం:సంబంధిత విభాగంలో రెండేళ్ల అనుభవం ఉండాలి. **దరఖాస్తు విధానం:** ఆఫ్‌లైన్
చివరి తేదీ: 2018 జనవరి 12
చిరునామా: Dr. Swarup Kumar Parida, Scientist, NIPGR. Aruna Asraf Ali Mrag, P.O. Box No. 10531, New Delhi - 110067.
వెబ్‌సైట్: http://www.nipgr.res.in/careers

Describe Darwin's theory of evolution

Heredity


1. What is a gene?

A. Gene is the unit of inheritance. Gene is the part of a chromosome which controls the appearance of a set of hereditary characteristics



2. What is meant by analogous organs? Taking a suitable example, explain how they support the theory of Organic Evolution.

A. Analogous organs are those organs which I have different basic structural design and developmental origin but have similar appearance and perform similar functions.



Example: The wings of birds and bats look similar but have different design in their structure. They have a common function of flying but their origins are not common.
So, birds and bats are not closely related.

3. What is a sex chromosome?

A. Sex chromosome is a chromosome that operates in the sex-determining mechanism of a species. Many animals have two different types of sex chromosomes. For example, in human there is a large X chromosome and a much smaller Y chromosome.

4. Define 'evolution'. Describe Darwin's theory of evolution.

A. Evolution is the sequence of gradual changes which take place in the primitive organisms over millions of years and new species are produced. Since, the evolution is of the living organisms, so it is called 'Organic Evolution'.
Darwin's theory of Evolution: Charles Robert Darwin gave the theory of evolution in his famous book, 'The Origin of Species'. The theory of evolution proposed by Darwin is known as 'The Theory of Natural Selection'. It is also called 'Darwinism'.
According to Darwin's theory of evolution: There is natural variation within any population and some individuals have more favourable variations than others.
1.Population remains fairly constant even though all species produce a large number of off springs.
2. This is due to 'competition' or struggle for existence between same and different species.
3. The struggle for survival within population eliminates the unfit individuals and those with 'favourable variations' survive and pass on these variations to their progeny to continue. This is called natural selection.
4. The favourable variations are accumulated over a long time period leading to the origin of a new species.

5. 'The sex of the children is determined by what they inherit from their father and not their mother'. Justify.

A. It is because a child who inherits an X chromosome from her father will be a girl and one who inherits a Y chromosome from his father will be a boy. But all children inherit a X chromosome from their mother regardless of whether they are boys or girls.

6. Define variation in relation to a species. Why is variation beneficial to the species?



A. Variation refers to the differences in the characters or traits among the individuals of a species.
Variations are beneficial to the species because:
1. They enable the organisms to adapt themselves in changing environment.
2. Variations form the basis of heredity.
3. They form the raw materials for evolution and development of new species.

7. Describe briefly four ways in which individuals with a particular trait may increase in a population.

A. The four ways in which individuals with a particular trait may increase in a population are as follows:
1. Sexual reproduction results into variations.
2. The individuals with special traits survive the attack of their predators and multiply while the other will perish.
3. Genetic drift provides diversity without any adaptation.
4. Variations in the species may lead to increased survival of the individuals.

8. What are fossils? What do they tell us about the process of evolution?

A. The remains of dead plants and animals which were buried under the rocks millions of years ago are called fossils.
Fossils tell us about the process of evolution. The fossils of different organisms have some features similar to one species while some features are similar to the other species. In this way, they show the link between two species. They tell us that one species evolves from the other.


9. Distinguish between acquired and inherited traits by giving one example of each. Why are traits acquired during the lifetime of an individual not inherited?

A. Acquired trait is a particular characteristic that is developed during the lifetime of an individual. Such characteristics are not genetically controlled and cannot be passed on to the next generation. Example: Loss of weight due to starvation.
Inherited trait is the transmission of particular characteristics from parents to their off springs, generation to generation. Such traits are genetically determined characteristic that distinguishes a person. Example: Colour of skin.
The acquired traits cannot change the DNA of the germ cells. Therefore, the acquired traits cannot be inherited over generations during the lifetime of an individual.

10. The human beings who look so different from each other in terms of colour, size and looks are said to belong to the same species. Why? Justify your answer.

A. Human beings are said to belong to the same species because of the following reasons:
1. DNA studies.
2. Number of chromosome is same,
3. All have a common ancestor.
4. They interbreed among themselves to produce fertile young ones of their own kind.


11. Give one example each of characters that are inherited in humans and the ones that are acquired in humans. Mention the difference between the inherited and the acquired characters.



A. Eye colour or hair colour of a person is an example of inherited character whereas, body weight is an example of acquired character.
The basic difference between inherited and acquired character is that inherited character is passed on from parent to offspring and acquired characters are acquired by an individual during his lifetime depending upon his lifestyle.

12. Explain the mechanism of sex determination in humans. (Or)
With the help of a flow chart explain in brief how the sex of a newborn is genetically determined in human beings. Which of the two parents, the mother or the father, is responsible for determination of sex of a child?

A. Mechanism of Sex Determination in Human Beings:
- In human beings, the sex of the individual is genetically determined.
- Sex determination is the process by which sex of a new born individual can be
- determined.
- Human beings have 1 unpaired sex chromosome. Sex chromosome of male is XY
- and of female is XX.
- Sex of a child depends on what happens at fertilization.
- Thus, father is responsible for the determination of the sex of a child.



13. With the help of suitable examples explain natural selection.

A. Let us assume that there exist a group of red beetles in some green bushes.
Due to variation during sexual reproduction one green beetle evolved among them.
This green beetle can pass the colour to its progeny which are green beetles.
Crows cannot see green beetles in green bushes and therefore, cannot eat them.
The progeny of green beetles are not eaten while the progeny of red beetles continued to be eaten. As a result there are more and more green beetles in the beetle population.
The progeny of green beetles increase

10th Biology

due to natural selection which gives survival advantage.

14. How is the equal genetic contribution of male and female parents ensured in the progeny?

A. During sexual reproduction, a female gamete or egg cell fuses with a male gamete or sperm cell which are haploid to form zygote. Zygote is diploid which contains 23 chromosomes from mother and 23 from father. In this way, an equal genetic contribution of male and female parents is ensured in the progeny.

15. What evidence do we have for the origin of life from inanimate matter?

A. Stanley L. Miller and Harold C. Urey provided evidence regarding origin of life from inanimate matter. They assembled an atmosphere similar to that existed on early earth. The atmosphere had molecules like ammonia, methane and hydrogen sulphide, but no oxygen and kept over water at temperature just below 100^0C. Sparks were passed through the mixture of gases. At the end of a week, 15% carbon from methane had been converted to simple compounds of carbon like amino acids which make-up protein molecules. So, life arose afresh on earth.

16. Explain the terms: (i) Speciation (ii) Natural selection

A. (i) Speciation is the evolution of reproductive isolation among once interbreeding populations, i.e. the development of one or more species from an existing species.
(ii) Natural selection is the process, according to Darwin, which brings about the evolution of new species of animals and plants.

17. Explain with examples how the following are evidences in favour of evolution in organisms. (i) Homologous organs (ii) Analogous organs (iii) Fossils

A. (i) Forelimb of human and bird are homologous organs. They have same structural design and developmental origin but they have different functions and appearance. Homologous organs help us to understand that the organism has evolved from a common ancestor. The more common characteristics the two species have, the more closely they are related.
(ii) Analogous organs are those organs design and developmental origin but have similar appearance and perform similar functions.
Example: The wings of birds and bats look similar but have different design in their structure. They have a common function of flying but their origins are not common. So, birds and bats are not closely related.
(iii) Fossils and their study is useful in knowing about the species which are no longer alive. They provide evidence and missing links between two classes. They are helpful in forming a sequence of organisms in the pathway of evolution.
Thus, fossils have an importance in deciding evolutionary relationship.
Archaeopteryx is a fossil bird. It had feathers, fused bones and beak which are exclusively bird structures. It also had some features which are found in reptiles, e.g. teeth in jaw, claws on free fingers and a long tail. This fossil provides a clue that birds have evolved from reptiles.

- G.Sravana Chandra,
Senior Faculty

కేంద్ర మంత్రులను కలిసిన ఎంపీ కల్వకుంట్ల కవిత

- ఎయిర్ పోర్టు, స్పైస్ బోర్డు విషయమై మంత్రులకు విన్నవించిన ఎంపీ

నిజామాబాద్, జనవరి 3 : జిల్లాలోని జక్రాన్‌పల్లిలో ఎయిర్ పోర్టు ఏర్పాటు చేయాలని, స్పైస్ బోర్డుకు సహకరించాలని ఎంపీ కవిత ఢిల్లీలో కేంద్ర మంత్రులు అశోక్‌గజపతిరాజు, సురేష్ ప్రభులను బుధవారం కలిశారు. జిల్లాకు సంబంధించిన సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లారు. జక్రాన్‌పల్లిలో ఎయిర్ పోర్టు ఏర్పాటుకు అనుకూలంగా ఉంటుందని కేంద్ర పౌరవిమానయానశాఖ మంత్రి అశోక్ గజపతిరాజుకు విన్నవించారు. ఎయిర్ పోర్టు ఏర్పాటుకు మరోసారి పరిశీలించాలని ఆమె కోరారు. ఎయిర్ పోర్టుకు కావాల్సిన భూమి అందుబాటులో ఉందని తెలిపారు. ఎయిర్ పోర్టును ఏర్పాటు చేస్తే ప్రభుత్వం అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తుందన్నారు. వేల్పూర్ మండలం పడగల్ వద్ద స్పైస్ పార్కును ప్రభుత్వం ఏర్పాటు చేస్తోందని కేంద్ర వాణిజ్య, పరిశ్రమలశాఖ మంత్రి సురేష్‌ప్రభును కలిసి విన్నవించారు. స్పైస్ పార్కుకోసం ప్రభుత్వం 42 ఎకరాల భూమిని కేటాయించిందన్నారు. రూ.30కోట్లను విడుదల చేసిందని తెలిపారు. స్పైస్ బోర్డు డీపీఆర్‌ను ప్రిపేర్ చేసిందని చెప్పారు. పనులు కొనసాగుతున్నాయని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. కేంద్ర ప్రభుత్వం తరఫున సహకరించాలని కోరారు. ఎంపీ విజ్ఞప్తి మేరకు కేంద్ర వాణిజ్యశాఖ తరఫున రూ.20 కోట్లు ఇచ్చేందుకు మంత్రి అంగీకరించారు. పసుపు రైతుల కోసం ఈ నిధులను మంజూరు చేస్తామని మంత్రికి తెలిపారు. వచ్చే నెలలో స్పైస్ బోర్డు ఛైర్మన్ వాణిజ్యశాఖ అధికారులతో హైదరాబాద్‌లో వర్క్‌షాప్ నిర్వహిస్తామని తెలిపారు. పసుపు పంట పండించేవారితో పాటు వ్యాపారులతో ఈ సమావేశం నిర్వహిస్తామని, ఈ రెండు ప్రాజెక్టులకు మంత్రుల నుంచి సానుకూల స్పందన వచ్చిందని ఎంపీ కవిత తెలిపారు.



కేంద్ర మంత్రి సురేష్‌ప్రభుతో మాట్లాడుతున్న ఎంపీ కవిత

జాతీయ అర్హత పరీక్షకు బోధన్ విద్యార్థి ఎంపిక

బోధన్, జనవరి 3: బోధన్‌కు చెందిన సాయికిరణ్ అనే విద్యార్థి జాతీయ స్థాయి అర్హత పరీక్షకు ఎంపికవడంతో పాటు జూనియర్ రీసెర్చ్ ఫెలోషిప్‌కు అర్హత సాధించాడు. సాయికిరణ్ పేద కుటుంబంలో పుట్టినప్పటికీ పట్టుదలతో చదివి జాతీయ స్థాయి పరీక్షల్లో అర్హత సాధించాడు. తండ్రి అశోక్ టేలర్‌గా పనిచేస్తుండగా తల్లి లలిత బీడీ కార్మికురాలు. ఎంకామ్‌లో 50వ ర్యాంకు సాధించిన సాయికిరణ్ నెట్, జేఆర్ఎఫ్‌లో అర్హత సాధించాడు. దీంతో విద్యార్థిని అందరూ అభినందించారు.



సాయికిరణ్

నిజామాబాద్ అర్బన్

నిజామాబాద్ దక్షిణం - నిజామాబాద్ ఉత్తరం

మార్కెట్

టమాట	రూ. 04	కాకరకాయ	రూ. 15	క్యాప్సికం	రూ. 15
బెండకాయ	రూ. 25	మునిగెకాయ	రూ. 40	గాజరుగడ్డ	రూ. 25
బీరకాయ	రూ. 30	వంకాయ	రూ. 11	పచ్చిమిర్చి	రూ. 15
దొండకాయ	రూ. 10	పాలకూర	రూ. 07	నిమ్మకాయ	రూ. 01
బిన్నీసుకాయ	రూ. 13	మెంతికూర	రూ. 13	దోసకాయ	రూ. 07
		కొత్తిమీర	రూ. 05	ఆలుగడ్డ	రూ. 07
		పుదీన	రూ. 15	గోబిగడ్డ	రూ. 08

డ్రైనేజీ సొగసు చూడతరమా?

- మురుగు కాలువలు అధ్వానం.. రోడ్లు గుంతలమయం
- పట్టించుకోని పాలకులు
- చొరవ చూపని ప్రజా ప్రతినిధులు
- ఇబ్బందులు పడుతున్న ప్రజలు
- 43వ డివిజన్ సమస్యలు ఎన్నటికి తీరేనో?



మురుగు కాలువ దుస్థితి

నిజామాబాద్ అర్బన్, జనవరి3: నగర కార్పొరేషన్ పరిధిలోని 43వ డివిజన్ సమస్యల అడ్డాగా మారింది. డివిజన్ పరిధిలోని అంబేద్కర్‌కాలనీ, సంజీవయ్య కాలనీలు అనేక సమస్యలతో సతమతమవుతున్నాయి. డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో డ్రైనేజీ వ్యవస్థ అధ్వానంగా ఉంది. దీంతో మురికి నీరంతా రోడ్లపైనే ప్రవహిస్తుండటంతో కాలనీల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. డ్రైనేజీల నిర్మాణంతో పాటు డివిజన్ పరిధిలో రోడ్ల పరిస్థితి అధ్వానంగా మారింది. రోడ్లన్నీ గుంతలమయంగా ఉండి కాలనీల ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు.

అధ్వానంగా డ్రైనేజీ వ్యవస్థ

డివిజన్ పరిధిలోగల అంబేద్కర్‌కాలని, సంజీవయ్య కాలనీ లలో డ్రైనేజీ వ్యవస్థ అధ్వానంగా ఉంది. మురికి కాలువల నిర్మాణం సక్రమంగా లేక మురికినీరు ఇళ్ల మధ్యలో ప్రవహిస్తుందని కాలనీల ప్రజలు చెబుతున్నారు. ఎప్పుడో పురాతన కాలంలో నిర్మించిన మురికి కాలువల వల్ల మురికినీరు సక్రమంగా వెళ్లడం లేదు. ఇళ్ల నిర్మాణాలు జరపడంతో మురికి కాలువలన్నీ భూమిలోకి కుచించుకుపోయాయి. దీంతో కొన్ని ప్రాంతాలలో మురికి నీరు ఇళ్లపక్కనే నిలిచి ఉండటంతో దోమల బెడద అధికంగా ఉందని కాలనీ వాసులు చెబుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి డివిజన్ పరిధిలో మురికి కాలువల నిర్మాణం చేపట్టాలని కోరుతున్నారు.


అధ్వానంగా మారిన డ్రైనేజీ.. పారిశుధ్యం

డివిజన్ పరిధిలోని రోడ్లన్నీ గుంతలమయంగా ఉన్నాయి. అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ కొరకు తవ్విన రోడ్లను సక్రమంగా మరమ్మతులు చేయకపోవడంతో అవి పెద్ద గుంతలుగా మారి వాహన దారులు ప్రమాదాలకు గురవుతున్నారు. చెత్తవేయడానికి సరైన సౌకర్యాలు లేక ప్రజలు చెత్తను రోడ్లపైన వేస్తున్నారు. చెత్తను సైతం ప్రతీరోజు తొలగించాల్సిన కార్పొరేషన్ సిబ్బంది సక్రమంగా తొలగించకపోవడంతో రోడ్లపైన చెత్త పేరుకుపోతుంది. తమ డివిజన్‌పై ప్రజాప్రతినిధులు, కార్పొరేషన్ సిబ్బంది దృష్టిపెట్టి అభివృద్ధి చేయాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

ప్రమాదకరంగా విద్యుత్ స్థంబాలు

డివిజన్ పరిధిలోని సంజీవయ్య కాలనీలో విద్యుత్ స్థంబాలు ఎప్పుడో వేసినవి కావడంతో అవి శిథిలావస్థకు చేరి ప్రమాదకరంగా మారాయి. ట్రాన్స్‌కో అధికారులకు ఎన్నిసార్లు విన్నవించిన ఫలితం లేకుండా పోయిందని ఇప్పటికైన ఉన్నతాధికారులు స్పందించి కొత్త స్థంబాలు వేయాలని కోరుతున్నారు. డివిజన్‌ను అన్ని విధాల అభివృద్ధి చేయాలని కాలనీవాసులు కోరుతున్నారు. ఈ విషయంలో ప్రజా ప్రతినిధులు చొరవ తీసుకోవాలని ప్రజలు వేడుకుంటున్నారు.

ఉద్యోగుల సమస్యలు పరిష్కరించండి

- ఐసీడీఎస్ పీడీ స్రవంతికి ఎన్జీవోల వినతి


స్రవంతికి వినతిపత్రం ఇస్తున్న టీఎన్జీవో నాయకులు

సుభాష్‌నగర్, జనవరి 3: ఐసీడీఎస్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని టీఎన్జీవోలు డిమాండ్ చేశారు. బుధవారం టీఎన్జీవోల సంఘం అధ్యక్షుడు అలుక కిషన్ ఆధ్వర్యంలో ఉద్యోఉలు ఐసీడీఎస్ పీడీ స్రవంతిని కలసి ఈ మేరకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కిషన్ మాట్లాడుతూ స్కూళ్లలో ఇచ్చిన సెంటర్‌లు ఒకే రూంలో ఎక్కువ కేంద్రాలు, ఎవరికి వారి గది కేటాయించాలని మినీ అంగన్‌వాడి కేంద్రాలను ఆపరేషన్‌తో సంబంధంలేకుండా మేయిన్ సెంటర్‌గా మార్చాలని కోరారు. పదో తరగతి విద్యార్హతతో ప్రమోషన్‌లు పొందినవారికి 4 సంవత్సరాల్లో డిగ్రీ తెచ్చుకునే విధంగా పరీక్షలు రాయడానికి అనుమతి ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోల సంఘం నాయకులు, పెద్ద సంఖ్యలో ఉద్యోగులు, అంగన్ కార్యకర్తలు పాల్గొన్నారు.

బీడీ కార్మికులకు జీవన భృతి కొనసాగించాలి

- సంఘం కార్యనిర్వాహక అధ్యక్షురాలు నూర్జహాన్



కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న బీడీ కార్మికులు

నిజామాబాద్ అర్బన్, జనవరి 3: బీడీ ప్యాకింగ్, బట్టి కార్మికులు, చాటన్ కార్మికులు, బీడీ రూలర్స్ కార్మికుల జీవన భృతిని కొనసాగించాలని తెలంగాణ బీడీ సిగార్ వర్కర్స్ యూనియన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. బుధవారం యూనియన్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట బీడీ కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం కార్యనిర్వాహక అధ్యక్షురాలు నూర్జాహాన్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా వేలాది మంది కార్మికులు బీడీ పరిశ్రమపై ఆధారపడి జీవిస్తున్నారని గుర్తు చేశారు. పరిశ్రమలపై ఆధారపడిన ప్రతీ ఒక్కరికి నెలకు రూ.వెయ్యి పించన్ అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు గంగాధర్, శ్రీనివాస్, తాఫిక్, రఫిక్, నగేష్, రవి, సంతోష్, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తం..


సీతారాములకు కల్యాణం నిర్వహిస్తున్న దృశ్యం

వైభవంగా సీతారాముల కళ్యాణం

నిజామాబాద్ కల్చరల్, జనవరి 3: సుభాష్‌నగర్‌లోని రామాలయంలో బుధవారం సీతారాముల వారి మాస కల్యాణం వైభవంగా జరిగింది. అంతకు ముందు అర్చకులు తులసి మురళీధరాచార్యులు, రాఘవాచార్యుల వేదమంత్రోచ్ఛారణలు, మంగళవాయిద్యాల నడువ ఉత్సవ మూర్తులను ఆలయం చుట్టూ ఊరేగించారు. అనంతరం రకరకాల పూలతో ప్రత్యేక అలంకరణచేసి వేదికపై సీతారాముల మూర్తులను ఉంచి శాస్త్రోక్తంగా కల్యాణ వేడుకలను నిర్వహించారు. మధుపర్కం, జీలకర్రబెల్లం, కన్యాదానం, తలంబ్రాలు, బ్రహ్మముడి, ఓడిబియ్యం సమర్పణలను వేడుకగా జరిపారు. ఈ వేడుకలను తిలకించేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

సర్వసమాజ్‌కు రూ.10 లక్షల నిధులు

- ఎమ్మెల్సీ ఆకుల లలిత

నిజామాబాద్ అర్బన్, జనవరి 3: సర్వసమాజ్ ఆధ్వర్యంలో నిర్వహించే ఊర పండగ కోసం ఖిల్లా వద్ద దేవతా మూర్తుల గద్దె నిర్మాణానికి ఎమ్మెల్సీ నిధుల నుంచి రూ.10 లక్షలు మంజూరు చేస్తున్నట్లు ఎమ్మెల్సీ ఆకుల లలిత తెలిపారు. బుధవారం ఎమ్మెల్సీ కంఠేశ్వర్‌లోని తన నివాసంలో సర్వసమాజ్ కమిటీ, వివిధ కుల సంఘాల నాయకులతో కలసి విలేకరులతో మాట్లాడారు. నగరంలో మొత్తం 54 కులాలు జరుపుకునే గొప్ప పండగ ఊర పండుగ అని దాని అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఊర పండగకు వచ్చే వేలాది మంది అవసరాల కోసం గద్దెల నిర్మాణంతో పాటు కమ్యూనిటీహాల్ నిర్మాణానికి రూ.10 లక్షల నిధులు మంజూరు చేశామన్నారు. ఖిల్లా దేవతామూర్తుల గద్దెల వద్ద ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలకైన కృషి చేస్తానన్నారు. సర్వసమాజ్ కమిటీ ప్రతినిధులు రామరత్తి గంగాధర్, ఒడ్డెపు లింగం, బంటు బలరాం, ఆదే ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు. యాదవ సంఘం అరుంధతి సేవా మండలి, వినాయక్ నగర్ మహిళ మండలి, ఎల్లమ్మగుట్ట మున్నూరుకాపు సంఘాల ప్రతి నిధులు వినతిపత్రం సమర్పించారు.


ప్రొసీడింగ్స్ ఇస్తున్న ఎమ్మెల్సీ లలిత

7న పద్మశాలీ వధూవరుల పరిచయ వేదిక

పెద్దబజార్, జనవరి 3: ఈ నెల 7న ఉదయం 11 గంటలకు నగరంలోని వినాయక్‌నగర్‌లో గల లక్ష్మీ గార్డెన్స్‌లో పద్మశాలీ వధూవరుల పరిచయ వేదిక నిర్వహిస్తున్నట్లు జిల్లా పద్మశాలీ సంఘం అధ్యక్షుడు మ్యాక త్రివేణి గంగాధర్ తెలిపారు. బుధవారం ఆయన నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో విలేకరులతో మాట్లాడారు. పద్మశాలీ తల్లిదండ్రులు పెళ్లికావలసిన తమ పిల్లల పేర్లు నమోదు చేసుకుని ఈ పరిచయ వేదికలో పాల్గొనాలని కోరారు. ఈ సమావేశంలో సంఘం తెలంగాణ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి చెన్న రవికుమార్, సంయుక్త కార్యదర్శి గెంట్యాల గణేష్, ఆడెపు రాజన్న, అబ్బన్న, రాంబత్రి భూమయ్య, దయానంద్ తదితరులు పాల్గొన్నారు.

మురుగు కాలువలపై నిర్మాణాలొద్దు

- పరిసరాలను పరిశుభ్రంగా ఉంచండి
- రోడ్డుపై చెత్త వేయొద్దు
- 34 డివిజన్‌లో కార్పొరేషన్ కమిషనర్ శాంసన్ విస్తృత పర్యటన



కాలువను పరిశీలిస్తున్న కమిషనర్ శాంసన్

ఇందూరు జనవరి 3: మురుగు కాలువలను ఆక్రమించి నిర్మాణాలు చేయవద్దని, అటువంటి నిర్మాణాలను నగరపాలక సిబ్బంది కూల్చివేస్తారని నగర పాలక సంస్థ కమిషనర్ శాంసన్ హెచ్చరించారు. స్వచ్ఛ సర్వేక్షణ్ సర్వే జరగనున్నందున పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. బుధవారం ఆయన నగరంలోని 34వ డివిజన్ పరిధిలోని కేనాల్‌కట్ట, ఖిల్లారోడ్, శ్రీనివాస కాలనీ, తదితర ప్రాంతాలలో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలోని ఆయా డివిజన్‌లలో ఇళ్లలో పోగయ్యే చెత్తను ప్రజలు చెత్త బుట్టల్లో ఉంచి ఇంటి వద్దకు వచ్చే పారిశుధ్య వాహనాలకు అందించాలన్నారు. కార్పొరేటర్ లావణ్య, ఇన్‌చార్జి ఎంహెచ్‌వో సాజిద్, డిప్యూటీ ఈఈ రషీద్, నాయకులు బాజన్న, విజయ తదితరులు పాల్గొన్నారు.

స్త్రీ విద్యకు స్ఫూర్తి సావిత్రీ బాయి పూలే





విద్యార్థులకు పండ్లు పంపిణీ చేస్తున్న సూర్యనారాయణ గుప్త.. నివాళ్లర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

ఇందూరు, జనవరి 3: స్త్రీ విద్యను ప్రోత్సహించిన సావిత్రీ బాయి పూలే స్ఫూర్తితో ముందుకు సాగాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నరాల సుధాకర్ అన్నారు. బుధవారం సావిత్రీ పూలే జయంతిని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వినాయక్‌నగర్‌లోని సావిత్రీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. 150 ఏళ్ల క్రితమే స్త్రీలకు విద్యనేర్పించిన సావిత్రీ గొప్ప దార్శనికురాలని కొనియాడారు. ఆంజనేయులు, గంగాకిషన్, కరిపే రవీందర్, శ్రీలత, శోభ, కోయేడ శంకర్, భూషణ్, సంజీవ్, లక్ష్మినారయణ, రాజు, సతీష్, సత్యానారయణ, అనిల్, గోపి తదితరులు పాల్గొన్నారు.

పెద్దబజార్, జనవరి 3: ఆధునిక విద్య ద్వారానే స్త్రీకి విముక్తి సాధ్యపడుతుందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ధన్‌పాల్ సూర్యనారాయణగుప్త పేర్కొన్నారు. బుధవారం ఆయన బస్వా లక్ష్మీనర్సయ్య తదితరులతో కలసి శివాజీ నగర్‌లోని ప్రభుత్వ ఐటీఐలో సావిత్రీ బాయి విగ్రహానికి పూలమాల వేశారు. ఈ సందర్భంగా గుప్త మాట్లాడుతూ సావిత్రీ పూలే భారతీయ సంఘ సంస్కర్త, ఉపాధ్యాయిని, రచయిత్రి నిమ్న వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన వ్యక్తి అని కొనియాడారు. అనంతరం నగరంలోని ఆర్యనగర్‌లో గల గాడ్స్ లార్డ్ స్కూల్‌లో విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు అంతిరెడ్డి దేవేంధర్‌రెడ్డి, బీజేవైఎం నాయకులు రవి, నాగోల్ల లక్ష్మీ నారాయణ, తేలు నరేష్, రవి, శ్రీనివాస్, జశ్వంత్, బీమ్‌రావ్, రుషిజి, శ్రీనివాస్ కుమార్, నరేష్, తదితరులు పాల్గొన్నారు. సావిత్రీ బాయి జయంతిని ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించాలని ఎంబీసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దండి వెంకట్ డిమాండ్ చేశారు. బుధవారం ఆయన అంబేద్కర్ కాలనీలో గల సావిత్రీ పూలే విగ్రహానికి పూల దండలు వేసి నివాళ్లర్పించి అనంతరం మాట్లాడా రు. రాష్ట్రీయ క్రైస్తవ పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు అరుణ్‌కుమార్, ఎంబీసీ నాయకు లు జే.సత్యనారాయణ, అనిల్‌కుమార్, గోపి, గంగాధర్, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. తెలంగాణ బీడీ సిగార్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షురాలు నూర్జహాన్ అంబేద్కర్ కాలనిలో సావిత్రీ విగ్రహానికి నివాళ్లఅర్పించారు. శ్రీనివాస్, గంగాధర్, తోఫెక్, లక్షి, లావణ్య, భాను, సరోజ, నగేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

నిజామాబాద్ అర్బన్, జనవరి 3: సావిత్రీ బాయి పూలే జయంతిని బుధవారం నగరంలో పలు ఉద్యోగ, విద్యార్థి సంఘాలు, ప్రభుత్వ కార్యాలయాల్లో ఘనంగా నిర్వహించారు. టీజీవీపీ ఆధ్వర్యంలో విశ్వశాంతి కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో న్యాయవాది రాజ్‌కుమార్ సుబేదార్, నివాళులర్పించారు. జిల్లా అధ్యక్షుడు భానుచందర్, శ్రీకాంత్, ప్రమోద్, గోపి, శైలాజ్, లడ్డు, తదితరులు పాల్గొన్నారు. అంబేద్కర్ కాలనీలోని సావిత్రీ పూలే విగ్రహానికి అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు నారాయణ పూలమాలు వేసి నివాళులు అర్పించారు. కాంగ్రెస్ నాయకులు రత్నాకర్, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు పంచరెడ్డి చరణ్, విక్కియాదవ్, రఘు తదితరులు సావిత్రిబాయి పూలే విగ్రహానికి పూలమాలలు వేశారు. బీసి విద్యార్థి సంఘం అధ్యక్షుడు గంగాధర్, బీసీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు వినోద్ కుమార్ సావిత్రి పూలే విగ్రహానికి పూలమాలలు వేశారు. జ్యోతి బాపూలే గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్ సంజీవ్‌రెడ్డి నివాళులు అర్పించారు.



నివాళ్లర్పిస్తున్న ఉపాధ్యాయులు



నివాళ్లర్పిస్తున్న బీసీ, బీసీ మోర్చా నాయకులు



ఎంబీసీ రాష్ట్ర నేత దండి వెంకట్ తదితరులు

12 శాతం రిజర్వేషన్లు ఏవీ..?

- సర్కారుపై కాంగ్రెస్ మైనార్టీ విభాగం ఆగ్రహం



కలెక్టర్‌కు రవీందర్‌రెడ్డికి వినతిపత్రం ఇస్తున్న తాహెర్

నిజామాబాద్ అర్బన్, జనవరి 3: ఎన్నికల సమయంలో ముస్లింలకు 12 శాతం రిజర్వేషన్లు ఇస్తానని హామీ ఇచ్చిన టీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ముఖ్యమంత్రి పదవి చేపట్టి మూడున్నరేళ్లు దాటినా మభ్యపెడుతూనే ఉన్నారని కాంగ్రెస్ మైనార్టీ సెల్ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఏటా కోటి ఉద్యోగాలు ఇస్తానన్న హామీతో కేంద్రంలో అధికారం చేపట్టిన బీజేపీ హామీల అమలులో విఫలమైందని విమర్శించింది. బుధవారం జిల్లా కాంగ్రెస్ మైనార్టీ సెల్ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర మైనార్టీసెల్ అధ్యక్షుడు ఖాజాఫక్రుద్దీన్ మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపి ప్రభుత్వం 2కోట్ల ఉద్యోగాలు, జన్‌ధన్ ఖాతాలో 15లక్షలు వేస్తామని మోసం చేసిందన్నారు. రాష్ట్రంలోని మైనార్టీలకు 12 శాతం రిజర్వేషన్లు ఇస్తామని కేసీఆర్ చెప్పి ఏళ్లు గడుస్తున్న ఉలుకుపలుకు లేదన్నారు. మైనార్టీ కార్పొరేషన్ ద్వారా రుణాలు లేవని, ఉర్దూ ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయని, అనేక సమస్యలు ప్రభుత్వం పరిష్కరించకుండ మైనార్టీలకు మోసం చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం ఇన్‌చార్జి కలెక్టర్ రవీందర్‌రెడ్డికి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు తాహెర్ బిన్ హుందాన్, నాయకులు రత్నాకర్, సుమీర్ అహ్మద్, మహ్మద్‌రుసా, ఇర్ఫాన్‌అలీ, నజీబ్ అలీ తదితరులు పాల్గొన్నారు.

కాంట్రాక్టు ఉద్యోగులకు కనీస వేతనం ఇవ్వాలి

- మెడికల్ కాంట్రాక్టు ఉద్యోగుల సంఘం డిమాండ్

పెద్దబజార్, జనవరి 3: నిజామాబాద్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి మెడికల్ కళాశాలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులకు కనీస వేతనాలు అమలు చేయాలని తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ డిమాండ్ చేసింది. బుధవారం యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు మహ్మద్ యూసఫ్ ఈ మేరకు హైదరాబాద్‌లో డీఎంఈ రమేష్‌రెడ్డిని కలసి ఓ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా యూసఫ్ మాట్లాడుతూ మెడికల్ కళాశాలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ పారిశుధ్య సిబ్బందికి కనీస వేతనాలు జీవో 68ని అమలు చేయడం లేదని వాపోయారు. మెడికల్ అండ్ హెల్త్ ప్రిన్సిపల్ సెక్రెటరీ జారీ చేసిన ఆదేశాల నిజామాబాద్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి అధికారులు గానీ, మెడికల్ కళాశాల అధికారులు గానీ పట్టించుకోవడం లేదని ఫిర్యాదు చేశారు. జీవో ప్రకారం పారిశుధ్య సిబ్బందికి నెలకు రూ.9,414 వేతనంగా ఇవ్వాల్సి ఉండగా కేవలం రూ.7,440 మాత్రమే ఇస్తున్నారని వాపోయారు. అలాగే కాంట్రాక్ట్ లేబర్ చట్టం 1970 ప్రకారం ప్రతీ 20 రోజుల హాజరుకు ఒక రోజు వేతనంతో కూడిన సెలవు ఇవ్వాలని, అలాగే సంవత్సరానికి 4 పండుగ, 4 జాతీయ సెలవులు ఇవ్వాల్సి ఉండగా అవేవీ అమలు కావడంలేదన్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలంటూ 2016 అక్టోబర్ 26న సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును కూడా అమలు చేయడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం వేతనాలు ఇచ్చేలా సంబంధిత అధికారులను ఆదేశించాలని ఆయన ఆ వినతి పత్రంలో కోరారు. రెండు నెలలుగా వేతన బకాయిలు చెల్లించడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టు ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు పి.సుధాకర్, జిల్లా ఉపాధ్యాక్షురాలు ఎస్.కవిత తదితరులు పాల్గొన్నారు.



డీఎంఈ రమేష్‌రెడ్డికి వినతి పత్రం ఇస్తున్న నాయకులు

మంద కృష్ణ అరెస్టుపై జక్రాన్‌పల్లిలో ఎమ్మార్పీస్ నిరసన



జక్రాన్‌పల్లి, జనవరి 3: మంద కృష్ణ మాదిగ అరెస్టును నిరసిస్తూ బుధవారం జక్రాన్‌పల్లిలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఎమ్మార్పీఎస్ నాయకులు ఆందోళన చేశారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే పార్లమెంట్‌లో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు శ్యాం, ప్రమోద్, రాములు, అనిల్, రాజు, రాజేష్, భూమేష్, ప్రశాంతి పాల్గొన్నారు.

అదనపు బాధ్యతలతో అధికారులు బిజీ

» గ్రామ సభలకు హాజరు కాని అధికారులు » తూతూ మంత్రంగా సభలు



నిజామాబాద్ మండల పరిషత్ కార్యాలయం

నిజామాబాద్ రూరల్, జనవరి 3: గ్రామాల్లో ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రతి మూడు నెలలకు ఒకసారి జరిగే గ్రామ సభలు నిజామాబాద్ రూరల్ మండలంలో నగుబాటు పాలవుతునాయి.. అధికారుల నిర్లక్ష్యం, ముందు చూపు లేకపోవడం, ప్రణాలికలోపం కొట్టొచ్చినట్లు కనపడుతోంది. ముందస్తు సమాచారం ఇవ్వడంలో మండల స్థాయి అధికారులు పూర్తిగా విఫలమవుతున్నారు. ఎంపీడీవో సంజీవ్‌కు మండల బాధ్యతలతోపాటు మైనార్టీ శాఖ అదనపు బాధ్యతలు కేటాయించడంతో ఆయన ఆ శాఖకే పరిమితం కావాల్సి వస్తోంది. దీంతో అధికారులు దాన్ని ఆసరాగా తీసుకుంటున్నారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి ఖచ్చితంగా గ్రామ సభలు జరపాలని అధికారులకు ఖచ్చితమైన ఆదేశాలున్నా అధికారులు, సిబ్బంది పెద్దగా పట్టించుకోవడం లేదు. దీంతో గ్రామాల్లో నెలకొన్న సమస్యలు బయటకు రావడం లేదు. గ్రామసభలకు ఖచ్చితంగా రావాల్సిన మండల స్థాయి అధికారులు గ్రామసభలకు ముఖం చాటేస్తున్నారు. సభలకు అధికారులు రాకపోవడం, సమస్యలు వినేవారు లేకపోవడంతో గ్రామస్తులు సమస్యలు ఎవరికి చెప్పుకోవాలో తెలియని అయోమయ పరిస్థితి నెలకొంది. సర్పంచ్‌లు గ్రామసభలను అరగంటలో ముగిస్తున్నారు. ఈనెల 2 నుంచి 8 వరకు నిజామాబాద్ ఉమ్మడి మండలంలోని 33 గ్రామాల్లో సభలు జరపాల్సి ఉన్నా ఇంత వరకూ సమాచారం లేదు. ఇప్పటికే 10 సభలు అధికారులు లేకుండానే తూతూ మంత్రంగా ముగించారు. అసలు సభలు ఎప్పుడు జరిగాయో తెలియడం లేదని గ్రామస్థులు వాపోతున్నారు.

బిజీగా ఉన్నా: ఎంపీడీవో సంజీవ్

గ్రామసభలు ప్రతీ 3 నెలలకు ఒకసారి ఖచ్చితంగా నిర్వహించాలని కిందిస్థాయి సిబ్బందికి ఇదివరకే సూచించాను. మైనార్టీ విభాగం పనుల అదనపు బాధ్యతల కారణంగా బీజీగా ఉన్నా. దీంతో ఈ సారి వాటి మీద దృష్టి సారించలేదు.

సమాచారం లేదు: ఎంపీపీ యాదగిరి

మండలంలో జరిగే అన్ని పనులకు సంబంధించిన సమాచారం ఇవ్వాలని అధికారులకు ఇదివరకే సూచించాను. నిర్లక్ష్యం వహించినవారిని ఉపేక్షించం. ముందస్తు సమాచారం వల్ల సమస్యలు పరిష్కరంచే వీలవుతుంది.

ఇంటర్వ్యూ

'పది'లో 100 శాతం ఉత్తీర్ణత సాధిస్తాం



రాజగంగారెడ్డి, ఇన్‌చార్జి ఎంఈవో, నిజామాబాద్ రూరల్ మండలం.

ఆంధ్రజ్యోతి: ఎంత మంది పదో తరగతి పరీక్ష రాయనున్నారు?

ఎంఈవో: అన్ని పాఠశాలల్లో కలిపి 2,000 మంది పది పరీక్షలకు సిద్ధమవుతున్నారు.

ఆంధ్రజ్యోతి: పాఠశాలల్లో పదో తరగతి విద్యార్థులకు సిలబస్ పూర్తయిందా? ప్రత్యేక శిక్షణ ఎంతవరకు వచ్చింది?

ఎంఈవో: అన్ని పాఠశాలల్లో సిలబస్ 100 శాతం పూర్తయింది. పునఃశ్చరణ తరగతులు కూడా నిర్వహించాం. 18 గ్రామాల్లో విద్యార్థులకు అన్ని సబ్జక్టులలో ప్రతీ రోజు ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నాం. డిసెంబర్ 29 నుంచి మొదటి గ్రాండ్ టెస్టులు నిర్వహిస్తున్నాం. ఈ నెల 7 నాటికి పూర్తవుతాయి. పేపర్లు దిద్ది మార్కులు వెల్లడిస్తున్నాం. తక్కువ వచ్చినవారికి ఆయా విషయాల్లో తర్ఫీదునిస్తున్నాం.

ఆంధ్రజ్యోతి: ఈసారి ఎంత ఉత్తీర్ణత సాధిస్తారు?

ఎంఈవో: రూరల్ మండలంలో గత సంవత్సరం పదో తరగతిలో 93.4 శాతం ఉత్తీర్ణత సాధించాం. ఈ సారి 100 శాతం తప్పకుండా సాధిస్తాం.

ఆంధ్రజ్యోతి: విద్యార్థులకు ఉచిత అల్పాహారం అందిస్తున్నారా?

ఎంఈవో: పదో తరగతి విద్యార్థులకు ఉదయం, సాయంత్రం అల్పాహారం అందిస్తున్నాం. అందుకుగాను ప్రభుత్వం ఒక్కో విద్యార్థికి రూ.4 చొప్పున వెచ్చిస్తోంది. ఈ సొమ్ము కలెక్టర్ అందజేస్తున్నారు.

ఆంధ్రజ్యోతి: పాఠశాలల్లో మిగతా ఏఏ కార్యక్రమాలు జరుగుతున్నాయి?

ఎంఈవో: అన్ని పాఠశాలల్లో సర్వ శిక్షా అభియాన్ వారి ఆడిట్ జరుగుతోంది. ఉపాధ్యాయుల సర్వీసు పుస్తకం మొత్తం తనిఖీ చేస్తున్నాం. అందుకు ఉపాధ్యాయులకు ప్రత్యేక తర్ఫీదునిచ్చాం.

(నిజామాబాద్ రూరల్)

రేపు రూరల్ బీజేపీ ముఖ్య కార్యకర్తల సమావేశం

డిచ్‌పల్లి, జనవరి 3: ఈ నెల 5న మెంట్రాజ్‌పల్లి శివారు కేశ్‌పల్లి గంగారెడ్డి ఫాంహౌజ్‌లో బీజేపీ ముఖ్య నాయకుల సమావేశం ఉదయం 10 గంటలకు నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ రూరల్ ఇన్‌చార్జ్ గడ్డం ఆనంద్‌రెడ్డి తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికలపై చర్చించే ఈ సమావేశానికి పార్టీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, ప్రజా ప్రతినిధులు సకాలంలో హాజరుకావాలని ఆయన పిలుపునిచ్చారు.

సావిత్రీబాయి పూలేను స్ఫూర్తిగా తీసుకోవాలి

» జయంతి సభలో వక్తలు

» పలు మండలాల్లో ఘనంగా నివాళులు

మోపాల్, జనవరి 3: సావిత్రీ బాయి పూలేను స్ఫూర్తిగా తీసుకుని చదువుకోవాలని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల రీజినల్ కోఆర్డినేటర్ సింధూజ బాలికలకు పిలుపునిచ్చారు. బుధవారం కంజర్ గ్రామంలో సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో సావిత్రీ పూలే జయంతి సందర్భంగా జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడారు. సావిత్రీ పూలే రాసిన పుస్తకాలను ప్రతీ ఒక్కరు చదవాలన్నారు. డాక్టర్ రాజేశ్వర్, ఇంచార్జ్ ప్రిన్సిపల్ నలిని, సబిత, అభిలాష్, మహాలక్ష్మి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సిరికొండ, జనవరి 3: సాధికారికతకు సావిత్రీ పూలేను ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారిని సంధ్యారాణి మహిళ లోకానికి పిలుపునిచ్చారు. సిరికొండ సత్యశోధక్ పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో మండలానికి చెందిన 13 మంది ఉపాధ్యాయినులకు ఘనంగా సత్కరించారు. ఎంపీడీవో చందర్‌నాయక్ మాట్లాడుతూ మూఢ విశ్వాసాలకు వ్యతిరేకంగా ఉద్యమ కారిణిగా సావిత్రీబాయి ఉద్భవించారన్నారు. తహసీల్దార్ వీర్‌సింగ్, ఉపాధ్యాయ సంఘం నేత భాలయ్య, సత్యాశోధక్ ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షుడు నర్సయ్య తదితరులు పాల్గొన్నారు. సావిత్రీ పూలే జయంతి సందర్భంగా నవయుగ యువజన (మూషీర్‌నగర్) సంఘం గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాస పోటీలను నిర్వహించింది. విజేతలకు డీటీడీవో సంధ్యారాణి బహుమతి ప్రదానం చేశారు. ప్రధానోపాధ్యాయురాలు కల్పన, యువజన సంఘం అధ్యక్షుడు గురిజల హరీష్, నరేష్, సుశాంత్, వినోద్, శివరాం ఎమ్మార్పీఎస్ నేత రాజేందర్ పాల్గొన్నారు.

డిచ్‌పల్లి, జనవరి 3: టీయూలో బాలికల వసతి గృహంలో బుధవారం పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి సిద్దలక్ష్మి సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలల వేసి నివాళ్లర్పించారు. స్వరూప, లక్ష్మీ, జ్యోతి, రమణ, సౌమ్య, ప్రమీల, నాగమణి, లక్ష్మీబాయి తదితరులు పాల్గొన్నారు. టీఆర్‌ఎస్‌వీ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. టీయూ టీఆర్‌ఎస్‌వీ అధ్యక్షుడు సంపత్, రాందాస్‌నాయక్, రాంబాబు, యాదగిరి, నజీర్, అజయ్, పవన్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ధర్పల్లి, జనవరి 3: జాగృతి విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సావిత్రీ బాయి పూలే జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రి బాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్ల అర్పించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గోవర్ధన్, జాగృతి రూరల్ కన్వీనర్ రాము, మండల కన్వీనర్ ఇర్ఫాన్, అనిల్, సునీల్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు.



సిరికొండలో ఉపాధ్యాయినులను సత్కరించిన దృశ్యం



టీయూలో సావిత్రికి నివాళులర్పిస్తున్న విద్యార్థినులు



సావిత్రి పూలేకి నివాళులర్పిస్తున్న సింధూజ



ధర్పల్లిలో..



టీయూలో నివాళ్లర్పిస్తున్న టీఆర్ఎస్వీ నాయకులు

నర్సారెడ్డి కుటుంబానికి రూ.50 లక్షలు

• రెడ్డి ఐక్య వేదిక డిమాండ్



మాట్లాడుతున్న సంతోష్‌రెడ్డి

సిరికొండ, జనవరి 4: రోడ్డు విస్తరణ కోసం విలువైన భూమిని ప్రభుత్వం తీసు కుంటోదన్న ఆవేదనలో కుప్పకూలి మృతి చెందిన నర్సారెడ్డి కుటుంబానికి రూ.50 లక్షల పరిహారం చెల్లించాలని రెడ్డి ఐకవేదిక డిమాండ్ చేసింది. బుధ వారం వేదిక రాష్ట్ర అధ్యక్షుడు ఏనుగు సంతోష్‌రెడ్డి కొండూర్‌లో ఇటీవల మరణించిన మిద్దెల నర్సారెడ్డి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగ సంతోష్‌రెడ్డి మాట్లాడుతూ భూమినే నమ్ముకుని జీవిస్తున్న నర్సారెడ్డి కుటుంబం ఇపుపడు దిక్కులేనిదిగా మారిందన్నారు. నర్సారెడ్డి ముగ్గురు ఆడ పిల్లలను ఆదుకోవడానికి ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలన్నారు. రోడ్డు కోసం భూమిని తీసుకుంటే ఖచ్చితంగా మార్కెట్ ధర ప్రకారం నష్టపరిహారం చెల్లించిన తర్వాతనే భూమిని తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వేదిక జిల్లా అధ్యక్షుడు తిర్మల్‌రెడ్డి, కరుణాకర్‌రెడ్డి, బాగారెడ్డి, విజయపాల్‌రెడ్డి, గంగారెడ్డి, మనోజ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నర్సరీ నిర్వహణలో అశ్రద్ధ చూపొద్దు: ఏపీవో మల్లేష్

నర్సరీ నిర్వహణలో అశ్రద్ధ చూపవద్దని ఏపీవో మల్లేష్ క్షేత్రసహాయకులను ఆదేశించారు. ఈ ఏడాది హరితహారం కార్యక్రమం కింద వివిధ గ్రామాల్లో నటడానికి రెండు లక్షల మొక్కలను సిద్ధం చేసేందుకు హొన్నాజిపేట్‌లో నర్సరీని ఏర్పాటు చేస్తున్నారు. ఏపీవో మల్లేష్ బుధవారం నర్సరీని తనిఖీ చేశారు. విత్తనాలు వచ్చే లోపు రెండు లక్షల బస్తాల్లో మట్టిని నింపడం పూర్తి చేయాలని ఏపీవో సూచించారు. ఈసీ సాగర్, క్షేత్ర సహాయకుడు మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతీ ఇంటికి మరుగుదొడ్డి ఉండాలి: సర్పంచ్

మోపాల్, జనవరి 3: గ్రామంలోని ప్రతీ ఇంటికీ వ్యక్తిగత మరుగుదొడ్డి ఉన్నపుడే ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందరికి అందుతాయని ముదక్‌పల్లి సర్పంచ్ అల్లురి సాయరెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఆయన ముదక్‌పల్లిలో జరిగిన గ్రామసభలో మాట్లాడారు. స్వచ్ఛ భారత్ కింద మంజూరైన మరుగుదొడ్లను లబ్ధిదారులు వినియోగించాలన్నారు. మాజీ ఎంపీటీసీ శంకర్‌గౌడ్, కార్యదర్శి వెంకటరమణ, వార్డు సభ్యులు, అంగన్‌వాడి టీచర్స్, గ్రామస్థులు పాల్గొన్నారు.

మెగ్యా నాయక్ తండాలో రూ.65 లక్షలతో సీసీరోడ్లు

డిచ్‌పల్లి, జనవరి 3: ఇందల్‌వాయి మండలంలోని గన్నారం మెగ్యానాయక్ తండాలో బుధవారం రూ.65 లక్షల వ్యయంతో కొత్తగా నిర్మించనున్న సిమెంట్ రోడ్డు పనులకు సర్పంచ్ లావణ్య భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రోడ్డు పనుల్లో నాణ్యత పాటించేలా తండావాసులు అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, తండావాసులు పాల్గొన్నారు.

పేద వర్గాల కోసం రెడ్డీలు పాటుపడాలి: ఎమ్మెల్సీ

వర్ని, జనవరి 3: పేద వర్గాల కోసం రెడ్డీలు పాటుపడాలని ఎమ్మెల్సీ భూపతిరెడ్డి పిలుపునిచ్చారు. మండలంలోని చందూరు గ్రామంలో బుధవారం రెడ్డి సంఘం 2018 క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడారు.



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్సీ

ఒక పక్క నీటి వృథా.. మరో పక్క కటకట

రెంజల్, జనవరి 3: మండల కేంద్రంలో ఓ పక్కన వన్‌హెచ్‌పీ మోటారుతో నీరు వృథాగా పోతోంది. మరో పక్క నీళ్లు లేక చేతి పంపులు నిరపయోగంగా మారాయి. మండల కేంద్రంలో బస్టాండు వెనుక గల్లీలో నీళ్లు లేక ఇబ్బందులు ఎదుర్కుంటున్నారు. మరో పక్కన కొన్ని గల్లీలలో వన్ హెచ్‌పీ మోటారుతో నీరు వృథాగా పోతోంది. కనీసం మోటార్లను ఆన్ ఆఫ్ చేసే నాథుడు కరువయ్యాడు. గ్రామంలో ఎనిమిది వన్‌హెచ్‌పీ మోటార్లతో నీళ్లందిస్తుండగా కొన్ని చోట్ల నీళ్లులేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గతంలో గ్రామ పంచాయతీల్లో తమ గల్లీలో తాగునీరందించాలని మొర పెట్టుకున్నా ఫలితం లేదు. ఇటీవల గ్రామ పంచాయతీ సమావేశాల్లో వృథాగా పోతున్నటువంటి వన్‌హెచ్‌పీ మోటార్ల నీటిని తమ వైపు మళ్లించాలని పలు కాలనీలవాసులు ఫిర్యాదు చేశారు. ఇప్పటికే చేతి పంపులకు నీరందక సుమారు 12 చేతి పంపులు నిరుపయోగంగా మారాయి. పంచాయతీ సభ్యులకు ఎన్నిమార్లు మొరపెట్టుకున్నా తాగునీటి ఇబ్బందులు తీరడం లేదు. చేతి పంపులు కొన్ని మరమ్మతులకు నోచుకోకపోవడం,ఉన్న వన్‌హెచ్‌పీ మోటార్లు తొలగించి అన్నింటికీ చేతి పంపులు బిగించినట్లయితే నీరు వృథాగా పోదని కొందరు సూచిస్తున్నారు. పక్క గల్లీలకు తాగు నీటి కోసం వెళ్లగా అక్కడ చీటికీ మాటికి గొడవలు అవుతున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా రెంజల్ బస్టాండ్ వెనుక గల్లీలో తాగునీటితో పాటు మురికి కాలువల నిర్మాణం కాలనీవాసులు కోరుతున్నారు.



రెంజల్‌లో వన్‌హెచ్‌పీ మోటారు ద్వారా వృథాగా పోతున్న నీరు



నీరందక నిరుపయోగంగా మారిన చేతి పంపు

ఇంటర్వ్యూ

'స్పెషల్ డ్రైవ్ ద్వారా పన్నులు వసూలు చేస్తున్నాం'



సీతామహాలక్ష్మీ, ఎంపీడీవో, రెంజల్

ఆంధ్రజ్యోతి: ఎన్ని గ్రామాల్లో గ్రామ కార్యదర్శుల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఎందరు స్థానికంగా ఉంటున్నారు?

ఎంపీడీవో: మండలంలో ముగ్గురు గ్రామ కార్యదర్శులున్నారు. ఇద్దరు సీనియర్ అసిస్టెంట్లను గ్రామ కార్యదర్శి బాధ్యతలిప్పించి పని తీసుకుంటున్నాం. ఎవరూ స్థానికంగా ఉండడం లేదు. పదకొండు గ్రామ పంచాయతీలకుగాను ముగ్గురు రెగ్యూలర్ కార్యదర్శులున్నారు.

ఆంధ్రజ్యోతి: ఎన్ని గ్రామ పంచాయతీల్లో వందశాతం పన్నులు వసూలు చేశారు, ఇన్‌చార్జి కార్యదర్శులతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారనే ఆరోపణలున్నాయి?

ఎంపీడీవో: అన్ని గ్రామాల్లో స్పెషల్ డ్రైవ్ ద్వారా ఇంటి పన్నుల వసూలు చేస్తున్నాం. పంచాయతీ కార్యదర్శులు తక్కువగా ఉండడంతో ఆరోపణలు రావడం వాస్తవమే. అయినా ప్రజలకు ఎప్పటికప్పుడు సేవలు అందిస్తున్నాం.

ఆంధ్రజ్యోతి: కొన్ని పంచాయతీల్లో పారిశుధ్య సిబ్బంది లేకపోవడం, ఎలక్ట్రీషియన్ వర్కర్లు లేకపోవడంతో అటు పారిశుధ్యం ఇటు రాత్రి వేళల్లో కరెంటు ఇబ్బంది తప్పడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు?

ఎంపీడీవో: చిన్నచిన్న పంచాయతీల్లో పారిశుధ్య సిబ్బంది లేకపోవడం వాస్తవమే. వీరన్నగుట్ట, నీలా, కందకుర్తి గ్రామాల్లో పారిశుధ్య సిబ్బంది కొరత ఉంది. కొన్ని గ్రామాల్లో ఎలక్ట్రీషియన్ లేకపోవడంతో రాత్రి వేళల్లో కరెంటు ఇబ్బందులున్నాయని ఇటీవలే మా దృష్టికి వచ్చింది. త్వరలో ఆయా కార్యదర్శులతో సమావేశం నిర్వహించి సమస్యకు పరిష్కారం కనుగొంటాం.

-రెంజల్

నవీపేట సొసైటీలో క్యాలెండర్ల ఆవిష్కరణ

నవీపేట, జనవరి 3: నవీపేట సొసైటీ కార్యాలయంలో బుధవారం సొసైటీ చైర్మన్ న్యాలకంటి అబ్బన్న నూతన సంవత్సరానికి సంబంధించిన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ ఏడాదిలాగే 2018కి సంబంధించిన క్యాలెండర్లను సంఘ సభ్యులకు అందజేశామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ నర్సింలు యాదవ్, డైరెక్టర్లు భీంరావు, గులాం గులానీ, కార్యదర్శి నరేష్, జగన్, చక్రధర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

తపస్ క్యాలెండర్ ఆవిష్కరణ

బోధన్‌రూరల్, జనవరి 3: బోధన్ పట్టణంలోని ఎంఈవో కార్యాలయంలో బుధవారం తపస్ 2018 సంవత్సర నూతన క్యాలెండర్‌ను ఎంఈవో శాంతకుమారి చేతుల మీదు గా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తపస్ రాష్ట్ర నాయ కుడు కర్నె శంకర్, జిల్లా నాయకులు శివాజీ, నరోత్తమ్, మం డల అధ్యక్షులు సాయగౌడ్, బ్రహ్మాం, శంకర్, కృష్ణారెడ్డి, రమేష్, సంజీవ్, వెంకటరత్నం, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

ధర్మ దీక్ష వాల్‌పోస్టర్ల విడుదల

కోటగిరి, జనవరి 3: మండలం విద్యావనరుల కేంద్రంలో టీఎస్‌సీపీఎస్‌ఈయూ ఆధ్వర్యంలో ఆయుత ధర్మ దీక్ష వాల్‌పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి డి. గోపాల్ మాట్లాడుతూ సీపీఎస్ రద్దు కోసం ఈనెల 7న గజ్వేల్‌లో తలపెట్టిన దీక్షను విజయవంతం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఎంఈవో నరేష్‌కుమార్, మండల అధ్యక్షుడు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి యోగి వివేక్, తపస్ నాయకులు నర్సింలు, సత్యనారాయణ, పీఆర్టీయూ నాయకులు సాయిలు, సాయిబాబా, వెంకటేశం పాల్గొన్నారు.

ఎత్తొండ ప్రాథమిక పాఠశాల తనిఖీ

కోటగిరి, జనవరి 3: మండలంలోని ఎత్తొండ ప్రాథమిక పాఠ శాలను బుధవారం ఎంఈవో నరేష్‌కుమార్ తనిఖీ చేశారు. ఉపాధ్యాయుల, విద్యార్థుల హాజరు పట్టికను పరిశీలించారు. విద్యార్థులకు సులభ పద్ధతిలో బోధించాలని సూచించారు.

డివిజన్‌లో ఘనంగా సావిత్రీబాయి ఫూలే జయంతి

బోధన్‌రూరల్, జనవరి 3: బోధన్ పట్టణం, మండలంలోని వివిధ గ్రామాల్లో బుధవారం సావిత్రీబాయి పూలే 187వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సావిత్రీబాయి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఆమె చేసిన సేవలను కొనియాడారు. బీజేపీ బీసీ మోర్చా ఆధ్వర్యంలో ఏరియా ఆసుపత్రిలో పండ్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రామరాజు, సుభాష్, శివ, సుధాకర్ చారి, ధర్మపురి తదితరులు పాల్గొన్నారు. పట్టణంలోని శ్రీనివాస విద్యానికేతన్‌లో పూలే జయంతి సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో రిటైర్డ్ ఎంఈవో కందారె శంకర్, గంగాప్రసాద్ అప్ప, బాబాయప్ప, తదితరులు పాల్గొన్నారు. ఆచన్‌పల్లిలోని థామస్ బీఈడీ కళాశాలలో సావిత్రిబాయి జయంతి నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో ఏబీవీపీ ఆధ్వర్యంలో సావిత్రిబాయి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.

టీమాస్ ఆధ్వర్యంలో..

తెలంగాణ సామాజిక ప్రజా సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో పట్టణంలోని ఉర్దూఘర్‌లో సావ్రితీబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అంగన్‌వాడీ సీడీపీవో లలితకుమారి హాజరయ్యారు. కార్యక్రమంలో నాయకులు శంకర్‌గౌడ్, సాయి ఆదర్శ మహిళా సంఘం అధ్యక్షురాలు పద్మాసింగ్, మీర, హన్మంత్‌రావు, సంజయ్, సౌమ్య, చిన్నారి, మంగేష్, సునీత, సంధ్య, రూప, అశ్విని, ప్రత్యుక్ష, సంధ్య, సాయి తదితరులు పాల్గొన్నారు.



ఆసుపత్రిలో పండ్లను పంపిణీ చేస్తున్న నాయకులు

నవీపేటలో..

నవీపేట, జనవరి 3: సావిత్రీబాయి జయంతిని మండంలోని నాళేశ్వర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ నర్సింగ్‌రావు, బీసీ సంఘం బోధన్ నియోజకవర్గ అధ్యక్షుడు హన్మండ్లు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మణ్‌గౌడ్, ముత్యం, లక్ష్మణ్, లింగం, ఉపాధ్యాయులు, తదితరులు ఉన్నారు.

వర్నిలో..

వర్ని, జనవరి 3: మండల కేంద్రంలో బుధవారం సావిత్రీబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి నన్నెసాబ్ రాజు, మనోహర్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎడపల్లిలో..

ఎడపల్లి, జనవరి 3: మండల కేంద్రంలోని టీమాస్, గురుకుల, బీసీ గురుకుల, కస్తూర్బా, ఇతర అన్ని ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల్లో బుధవారం సావిత్రీ బాయిపూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో ఎంఈవో సత్యనారాయణ, ప్రిన్సిపాల్ బాలగంగాధర్, రాజేంద్రప్రసాద్, సాయిలు, దీపీక, జంగం గంగాధర్ , సుశీల్‌కుమార్, రామారావు, తదితరులున్నారు.

పది పడకల వార్డు మంజూరు

రెంజల్, జనవరి 3: మండల కేంద్రంలో పది పడకల వార్డు మంజూరైనట్లు డీఎంహెచ్‌వో వెంకట్ తెలిపారు. బుధవారం ఆయన రెంజల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించారు. అనంతరం అక్కడి వివరాలనడిగి తెలుసుకున్నారు. ఇక్కడ పురాతన భవనాలు కావడంతో నూతన భవన నిర్మాణం జరిపేందుకు వార్డు మంజూరైనట్లు ఆయన తెలిపారు. ఆయన వెంట సూపర్‌వైజర్లు, తదితరులు ఉన్నారు.

ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిరసన దీక్ష

నవీపేట, జనవరి 3: మండల రెవెన్యూ కార్యాలయం ఎదుట బుధవారం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిరసన దీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శి మానికోల గంగాధర్ మాట్లాడుతూ మంగళవారం అరెస్టు చేసిన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

మందకృష్ణ అరెస్టు అమానుషం

బోధన్‌రూరల్, జనవరి 3: మందకృష్ణ మాదిగను అరెస్టు చేయడం అమానుషమని ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు అడ్డాకుల తిమ్మప్ప అన్నారు. బుధవారం బోధన్ తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఎమ్మార్పీఎస్ నాయకులు గంగాధర్, శంకర్, అబ్బయ్య, నర్సింగ్‌రావు, గంగన్ నర్సింలు, శంకర్, సాయిలు, తదితరులు పాల్గొన్నారు.

మందకృష్ణను విడుదల చేయాలి

ఎడపలి, జనవరి 3: ఎస్సీవర్గీకరణపై పోరాడుతున్న మందకృష్ణను వెంటనే విడుదలచేయాలని డిమాండ్‌చేస్తు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో తహసీల్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తంచేసి తహసీల్దార్ లతకు వినతిపత్రం అందజేశారు. జిల్లా అధికార ప్రతినిధి డల్లా సురేష్, జిల్లా మహిళవిభాగం అధ్యక్షురాలు సావిత్రి, యువకులున్నారు.

నాళేశ్వర్ ఇసుక పాయింటును పరిశీలించిన అధికారులు

నవీపేట, జనవరి 3: నాళేశ్వర్ వాగులోని ఇసుక పాయింటును బుధవారం ఇరిగేషన్, రెవెన్యూ, పోలీసు అధికారులు పరిశీలించారు. నాళేశ్వర్ వాగు నుంచి ప్రభుత్వ పనులకై ఇసుక తరలించడానికి ఇటీవల కలెక్టర్ అనుమతులు మంజూరు చేశారు. దీనికి సంబంధించి ఇసుక తరలింపు పనులు కొనసాగుతుండగా ఇటీవల గ్రామస్థులు ఇసుక పక్కదారి పడుతుందని వాహనాలను అడ్డుకున్నారు. దీంతో గత కొద్ది రోజులుగా ఇసుక తరలింపు పనులు నిలిచిపోయాయి. ఇసుక తరలింపు విషయంలో ఎటువంటి పొరపాట్లు జరక్కుండా చూసుకుంటామని అధికారులు పేర్కొన్నారు. అయితే ఇసుక తరలింపులో అక్రమాలు జరుగుతున్నందున తమ గ్రామం నుంచి ఇసుక తరలించడానికి అనుమతించబోమని సర్పంచ్ నర్సింగరావు స్పష్టం చేశారు. పరిశీలించిన వారిలో ఇరిగేషన్ ఎస్ఈ గంగాధర్, ఈఈ మధుకర్‌రెడ్డి, డీఈ రమణరావు, తహసీల్దార్ అనిల్‌కుమార్, ఆర్‌ఐ రవీందర్‌రెడ్డి, ఎస్ఐ రజాక్‌లు ఉన్నారు.



చర్చిస్తున్న అధికారులు